PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 1 | విజయవాడ, మంగళవారం 1 ఆగస్టు 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 1 August 2023 | Rs

సిఎంకు మానవ హక్కుల కమిషన్ నివేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కమిషన్ 2022-23 వార్షిక నివేదికను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందజేసింది. హెచ్‌ఆర్‌సి ఛైర్మన్, సభ్యులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని సోమవారం కలిసి అందజేశారు. రాష్ట్ర మానవహక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ మంధాత సీతారామమూర్తి, జ్యుడీషియల్ సభ్యులు దండే సుబ్రమణ్యం, నాన్ జ్యుడీషియల్ సభ్యులు జి.శ్రీనివాసరావుతో కలిసి ముఖ్యమంత్రికి నివేదించారు.

అసైన్డ్ భూములపై పెద్దల కన్ను

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అతి సారవంతమైన, విలువైన అసైన్డ్ భూములపై పెద్దల కన్ను పడిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సోమవారం ఆయన లేఖ రాశారు. 20 ఏళ్ల పైబడి సాగుచేసుకుంటున్న రైతులకు అసైన్డ్ భూములపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల చట్టం 1977 (పిఒటి)కు రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేయునున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఈ అసైన్ చట్ట సవరణతో వైసిపి నేతలు, రియల్టర్లు, భూస్వాములు, లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అప్పులు తెచ్చి సాగుచేసిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రకృతి వైపరీత్యాలతో చితికిపోయిన రైతులు వడ్డీలు కట్టలేక ఇప్పటికే తమ భూములను వ్యాపారులకు రాశారని వెల్లడించారు. పాత అప్పులు తీర్చే పేరుతో అసైన్డ్ భూములను తమకు అప్పగించాలనే ఒత్తిళ్లు రైతులపై ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. అసైన్డ్ చట్ట సవరణ ద్వారా రైతుల పేరుతో హక్కులు పొంది తదనంతరం రైతులు అమ్మేసేలా బలవంతపు ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. నిజమైన లబ్ధిదారులకే అసైన్డ్ భూములపై హక్కులు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

లీజుకు ఆర్‌టిసి స్థలాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని ఆర్‌టిసి స్థలాలను అద్దె ప్రాతిపదికన ఇవ్వనున్నట్లు ఎపిఎస్‌ఆర్‌టిసి కమర్షియల్ జనరల్ మేనేజర్ జివి రవివర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, రేపల్లె, బాపట్ల, కనిగిరి, పీలేరు, అనంతపురం, నెల్లూరులోని తొమ్మిది ఖాళీ స్థలాలను టెండర్ల ద్వారా అద్దెకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆర్‌టిసి స్థలాలను లీజుకు తీసుకునే ఔత్సాహికులు సెప్టెంబరు 8లోపు అర్హత పత్రాలను విజయవాడలోని ఆర్‌టిసి హౌస్‌లోని కమర్షియల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. పూర్తి చేసిన టెండర్ దరఖాస్తులను ఎమ్ఎస్‌టిసి వెబ్‌సైట్ ద్వారా సెప్టెంబరు 20లోపు అప్‌లోడ్ చేయాలన్నారు. ఆర్‌టిసి స్థలాలు, సంస్థ నిబంధనలను ఔత్సాహికులకు వివరించేందుకు మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకూ ఆయా జిల్లా కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఆగస్టు 2న అధికారులను నేరుగా కలిసి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. 33 ఏళ్లపాటు లీజు ప్రాతిపదికన ఇస్తున్నామని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామ, వార్డు సచివాలయాలశాఖ అడిషనల్ డైరెక్టరుగా ధ్యానచంద్ర బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాలశాఖ అడిషనల్ డైరెక్టరుగా హెచ్‌ఎమ్ ధ్యానచంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ధ్యానచంద్ర విజయవాడ సబ్‌కలెక్టరుగా, కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టరుగా విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆ శాఖ ఎమ్‌డి లక్ష్మీశాను మర్యాదపూర్వకంగా కలిశారు.

లంకలను ముంచిన వరద

మొదటి పేజీ తరువాయి

ప్రజలు ఇంకా గుట్టలపైనే జీవనం సాగిస్తున్నారు. వారం రోజులుగా కరెంట్ నిలిచిపోవడంతో దోమలు, విష పురుగుల మధ్యనే వీరంతా గడుపుతున్నారు. ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి మండల కేంద్రానికి వచ్చి అక్కడున్న కొద్దిమందిని కలిసి వెళ్లిపోయారని, గుట్టలపైనా, అడవుల్లోనూ ఉన్న వారిని కనీసం పలకరించలేదని, వాకబు చేయలేదని వాపోయారు. ఇప్పటికే తమలో చాలా మంది మలేరియా, టైఫాయిడ్, డెంగీ వ్యాధుల బారిన పడ్డారని చెప్పారు. చింతూరు మండలంలోని ఎజి.కోడేరు, చట్టి, చెడుమూరు, మల్లెతోటల్లో అధికారులు సహాయక చర్యలు మొదలుపెట్టారు.

నెమ్మదించిన గోదావరి

నాలుగు రోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి సోమవారం నాటికి నెమ్మదించింది. ప్రస్తుతం భద్రాచలం వద్ద సాధారణ స్థితికి చేరుకుంది. ఇక్కడ 39.90 అడుగుల మేర ప్రవాహం ఉంది. దీంతో అన్ని ప్రమాద హెచ్చరికలను అధికారులు ఉపసంహరించారు. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహం కొద్దిగా తగ్గింది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 14.60 అడుగుల మేర నీటిమట్టం ఉంది. ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరిక ఇంకా అమల్లో ఉంది. కాటన్ బ్యారేజీ నుంచి 14,24,627 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. ఇదే సమయంలో డెల్టా కాలువలకు 11,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

- కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలి
- రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నాలు
- కాకినాడలో అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి- యంత్రాంగం

ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేసి ప్రతి నెలా ఐదో తేదీలోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని, ప్రభుత్వమే వంట గ్యాస్ సరఫరా చేయాలని, ప్రమాద బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నాలు చేపట్టారు. ర్యాలీలు నిర్వహించారు. తమ సమస్యలపై స్పందన కార్యక్రమంలో కలెక్టర్లకు, డిఆర్‌ఒలకు వినత పత్రాలు అందజేశారు.

కాకినాడలో ధర్నా చేసేందుకు వస్తున్న కార్మికులను అడ్డుకునేందుకు పోలీసులు విఫలయత్నం చేశారు. తొలుత కచేరిపేటలోని సుందరయ్య భవన్ నుంచి ర్యాలీగా బయలు దేరిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులను అడ్డుకొని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, జిల్లా కోశాధికారి మలకా రమణలను అరెస్టు చేశారు. ఈ సమయంలో కార్మికులకు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. కలెక్టరేట్‌వైపు దూసుకెళ్తున్న కార్మికులను డిఎస్‌పి ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకుని ఇంద్రపాలెం లాకులవద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్దకు తరలించారు. అక్కడే కార్మికులు బైటాయించి నిరసన తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి బేబిరాణి మాట్లాడారు. శాంతియుత ఆందోళనలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. రాజమహేంద్రవరంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టర్ డాక్టర్ మాధవీలతకు వినతిపత్రం అందించారు.

కాకినాడలో కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ధర్నాలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. 20 సంవత్సరాల నుంచి ఈ పథకంలో పనిచేస్తున్నా కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణమన్నారు.

అనకాపల్లి కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలను పెంచి ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో, రంపచోడవరం ఐటిడిఎ వద్ద ధర్నా చేశారు.

అన్నమయ్య జిల్లా రాయచోటిలో, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, శ్రీకాకుళం, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, కర్నూలు, నంద్యాలలో, కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ల వద్ద, విజయవాడ అలంకార్ సెంటర్లోని ధర్నాచౌక్‌లో కార్మికులు ధర్నా నిర్వహించారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

అవి ఇళ్లు కాదు, స్విమ్మింగ్‌పూల్స్

- ముండ్లమూరు బహిరంగ సభలో నారా లోకేష్ విమర్శ

ప్రజాశక్తి-ముండ్లమూరు (ప్రకాశం జిల్లా)

సిఎం జగన్ కొత్త పథకం ప్రారంభించారని, ఆ పథకం పేరు 'సైకో స్విమ్మింగ్ పూల్స్' అని జగనన్న కాలనీలను ఉద్దేశించి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ముండ్లమూరులో సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఇళ్లు కాదు ఊళ్లు కడుతున్నా అని జగన్ బిల్డప్ ఇచ్చారని, కానీ కట్టింది స్విమ్మింగ్ పూల్స్ అని తెలిపారు. సెంటు స్థలాల పేరుతో రూ.ఏడు వేల కోట్ల స్కాంకి పాల్పడ్డారని, జగనన్న కాలనీ ఇళ్ల గోడలు చేత్తో తోస్తే పడిపోతున్నాయని ఆరోపించారు. ప్రత్యేక హోదా సాధించాల్సిన వైసిపి ఎంపిలు రాష్ట్రం పరువు తీస్తున్నారన్నారు. ఓ ఎంపి మర్డర్ కేసులో అరెస్ట్ కాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని, ఇంకో ఎంపి యూట్యూబ్‌లో వీడియోలు, రీల్స్ చేసుకునే పనిలో బిజీ గా ఉన్నారని, మరో ఎంపి ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న కొడుకుని కాపాడే పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. లోక్‌సభ, రాజ్యసభా కలిపి 31మంది ఎంపిలను యువత ఇస్తే జగన్ వారి చేతికి చిప్ప ఇచ్చారని విమర్శించారు. జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నారని, వారంలో సిపిఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సిపిఎస్ రద్దు చెయ్యలేదన్నారు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టారని విమర్శించారు.

రేపటి నుంచి 'టేక్ హోం రేషన్'

- బాలింతలు, గర్భిణులకు ఇళ్లకే సరుకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

గర్భిణులు, బాలింతలకు ఇళ్లకే రేషన్ (టేక్ హోం రేషన్) అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆగస్టు రెండో తేదీ నుంచి ప్రారంభించాలని నిర్ణయించింది. ఇప్పటివరకు గర్భిణులు, బాలింతలకు బియ్యం తూకం వేసి ఇచ్చేవారు. ఇకపై మూడు కేజీలు చొప్పున ప్యాకెట్ల రూపంలో అందించనున్నారు. టేక్ హోం రేషన్ అమలుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చింది. దీంతోపాటు లబ్ధిదారులకు సంబంధించి ఫేస్ రికగ్నేషన్ తీసుకోవాలని ఆదేశించడంతో ప్రస్తుతం సిబ్బంది ఆ పనిలో నిమగ్నమయ్యారు. లబ్ధిదారులతో పాటు వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిని నామినీగా నమోదు చేయాలని ప్రభుత్వం సూచించడంతో ఆ వివరాలనూ నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ పూర్తయినట్లు అధికారులు చెప్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 257 సమగ్ర శిశుసంక్షేమ అభివృద్ధి (ఐసిడిఎస్) ప్రాజెక్టుల పరిధిలో 55,607 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 48,770 ప్రధాన కేంద్రాలు కాగా, 6,837 మినీ సెంటర్లు. సుమారు 32.91 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిలో ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు 15.67 లక్షల మంది, మూడు నుంచి ఆరు సంవత్సరాల మధ్య ఉన్న చిన్నారులు 10.09 లక్షల మంది, గర్భిణులు, బాలింతలు కలిపి సుమారు 7.15 లక్షల మంది ఉన్నారు. ఇప్పటివరకు వీరందరికీ అంగన్‌వాడీ కేంద్రాల్లో తయారు చేసిన పదార్థాలనే ప్రస్తుతం పెడుతున్నారు. 'టేక్ హోం రేషన్'లో భాగంగా గర్భిణులు, బాలింతలకు ఇళ్లకే సరుకులను అందించనున్నారు. వారికి తొలి విడతలో మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, అర లీటరు నూనె, అటుకులు, రాగి పిండి, జొన్న పిండి, చెక్కీ, కర్జూరం, బెల్లం అరకేజీ, 13 గుడ్లు, రెండున్నర లీటర్ల పాలు ఇవ్వనున్నారు. రెండో విడతలో 12 గుడ్లు, రెండున్నర లీటర్ల పాలు అందిస్తారు.

మూడేళ్లలోపు పిల్లలకు తొలుత 13 గుడ్లు, లీటరన్నర పాలు, బాలామృతం, రెండో విడతలో 12 గుడ్లు, లీటరు పాలు అందజేస్తారు. ప్రతి రోజు ప్రీస్కూల్ పిల్లలకు 75 గ్రాముల అన్నం, 15 గ్రాముల పప్పు, ఐదు గ్రాముల నూనె, గుడ్డు, వంద మిల్లీలీటర్ల పాలు పంపిణీ చేస్తారు.

దేశ విముక్తి కోసం మోడీని గద్దె దించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - యలమంచిలి, పెనుమంట్ర (పశ్చిమగోదావరి జిల్లా)

దేశం విముక్తి చెందాలంటే ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో అమరవీరుల 73వ స్మారక సభ, పెనుమంట్రలో కల్లుగీత కార్మికోద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.దాట్ల వర్థంతి సభల్లో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేస్తూ పేదల పొట్ట కొట్టి పెద్దలకు దోచిపెట్టేలా మోడీ దుర్మార్గ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. మరోపక్క కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య కలహాలు సృష్టిస్తూ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్న బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన మద్దతు తెలపడం బానిసత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వంపై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని బలపరచి వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఈ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాల ఫలితంగానే చించినాడ గ్రామంలో 68 సంవత్సరాల పాటు ఎర్రజెండా ఆధ్వర్యంలో పరిపాలన సాగిందన్నారు. సభలో మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు మాట్లాడారు. సభకు

చించినాడలో అమరవీరుల స్మారక సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

బాలరాజు అధ్యక్షత వహించారు. తొలుత అమవీరుల స్తూపంపై జెండాను బలరాం ఆవిష్కరించారు.

దాట్ల వారసత్వం కొనసాగించడం అభినందనీయం

అమరజీవి, కల్లుగీత కార్మికోద్యమ నిర్మాత ఎస్ఆర్.దాట్ల వారసత్వాన్ని కొనసాగించడం అభినందనీయమని వి.శ్రీనివాసరావు అన్నారు. ఎస్ఆర్.దాట్ల 44వ వర్థంతి సందర్భంగా పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెరువులో చింతపల్లి శ్రీరాములు స్మారక బస్టాండ్ వద్ద హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్ ఈ లిమిటెడ్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం చింతపల్లి శ్రీరాములు స్మారక బస్టాండ్ నుండి పెనుమంట్ర ఎస్ఆర్.దాట్ల స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్య, ఆరోగ్యం కోసమే కుటుంబం అప్పుల పాలవడం, ఆత్మహత్యలకు పాల్పడటం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. అందరికీ విద్య, వైద్యం ప్రాథమిక హక్కుగా ఉండాలన్నారు. చేతివృత్తిదారులకు సమగ్ర చట్టం తీసుకొస్తే తప్ప వృత్తుల రక్షణ సాధ్యం కాదని తెలిపారు.

స్వర్ణాల చెరువులో యాత్రికుల సందడి

స్వర్ణాలలో 'జనజాతర'..!

- జగన్ మళ్లీ సిఎం కావాలని రొట్టెపట్టిన 'కాకాణి'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రొట్టెల పండుగకు జనం పోటెత్తారు. గంధమహోత్సవం సందర్భంగా నెల్లూరులోని బారాషహిద్ దర్గా స్వర్ణల చెరువు కిక్కిరిసిపోయింది. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది యాత్రికులు తరలివచ్చారు. కోర్కెలు తీర్చే రొట్టెల కోసం జనం ఎగబడ్డారు. జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి రొట్టే పట్టుకున్నారు. పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని జనసేన నేతలు రొట్టెను పట్టుకున్నారు. అంతకు ముందు బారా షాహిద్ దర్గాలో మంత్రి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతీకగా జరిగే రొట్టెల పండుగను దేశ, విదేశాల నుంచి వచ్చే యాత్రికుల మనోభావాలకు అనుగుణంగా అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు మంత్రి తెలిపారు. గతానికి భిన్నంగా ఒకే రోజు లక్షల మంది భక్తులు విచ్చేసినా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని తెలిపారు. కలెక్టర్ ఎం. హరినారాయణన్, జెసి కూర్మానాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వార్షిక నివేదిక విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వార్షిక నివేదికను విడుదల చేయడంతో పాటు మొబైల్ బ్యాంకింగ్ నూతన యాప్‌ను సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అధ్యక్షులు టి కామేశ్వరరావుతో పాటు ఆ బ్యాంకు ఉద్యోగులు సిఎస్‌ను సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. 8 జిల్లాల్లో 249 శాఖలతో 27 లక్షల మంది ఖాతాదారులకు గణనీయమైన సేవలందిస్తోందని బ్యాంకు ఉద్యోగులను అభినందించారు.

గత ఆర్థిక సంవత్సరానికి రూ.17,582 కోట్ల వ్యాపారంతో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. మొబైల్ బ్యాంకింగ్ సేవల్ని సులభతరంగా అందించేందుకు సిజిజిబి మనీ 2.0 యాప్‌ను ఆవిష్కరించడం మంచి పరిణామమని సిఎస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్లు బివి రమణారావు, పి మారుతీరావు, ఆర్‌ఎంపివి రెడ్డి పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల గోడు పట్టని కేంద్రం

- పార్లమెంటు ప్రశ్నోత్తరాల్లో ఇతర అంశాలకే పరిమితం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

న్యాయం చేయాలంటూ సుదీర్ఘ పాదయాత్ర చేసినా, గోదావరి వరదలు పదేపదే ముంచెత్తినా పోలవరం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన నిర్వాసితుల గోడును కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా కూడా పట్టించుకోవడం లేదు. సోమవారం నాడు రాజ్యసభలో కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానమే దీనికి నిదర్శనం. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాల ఆమోదం తదితర అంశాలపై వైసిపి సభ్యుడు వి. విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు నిర్వాసితుల అంశాన్ని పూర్తిగా విస్మరించారు. ప్రాజెక్టు నిర్మాణం కారణంగా తొలుత వేసిన అంచనాలకు భిన్నంగా ఎక్కువ గ్రామాలను ముంచెత్తుతున్న విషయం తెలిసిందే. తాజా గోదావరి వరదల్లో ఆ విషయం మరోసారి స్పష్టమైంది. వరదలు, నష్టాలకు సంబంధించిన సమాచారం కేంద్రానికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నా, పెరిగిన ముంపు గ్రామాలు, నిర్వాసితుల కష్టాల గురించి నామమాత్రంగా కూడా కేంద్ర మంత్రి ప్రస్తావించలేదు. వీరి పునరావాసం ఇతర అంశాలు ప్రస్తావించకుండానే సవరించిన అంచనాల గురించి మంత్రి సుదీర్ఘంగా వివరించారు. ఆ నిధులు విడుదల కాకపోవడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వంపై తప్పు వేసే ప్రయత్నం చేశారు. . పదేపదే తాము గుర్తు చేసినప్పటికీ అవసరమైన డాక్యుమెంట్లను, ఇతర వివరాలను రాష్ట్ర ప్రభుత్వం పంపలేదని మంత్రి తెలిపారు. రెండవ సవరణ అంచనాలను (ఆర్‌సిఇ-2) ప్రకారం 55,548.87 కోట్ల రూపాయలను ఆమోదించాలని 2020 డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం కోరిందని తెలిపారు. ఈ దిశలో నిర్ణయం తీసుకోవడానికి కొంత అదనపు సమాచారాన్ని కోరామని, దానికోసం రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను నిర్వహించడంతో పాటు, పంపిణీ వ్యవస్థకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును కూడా రూపొందించి కేంద్రానికి పంపాల్సి ఉందని పేర్కొన్నారు. నూతన ధరల ప్రకారం సవరించిన నిర్మాణషెడ్యూల్‌ను, మరికొన్ని వివరాలను తమకు అందచేయాలని కోరామని తెలిపారు. వీటిగురించి పదేపదే గుర్తుచేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పందన లేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నుండి తాగునీటి సరఫరాకు సంబంధించి అడిగిన ప్రశ్నకు ఇచ్చిన జవాబులో 30.09.2016న జారీ చేసిన ఉత్తర్వుల్లో సాగునీటి పనులకోసమే నిధులు విడుదల చేయాలని నిర్దుష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ఆ తరువాత ఈ ఏడాది జూన్ ఐదవ తేదిన జారీ చేసిన మెమొరాండంలో 41.15 మీటర్ల వరకు నీటిని నిలువ చేయడానికి అవసరమైన మిగిలిన పనిని పూర్తి చేయడానికి అదరనపు నిధులు కేటాయించడానికి అభ్యంతరం లేదని పేర్కొన్నారని, ఇది తాగునీటి సరఫరాకు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన నిధులు విడుదలలో జాప్యం లేకుండా చూడటానికి కేంద్ర ప్రభుత్వం మరింత సన్నిహితంగా పరిశీలించాల్సిఉందన్నారు.

కార్పొరేట్ వైపు యువ న్యాయవాదుల అడుగులు

- హైకోర్టు నూతన సిజె ఠాకూర్

ప్రజాశక్తి-అమరావతి

కేసుల పరిష్కారంలో న్యాయవాదులు, జడ్జిల పాత్ర సమానమని హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. ఇరువురూ కలిస్తేనే కక్షిదారులకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. అయితే, ఇటీవల కాలంలో యువ న్యాయవాదులు న్యాయవాద వృత్తి కంటే కార్పొరేట్, గవర్నమెంట్ సెక్టార్స్‌లో పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. కేసుల విచారణ సందర్భంగా న్యాయవాదులను జడ్జిలు ప్రశ్నలు వేస్తే అదేదో కక్షిదారుడికి వ్యతిరేకమని భావించరాదన్నారు. తగిన న్యాయం అందించే క్రమంలోనే ఆ విధంగా జరుగుతుందన్నారు. తీర్పులు చెప్పడం తేలికైన విషయం కాదన్నారు. యువ న్యాయవాదులు బెరుకు లేకుండా కేసుల్ని వాదించాలని సూచించారు.

ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఠాకూర్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆయనను ఘనంగా సన్మానించింది. సంఘం అధ్యక్షులు కె జానకిరామిరెడ్డి నూతన సిజెను సత్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, ఎజి ఎస్ శ్రీరామ్, అదనపు ఎజి సుధాకర్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ హరినాథ్, పిపి నాగిరెడ్డి, లా ఆఫీసర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉత్తర్వుల్ని తేలిగ్గా తీసుకోవద్దు

- అధికారులనుద్దేశించి హైకోర్టు వ్యాఖ్య

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ఉత్తర్వులను తేలిగ్గా తీసుకుంటే ఎలాగని ఎపిఎస్ పిడిసిఎల్ సిఎమ్‌డి సంతోషరావు, ట్రాన్సిమిషన్ కార్పొరేషన్ పూర్వ సిఎమ్‌డి బి శ్రీధర్‌ను (ప్రస్తుతం ఎపిపిసిబి మెంబర్ సెక్రటరీ) ఉద్దేశించి హైకోర్టు హెచ్చరించింది. కోర్టు ఉత్తర్వులను చులకనగా తీసుకుని బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. కోర్టు ఉత్తర్వులను గౌరవించే విధానం సరిగ్గా లేదని వ్యాఖ్యానించింది. జైలు శిక్ష విధిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులోని అంశాలను తెలుసుకోకపోవడంపై పైవిధంగా వ్యాఖ్యలు చేసింది. సింగిల్ జడ్జి విధించిన జైలు శిక్ష, జరిమానాల తీర్పు అమలును నిలిపేసింది. ఈ మేరకు జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తర్లాడ రాజశేఖరరావుతో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం మధ్యంతర ఆదేశాలిచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

కనీస వేతనాలు చెల్లించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ చిత్తూరు జిల్లాకు చెందిన షిఫ్ట్ ఆపరేటర్లు, జూనియర్ లైన్మెన్లు, జూనియర్ ఇంజినీర్లు వేసిన కేసులో వారి వినతిపై తగిన ఉత్తర్వులు జారీ చేయాలని సింగిల్ జడ్జి ఆదేశించారు. ఈ ఉత్తర్వుల్ని అమలు చేయలేదని పిటిషనర్లు కోర్టు ధిక్కార పిటిషన్‌లో అధికారులకు నెల రోజుల సాధారణ జైలు శిక్ష, రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ ఈ ఏడాది జులై 21న తీర్పు వెలువడింది. జులై 27న హైకోర్టు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ ఎదుట లొంగిపోవాలంది. దీనిని అధికారులు సవాల్ చేస్తూ దాఖలు చేసిన అప్పీల్‌ను డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. రిజిస్ట్రార్ ఎదుట ఎందుకు లొంగిపోలేదంటూ పైవిధంగా ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. విచారణకు ఇరువురు అధికారులు హైకోర్టుకు హాజరయ్యారు. సింగిల్ జడ్జి తీర్పు కాపీ 27న సాయంత్రం తమకు అందిందని వారిద్దరూ చెప్పారు.

కర్నూలులో ర్యాలీ నిర్వహిస్తున్న పౌర సమాజం నాయకులు

ఖనిజ సంపద కోసమే మారణహోమం

- మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

మణిపూర్‌లో శాంతి భద్రతలను పరిరక్షించడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, తక్షణం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పలు జిల్లాల్లో ఐద్వా, ప్రజా, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. కర్నూలులో కర్నూలు పౌర సమాజం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నుంచి రాజ్ విహార్ మీదుగా కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ చేశారు ఈ సందర్భంగా శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి.నిర్మల, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు, జమాతే ఇస్లాం హింద్ కార్యాదర్శి ఉమేర భానుసాహెబ్, ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, ఎంఆర్‌పిఎస్, మాలమహానాడు, తదితర సంఘాల నాయకులు మాట్లాడారు. మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లోని గిరిజనుల పొత్తిళ్లలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నిన కుట్రలో భాగమే మారణహోమానికి ఆజ్యం పోసిందన్నారు. 80 రోజులుగా ఆ రాష్ట్రం శవాల దిబ్బలుగా మారుతుంటే ప్రధాని మోడీ మౌనం వహించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు. మారణ కాండను ఆపాలని, మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఆదోనిలో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు సెంటర్‌లో నిరసన తెలిపారు. వీరవాసరంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఏలూరు జిల్లా ముదినేపల్లిలో పాస్టర్లు, దళిత సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ చేపట్టారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ ఈ ర్యాలీ సాగింది. బాపట్లలో సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించి, అనంతరం బాధితులకు సంఘీభావం తెలియజేస్తూ కొవ్వొత్తులు వెలిగించారు. శ్రీకాకుళంలోని అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు.

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 1 | విజయవాడ, మంగళవారం 1 ఆగస్టు 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 1 August 2023 | Rs

హర్యానాలోని నుహ్‌లో ఉద్రిక్తత

- హోంగార్డు కాల్చివేత
- పలువురికి గాయాలు
- మత ప్రదర్శన సందర్భంగా హింస

లోపలి పేజీలో..

సిరీస్ దక్కేనా?

- భారత్, విండీస్ మూడో వన్డే నేడు

లోపలి పేజీలో..

నాలుగు లేక 6 జోన్లు!

- కొత్త జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో స్థానికత, జోనల్ వ్యవస్థపై చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర విభజనానంతరం పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) రాష్ట్రపతి ఉత్తర్వులు 1975కు సవరణ ప్రతిపాదనలపై సచివాలయంలో సోమవారం రాష్ట్ర సర్వీసెస్‌శాఖ కార్యదర్శి పి భాస్కర్ అధ్యక్షతన ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పటి వరకు ఉన్న నాలుగు జోన్ల స్థానంలో ఆరు జోన్లు ఏర్పాటు చేయాలా? లేక ఇంకా ఎక్కువ? అనే అంశంపై ఉద్యోగ సంఘాలతో చర్చించారు.



నాలుగైదు రోజుల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాలు నిర్వహించుకుని లిఖితపూర్వక అభిప్రాయాలు ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. జోన్ల వ్యవస్థ మార్పులతో ఉద్యోగుల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని, జోన్ల వారీ ఉద్యోగుల పంపకాలు జరిగే సమయంలో ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగులను ఆయా జోన్లకు శాశ్వత ప్రాతిపదికగా అలాట్‌మెంట్ చేసేటప్పుడు వారికి ముందుగా ఆప్షన్ సౌకర్యం కల్పించాలని సూచించారు. వీటితోపాటు జోన్-1లో ఉండి జోన్-2లోకి చేరనున్న అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు), ఇప్పటి వరకు జోన్-3లో ఉండి ప్రస్తుతం జోన్-5లోకి చేరనున్న గూడూరు, సూళ్లూరుపేట ఉద్యోగుల పిల్లలకు స్థానికత విషయంలో ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వచ్చిన ఉద్యోగుల పిల్లలకు స్థానికత కనీసం పది సంవత్సరాల పాటు కొనసాగించాలని కోరారు. గోదావరి, వంశధార, హంద్రీనీవా, వెలిగొండ, శ్రీశైలం ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న వారికి రాష్ట్రపతి ఉత్తర్వులు పనిచేయవని ప్రభుత్వం ఉద్యోగ సంఘాలకు స్పష్టం చేసిన నేపథ్యంలో రూ.500 కోట్లు దాటిన ప్రతి ప్రాజెక్టుకు రాష్ట్రపతి ఉత్తర్వులు, జోనల్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి సూచించాయి. వీటితోపాటు లోకల్ స్టేటస్ గతంలో 10వ తరగతి లోపు ఏడేళ్లు ఎక్కడ చదివితే అక్కడ లోకల్ స్టేటస్ వచ్చేదని, దానిని 7వ తరగతి వరకు తగ్గించాలనే అంశంపై కూడా ఈ సమావేశంలో చర్చ సాగింది. లోకల్ క్యాడర్‌లో ఏ పోస్టు ఉండాలి? జోనల్ స్థాయిలో ఏ పోస్టు ఉండాలి? అనే అంశంపై ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం అభిప్రాయాలు కోరింది. రాష్ట్రపతి ఉత్తర్వులతో లోకల్ క్యాడర్‌కి వెళ్లే సచివాలయ ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాయి. రాష్ట్రపతి ఉత్తర్వులతో సచివాలయ ఉద్యోగులకు మేజర్ సమస్య ఉందని, 121/2కోటాలో బయట వాళ్లు ఎఎస్‌ఒ, ఎస్‌ఒలుగా సచివాలయానికి వస్తున్నారని, సచివాలయంలో పనిచేసే ఎఎస్‌ఒ, ఎస్‌ఒలు కూడా సిటిఒ, ఎసిటిఒలుగా వెళ్లేవారికి ఇబ్బందిగా ఉన్నట్లు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ సంఘాలు సూచించిన అభిప్రాయాలను సిఎస్ అధ్యక్షతన ఏర్పాటైన రాష్ట్రస్థాయి కమిటీకి ఇస్తామని కార్యదర్శి పోలా భాస్కర్ తెలిపారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి ఎన్‌జిఒ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె వెంకటరామిరెడ్డి, యుటిఎఫ్, ఎస్‌టియు, పిఆర్‌టియు, ఎపిటిఎఫ్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, సాయి శ్రీనివాస్, ఎం కృష్ణయ్య, జి హృదయరాజు, ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు బి సుగుణ, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అది భయంకరమైన నేరం

- దీనిని ఎలా సమర్థించుకుంటారు?
- మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించడంపై సుప్రీం ఆగ్రహం
- పరిస్థితిని పర్యవేక్షించేందుకు సిట్ లేదా మాజీ జడ్జీలతో కమిటీ!
- ఎఫ్ఐఆర్ దాఖలుకు 14రోజులు ఎందుకు పట్టింది?

న్యూఢిల్లీ : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో భయంకరమైనదని, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ నేరాలు జరుగుతున్నాయని చెప్పి ఈ అమానుష చర్యను ఎలా సమర్థించుకుంటారని సుప్రీం కోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మణిపూర్‌లో జాతుల ఘర్షణ, హింస నేపథ్యంలో అక్కడి మహిళలపై అనూహ్యమైన రీతిలో లైంగిక హింస చోటు చేసుకుందని పేర్కొంది. మణిపూర్‌లో పరిస్థితి అదుపునకు ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలని కోరింది. మే 4న సంఘటన జరిగితే 18వ తేదీ దాకా ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించింది. మణిపూర్‌లో పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) లేదా మాజీ న్యాయమూర్తులతోకూడిన కమిటీని వేయొచ్చని తెలిపింది.

"దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అనేక మంది మహిళలపై ఇటువంటి నేరాలు జరుగుతున్నాయనే సాకుతో మణిపూర్‌లో జరుగుతున్న దానిని మనం క్షమించి ఊరుకోలేం" అని త్రిసభ్య ధర్మాసనానికి నేతృత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో పరిస్థితికి, ఇతర రాష్ట్రాల్లోని పరిస్థితులకు మధ్య తేడాను చంద్రచూడ్ వివరించారు. "దేశవ్యాప్తంగా మహిళలపై నేరాలు జరుగుతున్నాయి. అందులో సందేహం లేదు. ఈనాటి మన సామాజిక వాస్తవికత ఇది. అయితే, మణిపూర్‌లో చోటుచేసుకున్నది ఇదివరకెన్నడూ కనివినీ ఎరుగనిది, ప్రధానంగా మతోన్మాద, వేర్పాటువాద ఘర్షణలతో కూడిన పరిస్థితుల్లో జరిగిన హింసాకాండ ఇది. మిగిలిన వాటికి, దీనికి తేడా అదే" అని చంద్రచూడ్ పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ మహిళలపై నేరాలు జరుగుతున్నాయనే వాస్తవాన్ని ఎవరూ కాదనలేరని అన్నారు. అయితే, మణిపూర్‌లో పరిస్థితిని ఏ విధంగా ఎదుర్కొనగలమనేదే ఇక్కడ ప్రధాన ప్రశ్నగా వుందన్నారు. బిజెపియేతర పాలిత రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ఇటువంటి నేరాల్లోని మహిళా బాధితులు న్యాయం కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నారని పేర్కొంటున్న పిటిషన్‌పై బెంచ్ విచారణ జరిపింది. ఆ పిటిషన్ తరపున న్యాయవాది బన్సూరి స్వరాజ్ వాదనలు వినిపిస్తూ, మణిపూర్‌లో బాధిత మహిళలకు న్యాయం జరగడం కోసం సుప్రీం కోర్టు రూపొందించే ఏ యంత్రాంగమైనా అది సిబిఐ దర్యాప్తు లేక సుప్రీం కోర్టు పర్యవేక్షణలోని దర్యాప్తు అనే దానితో నిమిత్తం లేకుండా ఇతర రాష్ట్రాల్లోని మహిళా బాధితులకు కూడా వర్తింపచేయాలని కోరారు. వారం దరూ కూడా భరతమాత కుమార్తెలేనని వ్యాఖ్యానిం చారు. పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి కూడా దారుణంగా వుందని స్వరాజ్ పేర్కొన్నారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం, వారిపై అత్యాచారానికి పాల్పడడమనేది అత్యంత భయంకర మని, పౌర సమాజం వివేచనను ఈ సంఘటన తట్టి లేపినట్లు కనిపిస్తోందని స్వరాజ్ వ్యాఖ్యానించారు. రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, చత్తీస్‌గఢ్, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇదే రీతిలో సంఘటనలు జరుగుతున్నందున, భరతమాత కుమార్తెలందరినీ ఈ న్యాయ స్థానం కాపాడాలి, కేవలం మణిపూర్‌కే ఈ యంత్రాంగం పరి మితం కాకూడదని స్వరాజ్ వాదించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, దేశంలోని ఆడపిల్లలందరినీ రక్షించాలని అంటున్నారా లేక ఎవరినీ కాపాడవద్దని అంటున్నారా అని ప్రశ్నించారు. దానిపై స్వరాజ్ స్పందిస్తూ దేశంలోని ఆడపిల్లలందరి రక్షణకు చర్యలు తీసుకోవాలని వివరణ ఇచ్చారు. కుకీ మహిళల తరపున దాఖలైన పిటిషన్‌పై వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, ఇలాంటి కేసులు ఎన్ని నమోదయ్యాయని చెప్పడానికి ప్రభుత్వం వద్ద డేటా లేదన్నారు. ప్రభుత్వ స్థితిగతులు, వ్యవహారాలు ఆ రకంగా వున్నాయని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణతో కూడిన దర్యాప్తు చేపట్టాలని ఆయన అభ్యర్థించారు.

మహిళా న్యాయమూర్తులతో కమిటీ

మణిపూర్‌లో మహిళలపై జరిగిన లైంగిక వేధింపులపై దర్యాప్తునకు రిటైరైన మహిళా న్యాయమూర్తులతో కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు భావిస్తోంది. "కేవలం సిబిఐ లేదా సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం)కు అప్పచెబితే సరిపోదు. సహాయ శిబిరంలో 19 ఏళ్ల యువతి తన కుటుంబాన్ని మొత్తం కోల్పోవడానికి దారి తీసిన పరిస్థితులను మనం పరిశీలించాల్సి వుంది. ఆమెను మేజిస్ట్రేట్ వద్దకు వెళ్లమని చెప్పలేం. న్యాయ క్రమమే ఆమె ఇంటి ముంగిటకు వచ్చేలా మనం చూడాల్సి వుంది. మహిళా న్యాయమూర్తులు, పౌర సమాజ సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తాం." అని న్యాయస్థానం పేర్కొంది. ఇద్దరు మహిళల కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిపై విచారించిన కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోందని, విచారణను మణిపూర్ వెలుపలకు బదిలీచేయాలని ఈ నెల 27న కేంద్రం, కోర్టును కోరింది.

పార్లమెంటులో కొనసాగిన ప్రతిపక్షాల ఆందోళన

- వాయిదాల పర్వంలో ఉభయ సభలు

లోపలి పేజీలో..

కడప 'ఉక్కు'కు బిజెపి ద్రోహం

- ధర్నాల్లో నినదించిన నిరసనకారులు
- విభజన హామీలు అమలు చేయాలి : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- యంత్రాంగం

కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు విషయంలో బిజెపి ద్రోహంపై సోమవారం నిరసనలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సిపిఎం ఆధ్వర్యాన ర్యాలీ, ధర్నాలు నిర్వహించారు. కలెక్టర్లకు వినతిపత్రం అందజేశారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించడం రాష్ట్ర ప్రజలను మోసగించడమేనని వక్తలు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెర్వు సెంటర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లవుతున్నా నేటికీ విభజన హామీలేవీ అమలు చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని, ఇప్పుడు కడప ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్రం అదేతీరున వ్యవహరిస్తోందని విమర్శించారు. విశాఖ రైల్వేజోన్ ప్రకటిస్తామని, ఉత్తరాంధ్రకు సుజల స్రవంతి నీళ్లు తీసుకొస్తామని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని, రామాయపట్నం పోర్టు పెడతామని, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటును పక్కన పెట్టడంతోపాటు ఉన్న విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టడం దారుణమన్నారు. పోలవరం ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాల ప్రజలకు పునరావాస సౌకర్యం కల్పించకుండా, పరిహారం ఇవ్వకుండా గోదాట్లో ముంచుతున్నారని విమర్శించారు. అనంతపురంలో ర్యాలీ జరిగింది. కలెక్టరేట్ వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ వస్తే రాయలసీమలోని లక్షలాది మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి వస్తుందని ప్రభుత్వాలు చెప్పాయన్నారు. దీంతో, ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఆ ప్రాంత యువత ఎదురుచూస్తున్న తరుణంలో దానిని ఏర్పాటు చేయడం లేదంటూ పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి చెప్పడం సీమ ప్రజలకు ద్రోహం చేయడమేనని తెలిపారు. కేంద్రప్రభుత్వ తీరును ప్రశ్నించలేని స్థితిలో రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా మిగతా 7లో

అనంతపురం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

రైలులో ఘోరం

- ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ కాల్పుల్లో ఎఎస్ఐసహా నలుగురు మృతి

ముంబయి : జైపూర్ - ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో భద్రత కల్పించేందుకు వెళ్లిన ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ జరిపిన కాల్పుల్లో తన పై అధికారి అయిన ఎఎస్ఐ, మరో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. రైలు మహారాష్ట్రలోని పాల్ఘర్ స్టేషన్ దాటి వెళుతున్న సమయంలో ఈ ఘోరం జరిగింది. ఈ ఘతుకానికి పాల్పడిన కానిస్టేబుల్ చేతన్‌కుమార్‌కు షార్ట్ టెంపర్, వెంటనే కోపం తెచ్చుకునే స్వభావం ఉందని ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రవీణ్ సిన్హా తెలిపారు. పెద్ద గొడవ జరగకపోయినా క్షణికావేశంతో తన సీనియర్ తికారాం మీనాని కాల్చివేశాడని, తర్వాత కనిపించిన వారిని కాల్చుకుంటూ పోయాడని చెప్పారు. పాల్ఘర్ తరువాతి స్టేషన్‌లో నిందితుడు రైలు నుండి దూకి పారిపోతుండగా, పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. చేతన్ ఉత్తరప్రదేశ్‌కు చెందినవాడని, కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఎఎస్ఐ తికారామ్‌ది రాజస్తాన్ అని చెప్పారు. తికారామ్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం, అదనంగా రూ.15 లక్షల సాయం ప్రకటించిందన్నారు. మృతి చెందిన ముగ్గురు ప్రయాణికులకు కూడా పరిహారం ఇచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయని రైల్వే అధికారులు తెలిపారు.

భూసమగ్ర సర్వేపై దృష్టి

- అధికారులకు సిఎం జగన్ ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం విశిష్టమైందని, ప్రతి గ్రామంలోనూ సర్వేయర్‌ను నియమించడం ద్వారా ఈ ప్రాజెక్టు సజావుగా ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్‌శాఖలపై సిఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అధికారులు భూ సమగ్ర సర్వేపైనా, డిజిటల్ లైబ్రరీలపైనా దృష్టి సారించాలని అన్నారు. గ్రామీణాభివృద్ధిశాఖ కింద చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని, పనితీరుపై మదింపు చేసేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. నివేదిక ఆధారంగా యూనిట్లు విజయవంతంగా నడిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వయం ఉపాధి కార్యక్రమాల్లో మహిళలకు చేయూతనిచ్చి నడిపించడం కీలకమని తెలిపారు. ఆగస్టు 10న మహిళలకు సున్నావడ్డీ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. 10,943 గ్రామాల్లో ఇప్పటికే డ్రోన్ సర్వే పూర్తయిందని, సర్వే హక్కు పత్రాలు ఇస్తున్నామని అధికారులు సిఎం దృష్టికి తీసుకెళ్లగా, జగనన్న కాలనీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, మౌలిక సదుపాయాల నుంచి అన్ని అంశాలపైనా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జులై నెలలో గ్రామాల్లో 62,99,393 పెన్షన్లు ఇస్తున్నామని, దీనికిగాను నెలకు రూ.1,735 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. వైఎస్ఆర్ ఆసరా కింద ఇప్పటివరకు రూ.19,178 కోట్లు ఖర్చు చేశామని, సున్నావడ్డీ కింద రూ.4,969 కోట్లు, చేయూత కింద మూడేళ్లలో రూ.14,129 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. అనంతరం మహిళా మార్టులపై అధికారులు సిఎంకు నివేదిక ఇచ్చారు. రాష్ట్రంలో 36 మహిళా మార్టులు ఏర్పాటు చేయగా, రూ.32.44 కోట్ల వ్యాపారం జరిగిందని వివరించారు. వారికి జగనన్నతోడు పథకం ప్రయోజనాలు వర్తింపజేయాలని అధికారులకు సిఎం సూచించారు. స్త్రీనిధి కింద ఇచ్చే రుణాలకు వడ్డీ తొమ్మిది శాతానికి పరిమితం చేసేలా చూడాలని సిఎం ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకంపై అధికారులు సిఎంకు వివరాలు అందించారు. ఈ ఏడాది 24 కోట్ల పనిదినాలు లక్ష్యం పెట్టుకోగా 18.90 కోట్ల పనిదినాలు పూర్తి చేశామని సిఎంకు తెలిపారు. జాతీయ స్థాయిలో రాష్ట్రం ఉత్తమ పనితీరు కనబరిచిందని, మొత్తంగా రూ.9,600 కోట్లు ఖర్చు చేయనున్నామని, వాటిల్లో వేతనాల కింద రూ.2,840 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులను అడ్డుకుంటున్న పోలీసులు

అదానీ గంగవరం పోర్టు ముట్టడి

- వేలాదిగా తరలివచ్చిన ఉక్కు కార్మికులు
- మోడీ దిగిపో, క్విట్ అదానీ అంటూ హోరెత్తిన నినాదాలు

ప్రజాశక్తి- గాజువాక (విశాఖపట్నం)

'మా పరిశ్రమ భూములను తీసుకుని మమ్మల్నే ఇబ్బంది పెడతారా.. ఖబడ్దార్' అంటూ అదానీ గంగవరం పోర్టు యాజమాన్యాన్ని కార్మికవర్గం హెచ్చరించింది. ఉక్కు ఉత్పత్తికి ఆటంకాలు సృష్టిస్తూ పరిశ్రమ నిర్వీర్యానికి కుట్రలు చేస్తోన్న అదానీ పోర్టు తీరును నిరసిస్తూ సోమవారం వేలాది మంది కార్మికులు 'చలో అదానీ గంగవరం పోర్టు' కార్యక్రమం నిర్వహించారు. బిసి రోడ్డు నుంచి పోర్టు వరకూ ఎక్కడ చూసినా చీమలదండులా వీరే కనిపించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి పోరాట కమిటీ చైర్మన్లు సి హెచ్.నర్సింగరావు, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, నాయకులు అయోధ్యరామ్, కెఎం.శ్రీనివాసరావు తదితరులు నేతృత్వం వహించారు. తొలుత బిసి రోడ్డు నుంచి పోర్టు సమీపం వరకూ పాదయాత్ర నిర్వహించారు. పోర్టుకు మూడు కిలోమీటర్ల ముందు పెద్ద ఎత్తున పోలీసులు మోహరించడంతో అక్కడ తోపులాట చోటుచేసుకుంది. నర్సింగరావు, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తోపులాటలో కింద పడిపోయారు. అయినప్పటికీ పట్టువిడవకుండా ముందుకు దూసుకెళ్లారు. వేలాది మంది మిగతా 7లో

లంకలను ముంచిన వరద

- కోనసీమ జిల్లాలో తొమ్మిది మండలాలు జలదిగ్బంధం
- పడవలపైనే ప్రయాణాలు
- ఇళ్లలోకి చేరిన ఒండ్రు
- వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు

కోనసీమ జిల్లా పల్లంకుర్రులో పడవలపై జీవనం సాగిస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

నాలుగు రోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి సోమవారం నాటికి శాంతించినా లంకల్లో ఇంకా వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. కోనసీమ జిల్లాలోని తొమ్మిది మండలాల్లో 30 గ్రామాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయి.పి.గన్నవరంలో కనకాయిలంక కాజ్‌వే, అయినవిల్లిలో అయినవిల్లిలంక కాజ్‌వేలు ఇంకా ముంపులోనే ఉన్నాయి. కాట్రేనికోన మండలం పల్లంకుర్రుల్లో మత్స్యకారుల గృహాలు నీట మునగడంతో వారు పడవలపైనే జీవనం సాగిస్తున్నారు. ఏలూరు జిల్లాలోని గొమ్ముగూడెం, కుక్కునూరులోని గణేష్ నగర్, రామాలయం కాలనీ, రజక బజారు, దాసరి బజార్ కాలనీల్లోని ఇళ్లల్లో అడుగు మేర ఒండ్రు పేరుకుపోయి చెత్తాచెదారంతో దుర్గంధం వెదజల్లుతుంది. మళ్లీ గోదావరికి వరద వచ్చే ప్రమాదం ఉండటంతో పునరావాస కేంద్రాలకు వెళ్లిన వారు ఇప్పట్లో తిరిగి వచ్చే పరిస్థితి లేదు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వరద బాధితులకు పని లేకపోవడం, ఓ వైపు వర్షాలు కురుస్తుండటంతో ఉన్న డబ్బులు అయిపోవడంతో ఆ నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పునరావాస కేంద్రాల్లో ఉన్న తమకు తిండైనా పెట్టండి లేదా పనైనా చూపాలని వేడుకుంటున్నాయి. ఆనగార్లంక, పెదమల్లంలంక, అయోధ్యలంకలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో వారి ఇబ్బందులు వర్ణనాతీతం. రాత్రయిందంటే చాలు కాలు కింద పెట్టలేని పరిస్థితి. ప్రభుత్వం తరపున ఏ ఒక్కరికీ భోజన వసతి గాని, చిన్న పిల్లలు, బాలింతలకు కనీసం పాల ప్యాకెట్ కూడా పంపిణీ చేయలేదని వాపోతున్నారు.

పశ్చిమగోదావరి లంక గ్రామాల్లో ఉధృతి

పశ్చిమగోదావరి లంక గ్రామాల్లో వరద ఉధృతి మరింత పెరిగింది. ముందు జాగ్రత్తగా ఆచంట మండలం కోడేరులో రెండు ఇంజిన్ పడవలను సిద్ధం చేశారు. ఆనగార్లలంక, కోడేరు పల్లిపాలెం, అయోధ్య లంక గ్రామాల్లోకి వరద నీరు చేరింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి వీల్లేని పరిస్థితి నెలకొంది.

గుట్టలపైనే జీవనం

గోదావరి, శబరి శాంతించినా ముంపు మండలాల్లోని వందల గ్రామాలు జల దిగ్బంధంలోనే ఉన్నాయి. అల్లూరి జిల్లా విఆర్.పురం మండలంలోని రామవరం పంచాయతీ మిగతా 2లో

వృద్ధురాలిని హత్య చేసిన వలంటీర్

ప్రజాశక్తి- పెందుర్తి (విశాఖపట్నం)

నిందితుడు వెంకటేష్ (ఫైల్)

బంగారం కోసం ఓ వృద్ధురాలిని వార్డు వలంటీర్ హత్య చేశాడు. ఈ ఘటన జివిఎంసి 97వ వార్డులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎడిసిపి గంగాధర్ కథనం ప్రకారం... పురుషోత్తపురం మెయిన్ రోడ్డులో ఉంటున్న టి.శ్రీనివాసరావు తల్లి వరలక్ష్మికి వినికిడి లోపం ఉంది. వార్డు వలంటీరు రాయవరపు వెంకటేష్ హెల్పర్‌గా 20 రోజుల క్రితం శ్రీనివాసరావు వద్ద చేరాడు. ఆదివారం రాత్రి శ్రీనివాసరావు ఇంటికి వెంకటేష్ వచ్చి ఇంట్లోని బంగారం కోసం వెతికాడు. దీన్ని గమనించిన వృద్ధురాలు వరలక్ష్మి గట్టిగా కేకలు వేయడంతో తల దిండుతో అదిమి ఊపిరి ఆడకుండా చేసి ఆమెను హత్య చేశాడు. రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చిన శ్రీనివాసరావు తన తల్లిది సహజ మరణమని తొలుత భావించారు. మెడలోని బంగారు గొలుసు కనిపించకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిసి పుటేజీల ఆధారంగా వెంకటేషే హత్య చేసినట్టు పోలీసులు నిర్ధారణకు వచ్చి అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు.

సంపాదకీయం

బీమా కొరెగావ్ పాఠం

సంచలనాత్మక బీమా కొరెగావ్ కేసులో ఐదేళ్ల క్రితం అరెస్టయిన విద్యావేత్త వెర్నాన్ గొన్సాల్వేస్, సామాజిక కార్యకర్త అరుణ్ ఫెరీరాలకు సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కొన్ని షరతులు విధించింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం 1967 (ఉపా) కింద అభియోగాలు మోపబడి 2018 ఆగస్టు నుంచి వారు ఖైదు కాబడ్డారు. కాగా వీరిద్దరికీ బెయిల్ మంజూరు చేసే క్రమంలో సుప్రీం కోర్టు చేసిన ఉటంకింపులు రాజ్యం అక్రమంగా పౌరులపై బనాయించే కేసులు, వాటి పట్ల న్యాయస్థానాలు వ్యవహరిస్తున్న తీరు పున:పరిశీలన అవసరాన్ని నొక్కిచెపుతున్నాయి. కేసు తుది తీర్పు వెలువడే వరకు నిరంతర నిర్బంధం చేయాలని జాతీయ పరిశోధన సంస్థ (ఎన్ఐఎ) చేసిన అభ్యర్థనను కోర్టు సమర్థించలేదు. నిందితులపై తీవ్ర అభియోగాలు ఉన్నప్పటికీ కేవలం వాటి కారణంగానే బెయిల్‌కు అనర్హులు కాజాలరని స్పష్టం చేసింది. ఇప్పటికే ఐదేళ్లపాటు జైలులో ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఉపా చట్టం అనగానే నిందితులకు బెయిల్ నిరాకరించడమనే ఆనవాయితీకి సుప్రీం కోర్టు ఫుల్‌స్టాప్ పెట్టడం విశేషం. బెయిల్ మంజూరు చేయడానికి కేసు పూర్వాపరాలు, యోగ్యత, దర్యాప్తు తీరుతెన్నులు ఇవన్నీ కోర్టు మననంలో ఉండి ఉంటాయి.

మహారాష్ట్ర పూణె జిల్లాలో బీమా కొరెగావ్ గ్రామానికి ఉద్యమ చారిత్రక నేపథ్యం ఉంది. 1818 జనవరి 1న బ్రిటీష్ సైన్యాన్ని స్థానిక దళిత, బహుజనులు ఎదురొడ్డి నిలిచారు. జలియన్ వాలాబాగ్ చందం. నాటి పోరాటాన్ని స్మరించుకుంటూ 2017 డిసెంబర్ 31న దళిత బహుజనులు ఎల్గార్ పరిషత్ బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ మరుసటి రోజు గ్రామంలో జరిగిన అల్లర్లకు ఆ సభలో రెచ్చగొట్టే ప్రసంగాలే కారణమని పోలీసులు కేసులు పెట్టారు. గొన్సాల్వేస్, ఫెరీరా, సుధా భరద్వాజ్, వరవరరావు, గౌతమ్ నౌలఖాల వంటి వారికి ఆ సభతోనూ, మావోయిస్టులతో సంబంధాలున్నాయని ఉపా కింద కేసులు బనాయించి అరెస్టులు చేశారు. మావోయిస్టులతో చేతులు కలిపి ప్రధాని నరేంద్ర మోడీని హతమార్చేందుకు కుట్ర పన్నాడంటూ 2020లో 83 ఏళ్ల ఫాదర్ స్టాన్ స్వామిని అరెస్టు చేయగా ఏడాది లోపే స్వామి జైలులోనే తనువు చాలించాడు. స్వామికి జైలులో తాగడానికి నీళ్లు కూడా ఇవ్వలేదు. స్వామి కంప్యూటర్లు హ్యాక్ చేసి మావోయిస్టుల లేఖలు, పత్రాలను చొప్పించారని అమెరికన్ ఫోరెన్సిక్ సంస్థ వెల్లడించింది. నియమిత గడువు లోపు పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయని కారణంగా న్యాయవాది సుధా భరద్వాజ్ బెయిల్‌పై విడుదలయ్యారు. సరైన అభియోగం లేని కారణంగా రచయిత ఆనంద్ తెల్తుంబ్డేని బోంబే హైకోర్టు విడుదల చేసింది. వైద్య సంబంధ కారణాలతో వరవరరావు బెయిల్ పొందారు. ఈ క్రమం కేసు బలహీనతలను తెలుపుతుంది.

ఉపా చట్టంలోని తీవ్ర నిబంధనల కింద అరెస్టు చేసిన వ్యక్తికి బెయిల్ రావడం చాలా కష్టం. సెక్షన్ 43 డి(5) ప్రకారం ఆరోపణ నిజమని నమ్మడానికి సహేతుకమైన కారణాలు ఉంటే ఏ కోర్టూ బెయిల్ ఇవ్వదు. బీమా కొరెగావ్ కేసు విస్తృత సంభావ్యత రీత్యా ఇద్దరు నిందితులకు సుప్రీం కోర్టు బెయిల్ ఇచ్చి ఉంటుంది. అలాగే ఎన్ఐఎ దర్యాప్తు కూడా కారణం. నిందితులు కుట్రకు పాల్పడ్డారనడానికి ఎలాంటి ఆధారాలూ లేవు. మావోయిస్టులతో సంబంధాలున్నాయనడానికి నేరుగా సాక్ష్యాలు లేవు. కేవలం ఎవరో చెప్పిన థర్డ్ పార్టీ సాక్ష్యాలనే కోర్టుకు ఎన్ఐఎ సమర్పించింది. ఒక సెమినార్‌లో పాల్గొనడం ఉపా చట్టం కిందకి ఎలా వస్తుందంటూ సుప్రీం కోర్టు సంధించిన ప్రశ్న రాజ్యానికి కనువిప్పు కావాలి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక రాజ్యాంగం పౌరులకు కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రమాదంలో పడింది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడమే నేరంగా తయారైంది. విమర్శను సహించలేక అక్రమ కేసులు బనాయిస్తోంది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ అదే బాటన నడుస్తున్నాయి. దేశ వ్యాప్తంగా బీమా కొరెగావ్ వంటి కేసులు చాలానే ఉన్నాయి. బీమా కొరెగావ్ కేసులో సుప్రీం కోర్టు ఆలోచనా దృష్టితోనైనా ప్రభుత్వాలు తమ నిర్బంధ, నిరంకుశత్వాన్ని విడనాడేనా...?

మహనీయుల మాట

**హింస ప్రతిహింసకు దారితీస్తుంది.
అందుచేత పరమత సహనం కావాలి.
మతాన్ని అనుసరించడం,
అనుసరించక పోవడం
ప్రజల ఇష్టాయిష్టాలకు
వదిలి వేయాలి.**

- పీరీ బాయల్,
ఫ్రెంచి తత్వవేత్త, రచయిత.

ఐక్యరాజ్యసమితి పేదరికపు అంచనాలు

కేంద్ర ప్లానింగ్ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ ఈ ఏడాది ఏప్రిల్ 3న రాజ్యసభలో మాట్లాడుతూ 'మన దేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి 2011-12 తర్వాత ఏ విధమైన గణాంకాలూ అందుబాటులో లేవు' అని ప్రకటించారు. అందుచేత ఆ ఏడాది తర్వాత ఎంతమంది పేదరికస్థాయి నుండి బైట పడ్డారో చెప్పలేమని అన్నారు. అయితే ఐక్యరాజ్యసమితికి (ఐరాస) చెందిన యుఎన్‌డిపి (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) జులై 18న ఒక ప్రకటన చేసింది. దాని ప్రకారం 2005 నుండి 2019 మధ్య కాలంలో భారతదేశంలో 41 కోట్ల 50 లక్షల మంది పేదరికపు స్థాయిని అధిగమించారు. కరోనా అనంతర కాలపు పరిస్థితి గురించిన అంచనాలను యుఎన్‌డిపి చెప్పలేదు. కాని అంతకు ముందరి కాలానికి సంబంధించి యుఎన్‌డిపి చెప్పినది విపరీతంగా ప్రచారం అయ్యింది. గొప్పలు చెప్పుకోడానికి అది దారి తీసింది. కాని, ఇక్కడ గమనించని వాస్తవం ఏమంటే యుఎన్‌డిపి పేదరికానికి సంబంధించి అంచనాలు వేసే పద్ధతి, అది తీసుకున్న కొలబద్దలు వేరు, మన దేశంలో పేదరికాన్ని అధ్యయనం చేయడానికి తీసుకునే కొలబద్దలు వేరు. యుఎన్‌డిపి అంచనాలు సైద్ధాంతికంగా సమర్థించుకోగలిగినవి కావు. ఆ అంచనాలకు రావడానికి అది ఉపయోగించిన గణాంకాలు కూడా సరైనవి కావు.

ప్రభాత్ పట్నాయక్

మన దేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి ఒక ప్రధానమైన కొలబద్ద పౌష్టికాహారం. అది అందనివారు పేదలుగా పరిగణింపబడతారు. అంతే కాదు. మన జాతీయ శాంపిల్ సర్వే చాలా పెద్దది. ఆ సర్వే చాలా పెద్ద సంఖ్యలో ప్రజలను కలిసి వివరాలు సేకరిస్తుంది. ఐతే 2011-12 తర్వాత మన ప్రభుత్వం దగ్గర ఏ గణాంక వివరాలూ లేవని ఎందుకు ప్రకటించారు? ఆ తర్వాత 2017-18 సంవత్సరంలో చేసిన సర్వేలో బైటపడ్డ చేదు వాస్తవాలను వెల్లడించే సాహసం కేంద్ర ప్రభుత్వానికి లేకుండాపోయింది. ఆ తర్వాత మోడీ ప్రభుత్వం ఎటువంటి సర్వేనూ చేపట్టనే లేదు. అందుచేత తమ వద్ద 2011-12 తర్వాత వివరాలు లేవంటూ బుకాయిస్తున్నారు.

ఇక యుఎన్‌డిపి సర్వే విధానం చూస్తే అది పూర్తిగా భిన్నమైనది. పేదరికపు అంచనాల కోసం అది తీసుకునే సూచికలు కొన్ని ఉన్నాయి. వాటన్నింటినీ బట్టి ఒక అంచనాకి వస్తారు. ఉదాహరణకి: ఒక వ్యక్తి ఎంత ఎత్తు ఉన్నాడు అన్నది కొలిచి దాని వర్గాన్ని లెక్కిస్తారు. అలా వచ్చిన అంకెను 18.5తో గుణిస్తారు. అప్పుడు వచ్చిన అంకె కన్నా ఆ వ్యక్తి తక్కువ కిలోల బరువు ఉంటే అతడు పేదవాడిగా లెక్క (ఉదా: ఎత్తు 1.5 మీటర్లు అయితే దాని వర్గం 2.25. దానిని 18.5తో గుణిస్తే 41.625 కిలోలు వస్తుంది. ఆ వ్యక్తి బరువు అంతకన్నా తక్కువ ఉంటేనే అతడిని పేదవాడుగా గుర్తిస్తారు). ఇంకొక కొలబద్ద: ఆ ఇంట్లో గత ఐదేళ్ళలో 18 సంవత్సరాల వయస్సు లోపు ఉన్నవారు ఎవరైనా మరణించారా? అన్నది. ఇంకొకటి: ఆ ఇంట్లో 12 ఏళ్ళ వయస్సుకు పైబడిన పిల్లలు ఉంటే వారు కనీసం 6 సంవత్సరాల స్కూలు చదువు పూర్తి చేశారా? లేదా? అన్నది. స్కూలుకు పోయే వయస్సు ఉన్న పిల్లల్లో 8వ తరగతి వరకూ చదవకుండా మధ్యలోనే ఆపివేశారా? అన్నది ఇంకొకటి.

'ఆధునిక' సమాజాలుగా పరివర్తన జరుగుతున్న ఏ సమాజంలోనైనా పైన తెలిపిన కొలబద్దల ప్రాతిపదికన చూస్తే అభివృద్ధి తప్పనిసరిగా జరుగుతున్నట్టే అనిపిస్తుంది. ఉదాహరణకి: 18 ఏళ్ళ లోపు వయస్సు ఉండే పిల్లల్లో మరణాల రేటు ఆ సమాజాల్లో తగ్గుతూనే వుంటుంది. అదేమాదిరిగా స్కూలుకి పోయే పిల్లల సంఖ్య పెరుగుతూనే వుంటుంది. ముఖ్యంగా మంచి చదువు ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుంది అన్న భావన అప్పో, సప్పో చేసైనా పిల్లల్ని చదివించాలనే తాపత్రయం ఉండే తల్లిదండ్రులు పెరుగుతున్నకొద్దీ స్కూళ్ళకి పోయే పిల్లల సంఖ్య పెరుగుతుంది. మధ్యాహ్న భోజన పథకం వంటివి కూడా స్కూలు హాజరు రేటును మెరుగుపరుస్తాయి. ఐతే, ఆ కుటుంబపు ఆదాయం తగ్గిపోతున్నా, ఈ కొలబద్దలన్నీ అందుకోవచ్చు. ఆ కుటుంబం ఇతరత్రా వినియోగించే సరుకుల మొత్తం అంతకంతకూ తగ్గించుకుంటూ బిడ్డల్ని చదివించుకోవడం జరుగుతుంది. అంటే ఆ కుటుంబంలో ఒకవైపు పేదరికం పెరుగుతున్నా, యుఎన్‌డిపి కొలబద్దలను బట్టి చూస్తే, ఆ కుటుంబం పేదరికంలో లేనట్టే లెక్క.

యుఎన్‌డిపి తన కొలబద్దలు పేదరికాన్ని బహుముఖంగా పరిశీలించడానికి తోడ్పడతాయని చెప్తుంది. ఈ బహుముఖపు పేదరికం అంటే ఏమిటి? ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ సమాజపు ఆధునీకరణ ఏ విధంగా జరగాలని కోరుకుంటుందో ఆ దిశకు అనుగుణంగా ఇది ఉంటుంది.మరి ఈ ఆధునీకరణ జరగడానికి మూల్యం ఎవరు చెల్లిస్తున్నారు? శ్రామిక ప్రజలా? లేక సంపన్నులా? యుఎన్‌డిపికి ఈ ప్రశ్న అసలు ఉదయించదు. ఆధునీకరణ జరిగిందా లేదా అన్నదే దానికి ముఖ్యం (వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగి కూలీలకు పనులు దక్కకుండా పోయినా అది అభివృద్ధికిందే లెక్క. రెగ్యులర్ కార్మికుల స్థానంలో కాంట్రాక్టు కార్మికులను పెట్టుకుని నడిపే పరిశ్రమలు పెరిగితే అదీ అభివృద్ధి కిందే లెక్క).

ఇప్పుడు ప్రభుత్వ ఆధ్వర్యంలో మన దేశంలో ఈ తరహా ఆధునీకరణ వేగంగా జరుగుతోంది. అందుకే యుఎన్‌డిపి లెక్కల్లో మన దేశంలో పేదరికం తగ్గినట్టు కనిపిస్తోంది. కాని ఈ ఆధునీకరణకు మూల్యం చెల్లిస్తున్నది శ్రామిక ప్రజలే. వారి వినిమయ శక్తి (లేదా కొనుగోలు శక్తి) పడిపోతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా కుటుంబం చేసే ఖర్చులలో ప్రాధాన్యతలు కూడా మారిపోతున్నాయి. ముఖ్యంగా ఆహారం కోసం చేసే ఖర్చు తగ్గుతోంది. అందువల్ల పేదరికాన్ని అంచనా వేయడానికి ఆ యా కుటుంబాల ఆహారపు పౌష్టిక విలువలను (ఎన్ని క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకుంటున్నారు అన్నది) ప్రాతిపదికగా తీసుకోవడం అవసరం. పేదరికపు తీరు తెన్నులకు అద్దం పట్టే ప్రమాణం ఇదే. అంతే కాదు, కుటుంబపు వాస్తవ ఆదాయం పెరుగుతోందా లేక తగ్గుతోందా అన్నది కూడా ఈ ప్రమాణాన్ని బట్టి నిర్ధారించగలుగుతాం. రూపాయి లెక్కల్లో ఆదాయం పెరిగినట్టు కనిపించినా, ఆ రూపాయి విలువ నిగ్గు తేల్చేది ఒకానొక కుటుంబం పౌష్టికాహారాన్ని పొందగలుగుతోందా లేదా అన్న పరిశీలనే.

ఇటువంటి ముఖ్యమైన కొలబద్ద-పౌష్టికాహారం పొందగలగడం-యుఎన్‌డిపి పెట్టుకున్న ప్రమాణాలలో ఆరో వంతు ప్రాధాన్యత మాత్రమే కలిగివుంది. పైగా పౌష్టికాహార లభ్యతకు వాళ్ళు ఇచ్చే నిర్వచనమే వేరుగా ఉంది. శరీరానికి తగ్గట్టు బరువు ఉందా లేదా అన్నది (బాడీ-మాస్ ఇండెక్స్), వారి ప్రమాణం. పౌష్టికాహారం పొందలేనప్పుడే బరువు తగ్గుతుంది. ఒక్కోసారి బరువులో తేడా కనిపించకపోవచ్చు కాని రోగాలబారిన పడే అవకాశాలు పెరుగుతాయి. అంటే శరీరపు బరువును బట్టి పేదరికాన్ని లెక్క వేయడం శాస్త్రీయం కాదు. నిజానికి పౌష్టికాహారం తీసుకోలేకపోతే ఆ వెంటనే శరీరపు బరువు తగ్గిపోదు. దానికి కొంత కాలం పడుతుంది. అందుచేత యుఎన్‌డిపి పెట్టుకున్న కొలబద్దలకు వాస్తవ పౌష్టికాహార సమస్య దొరకదు. పైగా దీనికి ఆరో వంతు ప్రాధాన్యత మాత్రమే ఇవ్వడం బట్టి యుఎన్‌డిపి దృక్కోణం ఏమిటో తెలుస్తూనే వుంది.

యుఎన్‌డిపి ప్రమాణాలకు, మన జాతీయ శాంపిల్ సర్వే ప్రమాణాలకు ఎంత తేడా ఉందో తెలియాలంటే ఈ ఉదాహరణ చూడాలి: 2005-2006 నాటికి భారతదేశంలో 64 కోట్ల 50 లక్షల మంది పేదలు ఉన్నారని, 2015-16 నాటికి ఈ సంఖ్య 37 కోట్లకు పడిపోయిందని యుఎన్‌డిపి లెక్కలు తెలుపుతున్నాయి. అంటే అప్పటికి 27 కోట్ల 50 లక్షల మంది పేదరికం నుండి బైటపడినట్లు ఔతుంది. అదే జాతీయ శాంపిల్ సర్వే 75వ రౌండ్ సర్వేలో (2017-18) గ్రామీణ ప్రాంతంలో ప్రజల వినియోగం (అన్ని సరుకుల, సేవలనూ కలుపుకుని) 9 శాతం పడిపోయిందని తేల్చింది.

(ఈ నిర్ధారణ మోడీ ప్రభుత్వాన్ని ఎంత వణికించిందంటే ఆ గణాంకాలను విడుదల చేసిన కొద్ది గంటలలోపే వాటిని తొలగించివేసి, ప్రజానీకానికి దొరక్కుండా దాచిపెట్టింది. ఆ కొద్ది గంటల వ్యవధి లోపలనే కొందరు వ్యక్తుల ఆ గణాంకాలను వీలైన మేరకు డౌన్‌లోడ్ చేసుకున్నారు. అప్పటి మీడియాలో కూడా ఆ గణాంకాల ఆధారంగా కొంత చర్చ జరిగింది.)

భారత ప్రణాళికా సంఘం మొదట్లో గ్రామీణ ప్రజలకు కనీసం 2200 క్యాలరీల శక్తి రోజుకు ఒక్కొక్కరికి అందాలన్నది ప్రమాణంగా నిర్ణయించింది. ఆ లెక్క చూస్తే 1993-94లో కనీస పౌష్టికాహారం పొందలేని గ్రామీణులు 58 శాతం ఉన్నారు. 2011-12 నాటికి వాళ్ళు 68 శాతానికి పెరిగారు. 2017-18 నాటికి వాళ్ళు అమాంతం 77 శాతానికి పెరిగారు! కాని యుఎన్‌డిపి లెక్కల్లో మన దేశంలో కోట్లాది మంది పేదరికం లోంచి బైటపడ్డారు!

మనం ఇంతవరకూ గ్రామీణ పేదరికం గురించి చర్చించాం. కరోనా మహమ్మారి విరుచుకు పడకముందు 2019-20లో మన దేశంలో నిరుద్యోగం అప్పటికి 45 ఏళ్ళకు పూర్వం ఏనాడూ లేనంత ఎక్కువ స్థాయికి చేరుకుంది. దీనిని బట్టి మన దేశంలో పేదరికం తగ్గలేదని స్పష్టంగా చెప్పవచ్చు. వాస్తవానికి అది మరింత పెరిగింది. కాని యుఎన్‌డిపి లెక్కలు దానికి భిన్నంగా చెప్తున్నాయి.

యుఎన్‌డిపి పెట్టుకున్న కొలబద్దలను ఇక్కడ మనం విమర్శించడం ప్రధానాంశం కాదు. ఆ కొలబద్దల ఆధారంగా పేదరికం పెరిగిందా లేక తగ్గిందా అన్న నిర్ధారణకు రావడాన్ని మనం విమర్శిస్తున్నాం. దేశంలో పేదరికంపై జరుగుతున్న చర్చ కాస్తా యుఎన్‌డిపి గణాంకాలతో పూర్తిగా దారి తప్పింది. మన దేశం పెట్టుకున్న కొలబద్దలకు, యుఎన్‌డిపి కొలబద్దలకు మధ్య తేడాను గమనించకపోతే చర్చను మళ్ళీ గాడిలో పెట్టడం సాధ్యం కాదు. మొత్తం 121 దేశాలకుగాను ప్రపంచ ఆకలి సూచికలో 107 వస్థానానికి దిగజారిన మన దేశంలో మరోవైపు కోట్లాదిమంది ప్రజలు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారని చెప్పుకుంటే దానిని ఏ విధంగా ప్రజలు విశ్వసిస్తారు?

(స్వేచ్ఛానుసరణ)

ఐక్యరాజ్యసమితికి చెందిన యుఎన్‌డిపి ప్రకారం 2005 నుండి 2019 మధ్య కాలంలో భారతదేశంలో 41 కోట్ల 50 లక్షల మంది పేదరికపు స్థాయిని అధిగమించారు. కరోనా అనంతర కాలపు పరిస్థితి గురించిన అంచనాలను యుఎన్‌డిపి చెప్పలేదు. కాని అంతకు ముందరి కాలానికి సంబంధించి యుఎన్‌డిపి చెప్పినది విపరీతంగా ప్రచారం అయ్యింది. గొప్పలు చెప్పుకోడానికి అది దారి తీసింది. కాని, ఇక్కడ గమనించని వాస్తవం ఏమంటే యుఎన్‌డిపి పేదరికానికి సంబంధించి అంచనాలు వేసే పద్ధతి, అది తీసుకున్న కొలబద్దలు వేరు, మన దేశంలో పేదరికాన్ని అధ్యయనం చేయడానికి తీసుకునే కొలబద్దలు వేరు. యుఎన్‌డిపి అంచనాలు సైద్ధాంతికంగా సమర్థించుకోగలిగినవి కావు. ఆ అంచనాలకు రావడానికి అది ఉపయోగించిన గణాంకాలు కూడా సరైనవి కావు.

మనం ఇంతవరకూ గ్రామీణ పేదరికం గురించి చర్చించాం. కరోనా మహమ్మారి విరుచుకు పడకముందు 2019-20లో మన దేశంలో నిరుద్యోగం అప్పటికి 45 ఏళ్ళకు పూర్వం ఏనాడూ లేనంత ఎక్కువ స్థాయికి చేరుకుంది. దీనిని బట్టి మన దేశంలో పేదరికం తగ్గలేదని స్పష్టంగా చెప్పవచ్చు. వాస్తవానికి అది మరింత పెరిగింది. కాని యుఎన్‌డిపి లెక్కలు దానికి భిన్నంగా చెప్తున్నాయి.

ఉద్యమం

విశాఖ స్టీల్ 900 రోజుల పోరాటం - విలువైన పాఠాలు

కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూరు శాతం అమ్మాలని 27-01-21న నిర్ణయించింది. ఆనాడు గుర్తింపులో వున్న సిఐటియు యూనియన్ అన్ని కార్మిక సంఘాలు, కాంట్రాక్టు కార్మిక సంఘాలు, ఆఫీసర్స్ అసోసియేషన్‌ను కలుపుకొని 'విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ'ని ఏర్పాటు చేసింది. పోరాట కమిటీ ఆధ్వర్యంలో 900 రోజుల నిరంతర పోరాట ఫలితంగానే నేటికీ ఒక్క శాతం వాటాలు అయినా అమ్మకుండా అడ్డుకోగలిగాం. ఒకసారి రెండు రోజుల సమ్మె, రెండుసార్లు ఒకరోజు సమ్మెలు, రెండుసార్లు రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించి శాంతియుతంగా 900 రోజుల పోరాటాన్ని విజయవంతం చేశాం. ఐక్య పోరాటం ద్వారానే విశాఖ స్టీల్‌ను అమ్మకుండా అడ్డుకోగలమని రుజువు చేశాం.

పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతు కూడగట్టాం. బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీల సభ నిర్వహించాం. జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులను రప్పించి కార్మికులను చైతన్యపరిచాం. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో చారిత్రాత్మక పోరాటం జరుపుతున్న 'సంయుక్త కిసాన్ మోర్చా' ముఖ్య నాయకులతో విశాఖ బీచ్‌లో 'కార్మిక-కర్షక శంఖారావం' నిర్వహించాం. ప్రతి సభలోను 20 వేల మందికి తక్కువ కాకుండా కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు. పది వేల మందితో 10 కి.మీల మానవహారం, స్టీల్‌ప్లాంట్ ఎడ్మిన్ల ముట్టడులు, విద్యార్థుల 5 కి.మీ వాకింగ్, మహిళల దీక్షలు, ర్యాలీలు వంటివి జరిపారు. ఢిల్లీలో జరిగిన రెండు రోజుల ధర్నాలో దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు పాల్గొని విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతు పలకడం విశేషం. స్థానిక పోరాటాలు ఇంకా అనేకం జరిగాయి. అన్నింటిని మించి 900 రోజులు విశాఖ స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద, విశాఖ నగరం నడిబొడ్డున గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్షలు...కోవిడ్ కాలమైనా, ఎండైనా, వానైనా జరపడం ఒక చారిత్రాత్మక విశేషం. అందుకే 30.7.23న వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్మిక-కర్షక రాష్ట్ర సదస్సులో జాతీయ నాయకులు హన్నన్ మొల్లా, మేధా పాట్కర్, వెంకట్ సహా జాతీయ రైతు నాయకులంతా విశాఖ స్టీల్ పోరాటాన్ని కొనియాడారు.



సిహెచ్.నర్సింగరావు

రాష్ట్రంలోని అధికార వై.ఎస్.ఆర్ కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు 25 మంది పార్లమెంట్ సభ్యులున్నారు. ఇద్దరూ కలిసి విశాఖ స్టీల్‌కు స్వంత గనులు ఎందుకు ఇవ్వరూ అని ఒక్కరోజైనా పార్లమెంట్‌ను స్థంభింపచేశారా? అదే చేసి వుంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ అమ్మకాన్ని ఎప్పుడో ఆపి వుండేది. జనసేన పార్టీ రెండుసార్లు భారీ సభలు పెట్టింది. కానీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది లేదు. పోరాట కమిటీ నిర్ణయించిన కార్యక్రమాలకు రాజకీయ పార్టీల మద్దతు కోరాం. సిపియం, సిపిఐ, వామపక్షాలు మాత్రం ఆది నుంచి ప్రైవేటీకరణకు వ్యతిరేకం. రాష్ట్ర ప్రజల్లో స్టీల్‌ప్లాంట్ పోరాటానికి అనుకూలంగా బలమైన సెంటిమెంట్ వుంది. రాష్ట్ర ప్రజల్లో తమ పార్టీపై వ్యతిరేకత రాకుండా వుండడానికి అనేక పార్టీలవారు ఇక్కడ నటిస్తున్నారని కార్మికులు భావిస్తున్నారు. అందుకే వారిపై ఆధారపడకుండా అకుంఠిత దీక్షతో సమరశీల పోరాటం కొనసాగించాలని పోరాట కమిటీ నిర్ణయించింది.

విశాఖ స్టీల్‌ప్లాంట్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం. 32 మంది త్యాగధనుల బలిదాన ఫలితం. దేశంలోనే పోరాటం ద్వారా సాధించుకున్న ఏకైక భారీ పరిశ్రమ. ఆనాడు 52 మంది ఎమ్మెల్యేలు కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ కలిసి విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన మహత్తర పోరాటం ఇది. కమ్యూనిస్టుల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు, నందికొండ నాగార్జునసాగర్ కోసం జరిపిన భారీ పోరాటాలతోనే నేడు రాష్ట్రంలో భారీ పరిశ్రమ, భారీ సాగునీటి ప్రాజెక్టులు సాధించుకోగలిగాం. కానీ, నేడు ఎ.పి లో ఉన్న భారీ పరిశ్రమను విదేశీ 'పోస్కో' కంపెనీకి చౌకగా కట్టబెట్టాలనే కేంద్ర బిజెపి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ పోరాటం సాగుతున్నది. దేశంలోని 'భారీ పరిశ్రమలన్నీ అమ్మేస్తాం. లేకపోతే మూసేస్తాం' అని ప్రధానమంత్రి మోడీ బరితెగించి ప్రకటించారు. దేశ సంపదను విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడిదారులకు అమ్మే హక్కు మోడీకి ఎవరిచ్చారు? రైతులు త్యాగాలతో భూములిచ్చారు. గత 75 సంవత్సరాలలో కార్మికుల కష్టార్జితంతో భారీ పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి విద్యుత్‌గాని, రసాయనిక ఎరువులుగాని, పురుగు మందులుగాని లేవు. సోషలిస్టు దేశాల సహాయంతో నాటి ప్రభుత్వం అభివృద్ధి చేసింది. భారీ పరిశ్రమలను ఆధునిక దేవాలయాలుగా నెహ్రూ కొనియాడారు.

కేంద్ర ప్రభుత్వం కావాలని విశాఖ స్టీల్ ఉత్పత్తి 40 శాతం తగ్గించింది. 2020-21 సంవత్సరంలో విశాఖ స్టీల్‌కు రూ.948 కోట్లు లాభాలొచ్చాయి. ముడిసరుకులకు డబ్బులు ఉంచకుండా లాభాలన్నీ అప్పులకు చెల్లించారు. ఉత్పత్తి తగ్గించడానికి ఇదొక నాటకం. ఉత్పత్తి తగ్గించడం వల్ల 2022-23 విశాఖ స్టీల్‌కు రూ.1,000 కోట్ల విలువైన కోకింగ్ కోల్‌ను గంగవరం పోర్టులో మూడు రోజులుంచారు. విశాఖ స్టీల్‌ను బలహీనం చేయాలని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. 1980 లోనే విశాఖ స్టీల్‌ప్లాంట్ స్వంత పోర్టు కోసం గంగవరం, దిబ్బపాలెం గ్రామాల వారి భూములను రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. కానీ, టిడిపి, వైఎస్ఆర్ ప్రభుత్వాలు రెండూ ఆ భూములను ప్రైవేట్‌కు అప్పగించారు. డివియస్ రాజు మెడపై కత్తిపెట్టి గంగవరం పోర్టును అదానీ లాక్కొన్నాడు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 10.5 శాతం జగన్‌మోహన్ రెడ్డి హారతి పళ్లెంలో పెట్టి అదానీకి అప్పగించారు. విశాఖ స్టీల్‌ను కబ్జా చేయడం కోసమే గంగవరం పోర్టును అదానీ లాక్కొన్నాడని ఇప్పుడు ఎవరికైనా అర్థం అవుతుంది. 'క్విట్ మోడీ, క్విట్ అదానీ' మన నినాదం.

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 16 వేల మంది పేద రైతులు 20 వేల ఎకరాల భూములిచ్చారు. వీరు నిజమైన త్యాగధనులు. విశాఖ స్టీల్ వచ్చి 35 సంవత్సరాలైనా నేటికీ సగం కుటుంబాలవారికి ఉద్యోగాలే రాలేదు. అదానీకి విశాఖ స్టీల్‌ను కట్టబెడితే నేడు వున్న ఉద్యోగాలు కూడా ఊడిపోతాయి. అతి ఆధునీకరణ, రోబోట్లను ఉత్పత్తిలో ఉపయోగిస్తారు. మనుషులు లేకుండా సెన్సార్లలో వాహనాలు నడుపుతారు. అందుకే ప్రైవేట్ అంటే ప్రమాదం. ప్రైవేట్ వారు ఎవరైనా లాభాల కోసమే కంపెనీలు నడుపుతారు. ప్రభుత్వ రంగంలాగా వీరికి ప్రజల పట్ల బాధ్యత ఉండదు. రిజర్వేషన్లు వుండవు. బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ప్రభుత్వ రంగాన్ని అమ్మడం మా విధానం అంటూనే 'విశాఖ స్టీల్ ఎక్కడికీ పోదు' అని వాదిస్తున్నారు. అమ్మితే విదేశీ కంపెనీ చేతిలోకి వెళ్తుందని తెలియదా? విదేశీ కంపెనీలకు అమ్మడమేనా బిజెపి, ఆర్.ఎస్.ఎస్ దేశభక్తి? అందుకే 'ప్రైవేట్‌కు విశాఖ స్టీల్‌ను అమ్మం' అని ప్రకటించే వరకూ ఈ పోరాటం కొనసాగుతుంది.

మోడీ అధికారంలోకి రాకుంటేనే విశాఖ స్టీల్‌ను కాపాడుకోగలం. అదానీని గంగవరం పోర్టు నుంచి గెంటివేస్తేనే విశాఖ స్టీల్ పబ్లిక్ సెక్టారుగా వుంటుంది. ఖాళీగా వున్న 5 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. విశాఖ స్టీల్‌కు స్వంత గనులు ఇవ్వాలి. విశాఖ స్టీల్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలి.

(వ్యాసకర్త : సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు)

అదానీకి విశాఖ స్టీల్‌ను కట్టబెడితే నేడు వున్న ఉద్యోగాలు కూడా ఊడిపోతాయి. అతి ఆధునీకరణ, రోబోట్లను ఉత్పత్తిలో ఉపయోగిస్తారు. మనుషులు లేకుండా సెన్సార్లలో వాహనాలు నడుపుతారు. అందుకే ప్రైవేట్ అంటే ప్రమాదం. ప్రైవేట్ వారు ఎవరైనా లాభాల కోసమే కంపెనీలు నడుపుతారు. ప్రభుత్వ రంగంలాగా వీరికి ప్రజల పట్ల బాధ్యత ఉండదు. రిజర్వేషన్లు వుండవు. బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ప్రభుత్వ రంగాన్ని అమ్మడం మా విధానం అంటూనే 'విశాఖ స్టీల్ ఎక్కడికీ పోదు' అని వాదిస్తున్నారు. అమ్మితే విదేశీ కంపెనీ చేతిలోకి వెళ్తుందని తెలియదా? విదేశీ కంపెనీలకు అమ్మడమేనా బిజెపి, ఆర్.ఎస్.ఎస్ దేశభక్తి? అందుకే 'ప్రైవేట్‌కు విశాఖ స్టీల్‌ను అమ్మం' అని ప్రకటించే వరకూ ఈ పోరాటం కొనసాగుతుంది.

జనవాక్కం

42 వసంతాల ప్రజాశక్తికి జేజేలు

1981 ఆగస్టు 1వ తేదీ నుంచి... తెలుగుజాతి శ్రామిక జనావళికి ఉదయభానుని కిరణాల వలె ప్రకాశిస్తూ ఆత్మబంధువులా ఇంటింటికి వచ్చి వారి కష్టసుఖాలను తెలుసుకునే ప్రజాశక్తికి అభినందనలు. బూర్జువా ప్రచార ఆర్భాటాల పత్రికా ప్రకటనలకు సవాలుగా, దీన జనావళి స్థితిగతుల గురించి పాలక వర్గాలకు హెచ్చరికగా, సామాన్య, మధ్య తరగతి శ్రమజీవుల ఆర్థిక సామాజిక బాధల బతుకులను ప్రశ్నిస్తూ పాలక వర్గాల దోపిడి, నియంతృత్వాన్ని సవాలు చేస్తూ, అమాయక ప్రజలకు దేవుడి పేరుతో కర్మ సిద్ధాంతాన్ని నూరిపోస్తున్న దగాకోరు పాలనకు గుండెల్లో బల్లెంగా ప్రజాశక్తి నిర్భయంగా తన వంతు పాత్ర నిర్వహిస్తున్నది. అవిశ్రాంతంగా పని చేస్తున్న సిబ్బందికి, సంపాదక వర్గానికి అభినందనలు.

- అల్లూరి మన్మోహిని

క్షుద్రవిద్యలు లేవు

కర్నూలు జిల్లా ఆలూరు నియోజక వర్గం మేదేహల్ అనే గ్రామంలో చేతబడులు, క్షుద్ర పూజలు అంటూ గ్రామస్తులు భయపడి గ్రామం వదలి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. కొంతమంది తమ బతుకు దెరువు కోసం... చేతబడి, బాణామతి పేరుతో అమాయక ప్రజలను భయపెడుతున్నారు. చేతబడులు అనేవి వుంటే హేతువాదుల మీద ప్రయోగం చేసుకోవచ్చు. మీకు కావలసిన మా వెంట్రుకలు, గోళ్ళు, మా బట్టల ముక్కలు ఇస్తాము. మంత్రాల ద్వారా మాకు ఏదైనా చెయ్యవచ్చు. ఇదే ఛాలెంజ్. క్షుద్రవిద్యలు లేవు. భయపడవద్దని ఆ గ్రామ ప్రజలకు హేతువాద సంఘం తరపున విజ్ఞప్తి.

- నార్నె వెంకట సుబ్బయ్య,
ఎ.పి హేతువాద సంఘం అధ్యక్షుడు.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

నానుతున్న లంకలు

• బిక్కుబిక్కుమంటూ జీవనం • గోదావరికి కొనసాగుతున్న వరద

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో నాలుగు రోజులుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని లంకలు వరద నీటిలో నానుతున్నాయి. ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజీ నుంచి 18 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వదలడంతో వైనతేయ, వశిష్ఠ, వృద్ధ గౌతమి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కోనసీమ జిల్లాలో తొమ్మిది మండలాల్లోని 30 గ్రామాలపై వరద ప్రభావం తీవ్రంగా పడింది. 24 ఆవాసాల్లోని 749 కుటుంబాలకు చెందిన 1,321 మంది వరద ప్రభావానికి నిరాశ్రయులయ్యారు. జిల్లా వ్యాప్తంగా 3,592 ఎకరాల్లో వరి పంట, 135 ఎకరాల్లో వరి నారుమళ్లు, 945 ఎకరాల్లో ఉద్యాన పంటలు నీట మునిగాయి. ఆయా లంక గ్రామాల్లో నివసించే వేలాది కుటుంబాలు ప్రతి రోజూ పట్టణ కేంద్రాల్లో కూలి పనులు, వివిధ వృత్తులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామాల నుంచి బయటకు వెళ్లే పరిస్థితులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెనలు నిర్మించడం ద్వారా కొంత ఊరట లభించే అవకాశాలు ఉన్నాయి. దశాబ్దాల కాలంగా వీటి నిర్మాణ హామీ కాగితాలకే పరిమితమైంది. దీంతో, ఏటా ముంపు తప్పటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జలదిగ్బంధంలో లంక గ్రామాలు

పి.గన్నవరం మండలంలో బూరుగులంక, అరిగెలవారి పాలెం, గంటి పెదపూడి లంక, కనకాయలంక, జొన్నలంక, కె.ఏనుగుపల్లి, ఏనుగుపల్లి లంక, కండాలపాలెం, నాగుల్లంక, శివాయలంక, కాట్రగడ్డ, కె.ముంజవరం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. మామిడికుదురు మండలం అప్పనపల్లి, పెదపట్నం, పెదపట్నం లంక, దొడ్డవరం, పాశర్లపూడి, పాశర్లపూడి బాడవ గ్రామాలు, అప్పనపల్లి కాజ్‌వేపైకి వరద పోటెత్తింది. దీంతో, అప్పనపల్లిలో బాలబాలాజీ దేవాలయంలో దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేశారు. అయినవిల్లి మండలం ముక్తేశ్వరం, ఎదురుబిడెం కాజ్‌వే పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం పుష్కరాల రేవు వద్ద ముంపులో మత్స్యకార గృహాలు

కాజ్‌వే ఎత్తుగా ఉంటే అవస్థలు ఉండవు

మూడు లంక గ్రామాలకు ఆర్ అండ్ బి రహదారిలో పాశర్లపూడిలో కరకట్ట దిగువ కాజ్‌వే ఎత్తు చేస్తే వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం ఉండదు. 600 మీటర్ల మేర కాజ్‌వే వద్ద ఐదడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. మెటీరియల్‌ను సైతం గతేడాది తరలించారు. పనులు మాత్రం నేటికీ ప్రారంభించలేదు. ఎత్తు పెంచితే 3వ ప్రమాద హెచ్చరిక స్థాయి వరద వచ్చినా రాకపోకలకు వెసులుబాటు ఉంటుంది.

- కంకిపాటి హేమంతరావు, అప్పనపల్లి బాడవ

ఉపాధి కరువు

ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి వరద నీరు వస్తే లంక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. రాకపోకలు నిలిచిపోతుండడంతో ఉపాధికి దూరమవుతున్నాం. ఏటా ఇదే పరిస్థితి. వరద ఉంటే ఆ రోజు పస్తులే అన్నట్లుగా మా పరిస్థితి తయారైంది.

- బద్దే సతీష్, పెదపట్నంలంక గ్రామం

శిథిలావస్థలో స్లూయిజ్‌లు

కరకట్ట ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడిన సమయంలో మురుగు నీటిని నదిలో మళ్లించేందుకు బ్రిటిష్ వారి హయాంలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు నిర్మించారు. నేటికీ వీటినే వాడుతున్నారు. ప్రస్తుతం ఇవి శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల సమయంలో లీకుల ద్వారా వరద పోటెత్తి పంటలకు నష్టం వాటిల్లుతోంది.కాలనీలను ముంచెత్తుతోంది. ఈ దృష్ట్యా స్లూయిజ్‌లను పటిష్ఠ పర్చాలి.

- కోలా వెంకటరాజు, మత్స్యకారుడు, వాకలగరువు అంబాజీపేట మండలం

నదీ గర్భంలో కలిసిపోతున్నాయి

వాకలగరువులో కరకట్ట దిగువన ఫిషర్మెన్ పేటలో సుమారు వంద కుటుంబాలకుపైగా జీవిస్తున్నాం. ఏటా వరదల సమయంలో ఒడ్డు కోతకు పలు ఇళ్లునదీ గర్భంలో కలిసిపోతున్నాయి. రివిట్మెంట్, గ్రోయిన్లు నిర్మించాలని ఏళ్ల తరబడి వేడుకుంటున్నా పట్టించుకొనే నాథుడు లేడు. పది రోజులుగా వేటలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం.

- అంకాని రామకృష్ణ, మత్స్యకారుడు, వాకలగరువు అంబాజీపేట మండలం

ఇసుక తవ్వకాలతో పెరిగిన ముప్పు

మా గ్రామంలో 500 కుటుంబాలు ఉన్నాయి. గ్రామం చుట్టూ నీరు చేరడంతో పడవపైనే రాకపోకలు సాగిస్తున్నాం. మరో అడుగు నీటిమట్టం పెరిగిందంటే గ్రామం మునిగిపోకతప్పదు. గట్టుకు చెంతనే ఇసుకను ఇష్టానుసారంగా తవ్వేయడంతో కాలిబాట కనుమరుగైంది. దీంతో, నడుంలోతు నీళ్లలో నడిచి వెళ్లి ఆ గట్టున నావ ఎక్కాల్సి వస్తోంది. గ్రామస్తులందరమూ చందాలు వేసుకుని బోటు కొనుగోలు చేసి రాకపోకలు సాగిస్తున్నాం.

- టి.భూలక్ష్మి, అనగార్లంక, భీమవరం జిల్లా

సైకిల్‌యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ అశోక్ తదితరులు

విద్యారంగ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థి సంగ్రామ సైకిల్‌యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తవలస

జిల్లాలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యారంగ అభివృద్ధికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన 'విద్యార్థి సంగ్రామ సైకిల్‌యాత్ర'ను సోమవారం విజయనగరం జిల్లా కొత్తవలసలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ విజయనగరం విద్యారంగం సమస్యలకు నిలయంగా మారిందని, వీటి పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర చేయడం రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి నాంది అని అన్నారు. ఒక పక్క బడులు మూసివేస్తూ ప్రభుత్వ విద్యను పేదలకు దూరం చేస్తున్నారని, సంక్షేమ హాస్టళ్లలో పూర్తిగా విద్యార్థులకు మౌలిక సదుపాయలు లేక, మెస్ ఛార్జీలు పెరగక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కెజిబివిల్లో ఇప్పటికీ సరిగ్గా టీచర్లు లేరని, తక్షణమే టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ అశోక్ మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ తమ సొంత జిల్లాలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. జిఒ 77 తీసుకొచ్చి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేశారన్నారు. గిరిజన యూనివర్సిటీకి నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి చెయ్యాలని కోరారు. లేని పక్షంలో 2024 ఎన్నికలలో విద్యార్థుల సత్తా చూపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ వెంకటేష్, పి రామ్మోహన్ రావు, నాయకులు డి రాము, హర్ష తదితరులు పాల్గొన్నారు. సైకిల్‌యాత్రకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు మద్దతు తెలిపారు. సైకిల్‌యాత్రలో స్థానిక కెజిబివిని ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ధర్నాలో పాల్గొన్న పెన్షనర్లు

బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కడప బిఎస్ఎన్ఎల్ జిఎం కార్యాలయం ఎదుట బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లు సోమవారం నిరసన తెలిపారు. పెన్షన్ రివిజన్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎఐబిడిపిఎ, ఎస్ఎన్‌పిడబ్ల్యుఎ జిల్లా కార్యదర్శులు కళ్యా సుధాకర్, ఒ. రెడ్డప్ప మాట్లాడారు. పెన్షన్ సవరణ చేయాలని, 1-1-2017 నుంచి 15శాతం ఫిట్‌మెంట్‌తో పెన్షన్ సవరణ చేయాలని, అందుకు సంబంధించిన ఫైల్‌ను టెలికం సెక్రటరీ నుంచి వెంటనే సంబంధిత మంత్రికి పంపాలని డిమాండ్ చేశారు.. సమస్యల పరిష్కారం కోసం వచ్చే 21 నుంచి 25 వరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు సుబ్బారెడ్డి, కొండన్న, ఈశ్వరయ్య, బాష, దస్తగిరి, పెన్షనర్లు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఘాతుకం

- స్నేహితుడి మృతదేహాన్ని ఇంట్లో పూడ్చిన వైనం
- నెలరోజుల తర్వాత వెలుగులోకి

సతీష్ (ఫైల్)

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కడప జిల్లా ప్రొద్దుటూరులో దారుణం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులతో గొడవపడి తన స్నేహితుడి ఇంటికి వెళ్లిన వ్యక్తి శవంగా మారాడు. మృతదేహాన్ని ఇంట్లోనే పూడ్చిపెట్టి...నెల రోజులుగా సహజీవనం చేశాడు మృతుని స్నేహితుడు. పోలీసుల వివరాల మేరకు.. ప్రొద్దుటూరులోని బొల్లవరంలో నివాసం ఉంటున్న సతీష్ కుమార్ (40) గత నెల 19న కుటుంబ సభ్యులతో గొడవపడి పట్టణంలోని ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో ఉంటున్న తన స్నేహితుడు కిషోర్ ఇంటికి వెళ్లాడు. కిషోర్ తల్లి నెల రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. దీంతో ఇద్దరూ కలిసి ఇంట్లోని ఉండేవారు. సోమవారం ఉదయం కిషోర్ తల్లి హైదరాబాద్ నుంచి తిరిగి ఇంటికి వచ్చారు. ఇంట్లో దుర్వాసన వస్తుండడంతో కుమారుడిని నిలదీసింది. తాను సతీష్‌కుమార్ మద్యం సేవించి పడుకున్నామని...నిద్రలో సతీష్ చనిపోవడంతో మృతదేహాన్ని ఇంట్లోనే పూడ్చిపెట్టానని తన తల్లికి కిషోర్ చెప్పాడు. ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహానికి ప్రభుత్వ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. కిషోర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సతీష్‌ను కిషోర్ హత్య చేశాడా? లేదా మరేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు చిన్నారులకు విషమిచ్చిన తల్లి

- ఓ చిన్నారి మృతి
- చికిత్స పొందుతున్న తల్లి, మరో చిన్నారి

ప్రజాశక్తి-టంగుటూరు (ప్రకాశం జిల్లా)

భర్త వేధింపులు తాళలేక ఇద్దరు పిల్లలకు ఎలుకల మందు తినిపించి.. ఆపై తల్లి కూడా ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ప్రకాశం జిల్లాలో సోమవారం చోటు చేసుకుంది. ఓ చిన్నారి మృతి చెందగా..మరో చిన్నారి, తల్లి చికిత్స పొందుతున్నారు. గ్రామస్తులు, పోలీసుల సమాచారం మేరకు... టంగుటూరు మండలం కందులూరు గ్రామానికి చెందిన దంపతులు అంబటిఅనిల్, అనూషకు ఇద్దరు సంతానం ఉన్నారు. చెడు వ్యసనాలకు బానిసైన అనిల్ తన భార్యను నిత్యం వేధించేవాడు .భర్త వేధింపులు తాళలేక తన ఇద్దరు పిల్లలకు ఎలుకల మంది తినిపించి, ఆపై తాను తిన్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన వారిని స్థానికులు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఓ చిన్నారి మృతి చెందింది. మరో చిన్నారి, అనూష గుంటూరులో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్ఐసి ఎంఎఫ్ చేతికి ఐడిబిఐ ఎంఎఫ్

• పూర్తయిన స్వాధీన ప్రక్రియా • పలు పథకాల విలీనం

హైదరాబాద్ : ఐడిబిఐ మ్యూచువల్ ఫండ్ సంస్థను దిగ్గజ ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ స్వాధీనం చేసుకుంది. దీనికి సంబంధించిన విలీన ప్రక్రియ జులై 29న పూర్తయ్యిందని ఎల్ఐసి ఎంఎఫ్ సోమవారం వెల్లడించింది. దీంతో మ్యూచువల్ ఫండ్ పథకాలను మరింత విస్తరించడానికి వీలు దక్కిందని తెలిపింది. వద్ధి చెందుతున్న అసెట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమలో అవకాశాలను ఒడిసిపట్టడంలో రెండు సంస్థల సమ్మిళిత బలం ఎల్ఐసి ఎంఎఫ్‌కి సహాయపడతాయని తెలిపింది. అదే విధంగా పెట్టుబడిదారులు, పంపిణీ భాగస్వాముల విలువను పెంచనున్నాయని పేర్కొంది. 2023 జూన్ 30 నాటికి ఎల్ఐసి ఎంఎఫ్ ఎయుఎం రూ.18,400 కోట్లు, ఐడిబిఐ ఎంఎఫ్ ఎయుఎం రూ.3,650 కోట్లుగా ఉంది. విలీనం పూర్తయిన తర్వాత ఐడిబిఐ ఎంఎఫ్‌లోని 20 పథకాల్లోని 10 ప్లాన్లు ఎల్ఐసి ఎంఎఫ్‌ల్లోని ఫీచర్లతోనే ఉన్నాయని వాటిని విలీనం చేయనున్నారు. మరో 10 పాలసీలను ఎల్ఐసి ఎంఎఫ్ కొనసాగించనుంది. ఇకపై మొత్తం ఎల్ఐసిఎంఎఫ్‌లో 38 స్కీములు అందుబాటులో ఉండనున్నాయని ఆ సంస్థ వెల్లడించింది. "భారతదేశంలోని కీలక మార్కెట్‌లలో పెట్టుబడి అవసరాలను తీర్చడానికి విభిన్నమైన మ్యూచువల్ ఫండ్ హౌస్‌గా సేవలందించేలా మా సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కృషి చేస్తున్న క్రమంలో ఇది మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్, గోల్డ్ ఫండ్, పాసివ్ ఫండ్ సెగ్మెంట్‌లు మొదలైన వాటిలో మా స్కీమ్ ఆఫర్‌లను విస్తృతం చేయాలనే మా లక్ష్యాన్ని ఈ విలీనం తీర్చనుంది. ఈ విలీనం విస్తృత శ్రేణీ మార్కెట్‌లో చేరుకునేందుకు తోడ్పడనున్నాయి. అభివృద్ధి చెందుతున్న అసెట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమలో మరిన్ని అవకాశాలను ఒడిసి పట్టడంలో, పెట్టుబడిదారులు, పంపిణీ భాగస్వాముల కోసం విలువను పెంచడంలో మా సంయుక్త బలం మాకు సహాయపడుతుంది." అని ఎల్ఐసి ఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ టి ఎస్ రామకృష్ణన్ అన్నారు.

కేంద్రానికి ఐడిబిఐ బ్యాంక్ భారీ డివిడెండ్

న్యూఢిల్లీ : ఎల్ఐసి, ప్రభుత్వ రంగంలోని ఐడిబిఐ బ్యాంక్ కేంద్రానికి భారీ డివిడెండ్‌ను ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)కు గాను రూ.488.98 కోట్ల విలువ చేసే చెక్కును ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆ బ్యాంక్ ఎండి, సిఇఒ రాకేష్ శర్మ ఇతర ఉన్నతాధికారులు అందజేశారు.

16 నుండి 19వ తేదీ వరకు టిటిడిలో వస్త్రాల ఈ - వేలం

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో:

తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను ఆగస్టు 16 నుండి 19వ తేదీ వరకు ఈ- వేలం వేయనున్నట్లు సోమవారం టిటిడి అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో కొత్తవి, ఉపయోగించిన, పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు 194 లాట్లు ఉన్నాయి. ఇందులో పాలిస్టర్, కాటన్ పంచలు, క్లాత్ బిట్స్, హుండీ గల్లేబులు, పవిత్రాలు, బ్లౌజ్‌పీస్‌లు, ఉత్తరీయాలు, టర్కీ టవళ్లు, లుంగీలు, శాలువలు, బెడ్‌షీట్లు, దిండుకవర్లు, పంజాబి డ్రెస్ మెటీరియల్స్, జంకాళం కార్పెట్లు, దుప్పట్లు, కర్టన్లు, గర్భగృహ కురాళాలు, బంగారువాకిలి పరదాలు, కాకి పరదాలు ఉన్నాయని తెలిపారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో గాని, టిటిడి వెబ్‌సైట్ సంప్రదించాలని సూచించారు.

పంచాయతీ నిధులు వాడుకోవడం తగదు

- రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన నాలుగేళ్ల పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి ఇవ్వకపోగా కేంద్రం నుంచి వచ్చిన ఆర్థిక నిధులు రూ.8,066 కోట్లను ఇతర పథకాలకు దారి మళ్లించారని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ విమర్శించారు. సమస్యల పరిష్కారానికి ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ఉమ్మడి జిల్లాల సర్పంచులు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్నాకు టిడిపి, కాంగ్రెస్. బిజెపి, జనసేన. సిపిఐ, లోక్‌సత్తా పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఇంటి పన్ను, నీటి పన్ను ద్వారా పంచాయతీలకు వచ్చే నిధులను విద్యుత్ బిల్లుల బకాయిల సాకుతో ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. పక్కదారి మళ్లించిన నిధులు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. పంచాయతీల అభివృద్ధికి గత ప్రభుత్వం కావాల్సినన్ని నిధులు విడుదల చేసిందని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వ తీరుపై 2న కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లాల సర్పంచులు, జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు, అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

- హింసపై అధ్యయన కమిషన్ ఏర్పాటు చేయాలి
- కొనసాగిన ఐద్వా పోరుయాత్ర

తిరుపతిలో జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతున్న సావిత్రమ్మ

ప్రజాశక్తి - అనకాపల్లి జిల్లా విలేకరులు

మహిళా రక్షణ చట్టాలను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. మహిళలపై హింస నివారణకు నిపుణులతో అధ్యయన కమిషన్ ఏర్పాటు చేయాలని, మద్యం, మత్తు పదార్థాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. సత్యసాయి జిల్లా హిందూపురంలో ప్రారంభమైన 'మహిళా పోరుయాత్ర' తిరుపతికి, విశాఖలో ప్రారంభమైన యాత్ర అనకాపల్లి జిల్లాలోకి ప్రవేశించింది. అనకాపల్లి జిల్లాలోని సబ్బవరం, అనకాపల్లి, మునగపాక, అచ్యుతాపురం, నక్కపల్లి మండలాల్లో నిర్వహించిన సభల్లో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి మాట్లాడారు. మహిళల రక్షణ అంశానికి సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారణ జరిపి, నిందితులకు కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. పోర్న్ వెబ్ సైట్లను నిషేధించాలని కోరారు. హింస, అశ్లీలత, అసమానతలను ప్రేరేపించే చలనచిత్రాలు, టీవీ సీరియల్స్, ఇంటర్నెట్ కార్యక్రమాలను నియంత్రించాలని, కాలేజీల్లో, పని ప్రదేశాల్లో వేధింపుల నిరోధక అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేయి చేయి కలిపి.. హింసలేని సమాజం కోసం కృషి చేయాలని కోరారు. యాత్ర సందర్భంగా ప్రదర్శించిన కళా రూపాలు చైతన్యం రేకెత్తించాయి.

తిరుపతిలోని స్థానిక బాలాజీ కాలనీలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రేణిగుంట, శ్రీకాళహస్తి, నాయుడుపేటలో జరిగిన సభల్లో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, కోశాధికారి సావిత్రమ్మ మాట్లాడారు. మహిళలపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండు చేశారు. స్త్రీ సమానత్వం రావాలన్నా, మహిళలపై హింస తగ్గాలన్న మహిళలు ప్రతిఘటించక తప్పదన్నారు. ఎనిమిదిన విజయవాడ జింఖాన గ్రౌండ్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై అత్యాచారాలు, దాడులు, హింస రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టడం చేతకాకపోతే ప్రధాని గద్దె దిగిపోవాలని అన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం బాధ్యత

సచివాలయ హెల్త్ సెక్రటరీలకు!

- సంక్షేమ శాఖాధికారులకు మౌఖిక ఆదేశాలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించే బాధ్యతను ప్రభుత్వం గ్రామ సచివాలయాల హెల్త్ సెక్రటరీలకు అప్పగించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు మౌఖిక ఆదేశాలు అందినట్లు సమాచారం. ఇక నుండి హెల్త్ సెక్రటరీలు తమ సచివాలయాల పరిధిలో వైద్య, ఆరోగ్య పరమైన విధులతోపాటు అదనంగా ఆయా ప్రాంతాల్లోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఒకటి కంటే ఎక్కువ గూడేలు కలిపి ఒక సచివాలయంగా ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల 5 నుంచి 10 వరకు గూడేలు ఉన్నాయి. వాటి మధ్య దూరం కూడా ఎక్కువగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో సచివాలయం ఉన్న చోటికీ, గూడేలకు సుమారు 25 కిలోమీటర్ల వరకూ దూరం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సాధారణ విధులతోపాటు అదనంగా అంత దూరం వెళ్లి ఆశ్రమ పాఠశాలల విద్యార్థులను పర్యవేక్షించడం సాధ్యమయ్యే పరిస్థితి కాదని సచివాలయాల హెల్త్ సెక్రటరీలు చెబుతున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య అంశాల పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బంది ఉంటేనే ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలకు తప్ప మిగిలిన సాంఘిక సంక్షేమ గురుకులాలతోపాటు గిరిజన, బిసి గురుకులాల విద్యార్థుల ఆరోగ్య అంశాలను ఎప్పటి నుండో ప్రత్యేకంగా ఎఎన్ఎంల ద్వారా పర్యవేక్షణ జరుగుతోంది. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యాన్ని 2019 వరకు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లు (ఎంపిహెచ్‌డబ్ల్యు) కింద హెల్త్ వలంటీర్లు పర్యవేక్షించేవారు. రాష్ట్రంలో 371 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 3 నుంచి 10వ తరగతి వరకు 60 వేల మందికిపైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అన్ని పాఠశాలల్లో సుమారు 1170 మంది హెల్త్ వలంటీర్లు నెలకు రూ.10 వేల వేతనంతో విధులు నిర్వహించేవారు. ఎక్కువగా గిరిజన, ఆదిమ తెగలకు చెందిన వీరు సుమారు 14 ఏళ్ల నుంచి ఈ విధానంలో కొనసాగేవారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీరికి ఉద్వాసన పలికింది.

ఐదేళ్లలో 96వేల కంపెనీల మూత

న్యూఢిల్లీ : దేశంలో గడిచిన ఐదేళ్లలో దాదాపు లక్ష కంపెనీలు తమ కార్య కలాపాలను మూసివేసుకున్నాయి. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. 2018 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు 96,261 కంపెనీలు స్వచ్ఛందంగా నిష్క్రమించాయి. ఆర్థికంగా సరైన మద్ద తు లభించకపోవడం, వస్తు ఉత్పత్తులకు డిమాండ్ పడిపోవడం తదితర కారణాలు. కంపెనీల చట్టంలోని సెక్షన్ 248(2) ప్రకారం కంపెనీల స్వచ్ఛంద నిష్క్రమణ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (సిపిఎసిఇ)ని ఏర్పాటు చేసింది.

గెయిల్‌కు రూ.1,414 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ: దేశంలో దిగ్గజ గ్యాస్ సరఫరా సంస్థ గెయిల్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో రూ.1,412 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలోని రూ.2,915 కోట్ల లాభాలతో పోల్చితే.. 52 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. గడిచిన క్యూ1లో సంస్థ రెవెన్యూ రూ.32,227 కోట్లుగా చోటు చేసుకుంది. 2022 జూన్ త్రైమాసికంలో రూ.35,572 కోట్ల రెవెన్యూ ఆర్జించింది.

No.NH-11011/30/2015-LA

భారత ప్రభుత్వం

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ

ట్రాన్స్ పోర్ట్ భవన్, 1, పార్లమెంట్ స్ట్రీట్ , న్యూ ఢిల్లీ-110001

సత్యమేవ జయతే

BHARATMALA ROAD TO PROSPERITY

అనుబంధం-5 (i)

Rc.B(L.A)102/2022, **బహిరంగ ప్రకటన** తేది: 05.07.2023

భూమి యజమానులకు / అందులో ప్రయోజనం గల వ్యక్తు లకు జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ కోసం అవార్డ్ ప్రకటన

సెక్షన్3ఏ(1) కింద జారీ చేయబడిన ఎస్.ఓ.నెం.725 (ఇ), తేది.16-02-2022లో 16-02-2022 తేదీ 16-02-2022న గెజిట్ ఆఫ్ ఇండియా నెం.621లో జారీ చేయబడిన నోటిఫికేషన్‌పై అన్ని భూ యజమానులు/ఆసక్తి ఉన్న వ్యక్తులు ఆహ్వానించబడ్డారు. ఎన్‌హెచ్ చట్టం, 1956 బద్వేల్ నుండి నెల్లూరు (ఎన్‌హెచ్-67) వరకు నియంత్రిత జాతీయ రహదారి ప్రాంతం మీదుగా 4 లేన్ల రహదారి నిర్మాణం కోసం మరియు సెక్షన్ 3డి యొక్క సెక్షన్ 3డి కింద జారీ చేయబడిన గెజిట్ ఆఫ్ ఇండియా నెం.ఎస్.ఓ.నెం.5113 (ఇ) తేది:02-11-2022 నాడు గెజిట్ అఫ్ ఇండియా నోటిఫికేషన్‌లో ప్రచురించబడినది, జారీ చేయబడినది మరియు క్రింది వార్తాపత్రికలలో ప్రచురించబడినది.

క్ర. సం	ప్రకటన	ప్రకటన ప్రచురించబడిన వార్తా పత్రికల పేర్లు	ప్రకటన పత్రిక తేది
1.	సెక్షన్ -3ఎ	1. ది హిందూ (ఇంగ్లీష్ డైలీ) 2. ఆంధ్రజ్యోతి (తెలుగు దినపత్రిక)	09.03.2022 09.03.2022
2.	సెక్షన్ -3డి	ఇండియా గెజిట్ బేరింగ్ ఎస్.ఓ.నెం.5113 (ఇ)	02.11.2022
3.	సెక్షన్ -3జి	1. ప్రజాశక్తి (తెలుగు దినపత్రిక) 2. హన్స్ ఆఫ్ ఇండియా (ఇంగ్లీష్ డైలీ)	23.12.2022 23.12.2022

మండలం పేరు: మనుబోలు

1) గ్రామం పేరు : వడ్లపూడి

ఎన్‌హెచ్ చట్టంలోని సెక్షన్ 3జి, 1956 ప్రకారం ఆర్‌సి.బి (ఎల్.ఏ) 102/2022 ఆర్డర్‌లో **అవార్డు నెం. ఎన్‌హెచ్‌ఏఐ- 67/04/2023-2024 ప్రకారం కింద సంతకం చేసిన భూమికి సంబంధించి అవార్డును ప్రకటించినట్లు సమాచారం. 10-01-2023** ల్యాండ్ అక్వైరింగ్ ఏజెన్సీ (మోర్త్/ఎన్‌హెచ్‌ఏఐ/ఎన్‌హెచ్‌ఐడిసిఎల్) అవసరమైన మొత్తాన్ని **రూ.11,15,23,023/-(పదకొండు కోట్ల పతిహేను లక్షల ఇరవై మూడు వేల ఇరవై మూడు మాత్రమే)వందల తొంభై రెండు మాత్రమే)** పారవేసేందుకు ఉంచింది. కింద సంతకం చేశారు. ఎన్‌హెచ్ చట్టం, 1956లోని సెక్షన్ 3ఇ ప్రకారం సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి.

2) గ్రామం పేరు: గురువిందపూడి

ఎన్‌హెచ్ చట్టంలోని సెక్షన్ 3జి, 1956 ప్రకారం ఆర్‌సి.బి (ఎల్.ఏ) 102/2022 ఆర్డర్‌లో **అవార్డు నెం. ఎన్‌హెచ్‌ఏఐ- 67/02/2023-2024 ప్రకారం కింద సంతకం చేసిన భూమికి సంబంధించి అవార్డును ప్రకటించినట్లు సమాచారం. 10.01.2023** ల్యాండ్ అక్వైరింగ్ ఏజెన్సీ (మోర్త్/ఎన్‌హెచ్‌ఏఐ/ఎన్‌హెచ్‌ఐడిసిఎల్) అవసరమైన మొత్తంలో **రూ.94,97,654/- (రూ. తొంభై నాలుగు లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల యాభై నాలుగు మాత్రమే) ఉంచింది.** కింద సంతకం చేసిన వాటిని పారవేయడం జరిగింది.ఎన్‌హెచ్ చట్టం, 1956లోని సెక్షన్ 3ఇ ప్రకారం సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి.

3) గ్రామం పేరు : చేరుకుమూడి

ఎన్‌హెచ్ చట్టంలోని సెక్షన్ 3జి, 1956 ప్రకారం ఆర్‌సి.బి (ఎల్.ఏ) 102/2022 **ఆర్డర్‌లో అవార్డు నెం. ఎన్‌హెచ్‌ఏఐ- 67/03/2023-2024 ప్రకారం కింద సంతకం చేసిన భూమికి సంబంధించి అవార్డును ప్రకటించినట్లు సమాచారం. 10.01.2023** ల్యాండ్ అక్వైరింగ్ ఏజెన్సీ (మోర్త్/ఎన్‌హెచ్‌ఏఐ/ఎన్‌హెచ్‌ఐడిసిఎల్) అవసరమైన మొత్తంలో **రూ.1,32,80,773/- (ఒక కోటి ముప్పై రెండు లక్షల ఎనభై వేల ఏడు వందల డెబ్బై మూడు మాత్రమే) పారవేసేందుకు ఉంచింది.** కింద సంతకం చేసిన వాటిని పారవేయడం జరిగింది. ఎన్‌హెచ్ చట్టం, 1956లోని సెక్షన్ 3ఇ ప్రకారం సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి.

మండలం పేరు: వెంకటాచలం

4) గ్రామం పేరు : కురిచెర్లపాడు

ఎన్‌హెచ్ చట్టంలోని సెక్షన్ 3జి, 1956 ప్రకారం ఆర్‌సి.బి (ఎల్.ఏ) 101/2022 **ఆర్డర్‌లో అవార్డు నెం. ఎన్‌హెచ్‌ఏఐ- 67/01/2023-2024 ప్రకారం కింద సంతకం చేసిన భూమికి సంబంధించి అవార్డును ప్రకటించినట్లు సమాచారం. 10.01.2023** ల్యాండ్ అక్వైరింగ్ ఏజెన్సీ (మోర్త్/ఎన్‌హెచ్‌ఏఐ /ఎన్‌హెచ్‌ఐడిసిఎల్) అవసరమైన పరిహారం **రూ.98,73,988/- (రూ. తొంభై ఎనిమిది లక్షల డెబ్బై మూడు వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది మాత్రమే) కింద సంతకం చేసిన వాటిని పారవేసేందుకు ఉంచింది.** ఎన్‌హెచ్ చట్టం, 1956లోని సెక్షన్ 3ఇ ప్రకారం సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి.

మండలం పేరు: పొదలకూరు

5) గ్రామం పేరు : పొదలకూరు

ఎన్‌హెచ్ చట్టంలోని సెక్షన్ 3జి, 1956 ప్రకారం ఆర్‌సి.బి (ఎల్.ఏ) 103/2022 **ఆర్డర్‌లో అవార్డు నెం. ఎన్‌హెచ్‌ఏఐ- 67/10/2023-2024 ప్రకారం కింద సంతకం చేసిన భూమికి సంబంధించి అవార్డును ప్రకటించినట్లు సమాచారం. 10.01.2023** ల్యాండ్ అక్వైరింగ్ ఏజెన్సీ (మోర్త్/ఎన్‌హెచ్‌ఏఐ/ఎన్‌హెచ్‌ఐడిసిఎల్) అవసరమైన పరిహారాన్ని **రూ.16,65,84,396/- (పదహారు కోట్ల అరవై ఐదు లక్షల ఎనభై నాలుగు వేల మూడు వందల తొంభై ఆరు మాత్రమే)** ఉంచింది. ఎన్‌హెచ్ చట్టం, 1956లోని సెక్షన్ 3ఇ ప్రకారం సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి.

తదనుగుణంగా, సంబంధిత భూ యజమానులు/ఆసక్తిగల వ్యక్తులందరికీ ఈ అదనపు **పబ్లిక్ నోటీసు** ద్వారా తెలియజేయబడింది/ప్రకటించబడింది, పరిహారం మొత్తాన్ని స్వీకరించడానికి అర్హులైన హక్కుదారులు తమ పరిహార మొత్తాన్ని కింద సంతకం చేసిన వారి కార్యాలయం,**ది. 07.07.2023 నుండి** ఏదైనా పని దినం ఉదయం 10:30 గంటల మధ్య తీసుకోవచ్చు. 60 రోజుల వ్యవధిలో సాయంత్రం 5:00 వరకు మరియు కింద సంతకం చేసిన వారికి సబ్జెక్ట్ భూమిని అప్పగించండి లేదా బట్వాడా చేయండి, లేని పక్షంలో 60 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత పోలీసు సహాయంతో సబ్జెక్ట్ ల్యాండ్ స్వాధీనం తీసుకోబడుతుంది.

(సం.) ఎ. మలోలా
కాంపిటెంట్ అథారిటీ భూ సేకరణ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, నెల్లూరు.

తేది: 22.05.2023

రోడ్లను మాత్రమే కాదు, జాతిని నిర్మిస్తుంది

పోలీసులకు, టిడిపి నాయకులకు మధ్య తోపులాట

మోపిదేవి వ్యాఖ్యలపై టిడిపి నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించిన జయహో బిసి సదస్సులో పాల్గొన్న వారిని పెయిడ్ ఆర్టిస్టులుగా సంబోధిస్తూ ఎంపి మోపిదేవి వెంకటరమణ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం గుంటూరులో టిడిపి బిసి విభాగం నాయకులు నిరసన తెలిపారు.సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు భగ్నం చేశారు. బిసి నాయకులు వేములకొండ శ్రీనివాస్, తాడిబోయిన చంద్రశేఖర్, బట్టాల హనుమంత రావులను పోలీసులు ఎస్పై నాగరాజు పిడి గుద్దులు గుద్దుతూ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు యత్నించారు. పోలీసుల తీరుకు నిరసనగా లాడ్జి సెంటర్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. వైసిపి హయంలో బిసిలకు తీరని అన్యాయం జరిగిందని పలువురు నాయకులు మండిపడ్డారు. బిసి నాయకులు నిమ్మల శేషయ్య, ప్రతిగుడుపు హనుమంత రావు, తాడిబోయిన చంద్రశేఖర్, మల్లెల ఈశ్వరరావు, దూళిపాళ్ల యేసు బాబు, తుమ్మేటి మురళి, మేకోతోటి సోమశేఖర్, దాసరి రావణ్, చాగంటి పూర్ణచంద్రరావు, వంగర ఏడుకొండలు, గట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వీరమహిళలు

వాసిరెడ్డి వ్యాఖ్యలపై వీరమహిళల ధర్నా

- పలువురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జనసేన వీర మహిళలు గుంటూరు జిల్లా మంగళగిరిలోని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయం దగ్గర సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేస్తున్న మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల అదృశ్యం కేసుల్లో వలంటీర్ల పాత్రపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు ప్రతిగా 2014 నుంచి 2019 మధ్య అదృశ్యం అయిన మహిళల విషయంలో వాసిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వీరమహిళలు నిరసన తెలిపారు. వాసిరెడ్డి పద్మతో చర్చలకు అయినా సిద్ధమని, చెంపలు పగులగొట్టించుకోవడానికి అయినా సిద్ధమని వ్యాఖ్యనించారు. వీర మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం 62 మంది వీర మహిళలను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.

నైజర్ సైనిక తిరుగుబాటుదారులపై ఆంక్షలు : ఎకోవాస్

నియామె : నైజర్ మిలటరీలోని వివిధ వర్గాలు ఆధిపత్యం కోసం గత కొద్దిరోజులుగా ఘర్షణ పడుతున్న సంగతి తెలిసిందే. దేశంలో నెలకొన్న ఈ పరిస్థితుల్ని పశ్చిమ ఆఫ్రికా ప్రాంతీయ గ్రూపు ఎకొవాస్ తీవ్రంగా ఖండించింది. ఆదివారం 15 పశ్చిమాఫ్రికా దేశాల గ్రూపు అత్యవసర సమావేశం జరిగింది. నైజర్‌లో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్న సైనిక నాయకులపై ఆంక్షలు విధించేందుకు ఎకోవాస్ అంగీకరించింది. ఈ సందర్భంగా నైజీరియా అధ్యక్షుడు బోలా టినుబు మాట్లాడుతూ... 'ఎకోవాస్ యొక్క అథారిటీ ఆఫ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ మరియు గవర్నమెంట్ ఆఫ్ ఛైర్మన్ ఈ తిరుగుబాటును ఖండించారు. రాజ్యాంగం కూడా ఈ సైనిక తిరుగుబాటును తిరస్కరించింది. ఈ క్రమంలో పరిస్థితులు సద్దుమణిగి నిలకడగా ఉంచేందుకు, అక్కడ పురోగతిని పెంపొందించడం ఆఫ్రికన్ నేతలుగా మా బాధ్యత. ఈ తిరుగుబాటును నివారించడానికి సహకార ప్రయత్నాలను ఎకోవాస్ సమర్థిస్తుంది' అని ఆయన అన్నారు.

కాగా, నైజర్‌లోని మిలటరీ జుంటా ఒక వారంలో తన అధ్యక్ష పదవిని వదులుకోవాలని, ఆ దేశం ఎన్నుకోబడిన అధ్యక్షుడు మొహమ్మద్ బజౌమ్‌ను వెంటనే విడుదల చేసి తిరిగి అధ్యక్షుడిగా నియమించాలని ఎకోవాస్ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. సైన్యం రద్దు చేసిన రాజ్యాంగాన్ని పునరుద్ధరించాలని ఎకోవాస్ డిమాండ్ చేసింది. అలాగే తిరుగుబాటులో పాల్గొన్న నైజర్ సైనిక నాయకులపై ఆర్థిక, ప్రయాణ ఆంక్షల్ని విధిస్తున్నట్లు ఎకోవాస్ నాయకులు అంగీకరించారు. ఎకోవాస్ దేశాల్లోని కేంద్ర, వాణిజ్య బ్యాంకుల్లో నైజర్ ఆస్తులను స్తంభింపజేయాలని కూడా ఎకోవాస్ నాయకులు నిర్ణయించారు. నైజర్ సైనిక అధికారుల బృందం కుట్రద్వారా అధ్యక్షుడిని బంధించి, అధికారం చేజిక్కించుకుంది.

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసినవారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN : L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటిస్ ఇంటెరెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం. **HLAPVJW00495819**లో తేది **12.04.2023** నాటికి నోటీసులో పేర్కొన్న రూ. **28,43,771.97/-** (ఇరవై ఎనిమిది లక్షల నలభై మూడు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు మాత్రమే) అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **శ్రీ బాలాజీ టెక్స్‌టైల్స్ (దాని భాగస్వామి ద్వారా), మురళీమోహన్ రావు గుంటువల్లి అలియాస్ గుంటువల్లి మురళీ మోహన్ రావు, యజమాని సాయి బాలాజీ సిండికేట్ మరియు గుంటువల్లి ఝాన్సీ లక్ష్మీ పార్ట్‌నర్ శ్రీ బాలాజీ టెక్స్‌టైల్స్** లను కోరుతూ తేది **24.04.2023** నాడు డిమాండ్ నోటీసు జారీచేయడం జరిగింది.

ఋణం తీసుకున్నవారు మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13 (4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేది **28.07.2023** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసినవారు దిగువ **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్నవారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్నవారికి మరియు సాధారణ ప్రజానికానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేది **12.04.2023** నాటికి **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి రూ. **28,43,771.97/-** (ఇరవై ఎనిమిది లక్షల నలభై మూడు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు మాత్రమే) మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టిపెట్టవలసిందిగా రుణగ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

గుంటువల్లి మురళీ మోహన రావు, తండ్రి పూర్ణచంద్ర రావు యొక్క ప్రస్తుత మరియు/లేదా భవిష్యత్తు హక్కులు, టైటిల్ మరియు/లేదా ఇంటరెస్ట్ మరియు ప్రస్తుత మరియు/లేదా భవిష్యత్తు స్ట్రక్చర్స్ బిల్డింగ్స్ ఫర్నిచర్, ఫిక్సర్, ఫిట్టింగ్ స్టాండింగ్ మరియు/లేదా ఇన్‌స్టాల్ చేసిన/ఇన్‌స్టాల్‌చేయబడే ప్లాంట్ మెషినరీ మరియు/లేదా అందులో నిర్మించిన/నిర్మించబడే వాటితో పాటు ఈ కింద తెలియజేసిన ప్రాపర్టీ.

డోర్ నం. 3-1-93, (జిఎంసి కేటాయించిన కొత్త జిఎంసి డోర్ నం. 14-50, జిఎంసి ప్లాట్ నం. 39), పాత ఎసెస్‌మెంట్ నం. 2512, కొత్త ఎసెస్‌మెంట్ నం. 13284, (కొత్త ఎసెస్‌మెంట్ నం. 1021013284), పట్టాభిపురం నల్లపాడు గ్రామం, మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు మెయిన్ రోడ్డు, నల్లపాడు గ్రామం, గుంటూరు, మున్సిపల్ కార్పొరేషన్, డోర్ నం. 46, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్ చిరునామాలో 326 చదరపు గజాలు లేదా 272.56 చదరపు మీటర్ల సైట్, అందులో డీమార్కేషన్ నం. 46 గల భవనం మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:

ఉత్తరం	ఎన్ సత్యవతి, టి స్వరాజ్యలక్ష్మీ అన్నపూర్ణ దేవి ప్రాపర్టీ	33.10 అడుగులు.
తూర్పు	దండమూడి హైమావతి ప్రాపర్టీ	99.00 అడుగులు.
పశ్చిమం	అనంత సీతారావమ్మ ప్రాపర్టీ	79.00 అడుగులు.
దక్షిణం	రింగు రోడ్డు మార్జిన్	38.00 అడుగులు.

తేది: 28.07.2023
స్థలం: గుంటూరు

అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సావిత్రీబాయి ఫూలేపై అవాకులు... చవాకులు

- కించపరిచేలా వ్యాసాలు
- రెండు వెబ్‌సైట్లపై కేసులు

ముంబయి : భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, విద్యావేత్త, కవయిత్రి సావిత్రీబాయి పూలేకు దురుద్దేశాలు ఆపాదిస్తూ ఇండియా టేల్స్, హిందూ పోస్ట్ వెబ్‌సైట్లలో ప్రచురితమైన అభ్యంతరకరమైన, అర్థంలేని వ్యాసాలపై ముంబయిలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. 'సావిత్రీబాయి పూలేకు ముందు గుర్తింపు లేని హిందూ మహిళా ఉపాధ్యాయులు' అనే పేరుతో ప్రచురితమైన వ్యాసాలలో... ఆ పాఠశాల బ్రిటన్ మిషనరీల స్పాన్సర్‌షిప్ పొందిందని ఆరోపించారు. బ్రిటీష్ పాలకులు తమ సైనికుల లైంగిక అవసరాల కోసం భారతీయ మహిళలను వినియోగించారని కూడా ఆ వ్యాసాలలో అవాకులు చవాకులు పేలారు. సావిత్రీబాయి భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలేనా? అని హిందూ పోస్ట్ జనవరి ఐదవ తేదీన ప్రచురించిన వ్యాసంలో అనుమానం వ్యక్తం చేసింది. బెంగాలీ హిందూ వితంతువు అయిన హోతీ విద్యాలంకర్ దేశంలోనే తొలి మహిళా అధ్యాపకురాలని ఆ వెబ్‌సైట్ తెలిపింది. సావిత్రీబాయి పూలే బ్రిటీష్ వలసవాద పాలనను, క్రైస్తవాన్ని కీర్తిస్తూ కవితలు రాశారని ఆరోపించింది. ఈ వ్యాసాలపై ఎన్‌సిపికి చెందిన సీనియర్ నేతలు, అనేక సామాజిక సంస్థలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. వెబ్‌సైట్ల పైన, వ్యాసాలు రాసిన వారిపైన తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. మహారాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ గత నెల 27న మరోసారి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. మహారాష్ట్ర హోం మంత్రి, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ శాసనసభలో స్పందిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యాసాలు రాసిన వారిని గుర్తించేందుకు పోలీసులు ట్విట్టర్ ఇండియాను సంప్రదిస్తున్నారని, ట్విట్టర్, వెబ్‌సైట్ల పైన కేసులు నమోదు చేశామని తెలిపారు. బాధ్యులను గుర్తించిన వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మోడీ ఇంటిపేరుపై వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీపై వెంటనే చర్యలు తీసుకున్న ప్రభుత్వం, ఈ కేసులో దోషులపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. సావిత్రీబాయి పూలేపై ప్రచురించిన వ్యాసాన్ని తొలగించామని ఇండియా టేల్స్ వివరణ ఇచ్చింది. ఇండియా టేల్స్, హిందూ పోస్ట్, ట్విట్టర్ ఇండియాలపై ఆజాద్ మైదాన్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినా, ఇప్పటివరకూ ఎవరినీ అరెస్ట్ చేయలేదు.

ఇండియా టేల్స్, హిందూ పోస్ట్ వెబ్‌సైట్లపై చర్యలు తీసుకోవాలని ముంబయిలో ఆందోళన చేస్తున్న ప్రజల దృశ్యం

స్మార్ట్ మీటర్స్‌కు వ్యతిరేకంగా జమ్మూలో రైతులు, స్థానికుల నిరాహార దీక్ష

జమ్మూ: స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగానూ, పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగానూ జమ్మూలో రైతులు, స్థానికు లు ఎదురుతిరుగుతున్నారు. జమ్మూ జిల్లా లోని రణబీర్ సింగ్ పుర (ఆర్‌ఎస్ పుర) పట్టణంలో రైతులు, స్థానికులు నిరాహార దీక్షకు దిగారు. సోమవారంతో ఈ దీక్ష తొమ్మిదో రోజుకు చేరుకుంది. సోమవారం పెద్ద సంఖ్యలో ప్రజలు ముఖ్యంగా మహిళలు రోడ్లపైకి వచ్చి ఈ నిరాహార దీక్షలో కూర్చున్నారు. స్మార్ట్ మీటర్ల అమలుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'కాశ్మీర్‌లోయలో ప్రజలు స్మార్ట్ మీటర్లను అమర్చడానికి అనుమతించలేదని, ఇక్కడ (జమ్మూ)లో బలవంతంగా స్మార్ట్ మీటర్లను అమర్చడానికి అధికారుల ప్రయత్నిస్తున్నారని, ఇక్కడ కూడా అమర్చడానికి అనుమతించబోమని' రైతులు, స్థానికులు హెచ్చరించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో పేదలపై పెనుభారం పడుతుందని ఆందోళనకారులు తెలిపారు.

అందరికీ సమాన హక్కులు కల్పించండి

- ప్రజల భావోద్వేగాలతో బిజెపి మైండ్ గేమ్ : ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒకే దేశం-ఒకే చట్టం ఉన్నప్పుడు సమాన హక్కులు, సమన్యాయం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. దేశంలోని ప్రజా సమస్యలను గాలికొదిలేసి అమలుకు సాధ్యం కాని 'యుసిసి' ని తీసుకురావడానికి ప్రయత్నాలు చేయడం 'ఎలక్షన్ స్టంట్' తప్ప మరొకటి కాదనడంలో సందేహమే లేదన్నారు. 'ఏక పౌరస్మృతి' అనే అంశంపై ఒంగోలులోని స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సెమినార్ జరిగింది. లక్ష్మణరావు మాట్లాడుతూ.. దేశంలో బహుభార్యత్వం తాలూకు రిపోర్ట్‌ను సంక్షిప్తంగా పరిశీలిస్తే 1961 సెన్సస్ డేటా ప్రకారం ముస్లిములలో బహుభార్యత్వం 5.7 శాతం, హిందువుల్లో 5.8 శాతం, జైన్స్ లో 6.7 శాతం, బుద్ధిస్ట్‌ల్లో7.9 శాతం ఉన్నట్లు తేలిందన్నారు. 1974 లో సైతం 'కమిటీ ఆన్ స్టేటస్ ఆఫ్ ఉమెన్ ఇన్ ఇండియా' అనే ఓ సర్వేలో సైతం ముస్లిములలో 5.7 శాతం, హిందువుల్లో 5.8 శాతం బహుభార్యత్వం ఉన్నట్లు వెల్లడైందన్నారు. 'నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే' (2019-21) ప్రకారం బహుభార్యత్వం తగ్గుతూ వచ్చిందన్నారు. యుసిసితో నిరుద్యోగం, పేదరికం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వంటి సమస్యలు తొలగిపోతా యా? దేశ ఆర్థికాభివృద్ధి జరిగిపోతుందా? అని ప్రశ్నించారు. యుసిసి ప్రతిపాదనను కాదన్న వారందరూ దేశ సమైక్యతకు, అభివృద్ధికి ఆటంకులుగా చిత్రీకరించాలని పథకం పన్నారని, ఇందుకోసం 22వ లా కమిషన్‌ను నియమించారని తెలిపారు. మోడీకి యుసిసి ప్రధానం కాదని, 2024లో ఎన్నికలు పూర్తయ్యే వరకూ యుసిసిపై ఎడతెగని చర్చలు నడవాలని, సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించాలన్నది వారి వ్యూహమన్నారు. మోడీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం పట్ల దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతుంటే రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరు మెదపకపోవటం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో జెవివి నాయకులు, ప్రగతి నర్సింగ్ హోమ్ డాక్టర్ హరిబాబు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రవి, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు శేషయ్య, ఇతర సంఘాల డివైఎఫ్ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ హింసాకాండకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ తీర్మానం

- గోవాలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై రెండు రోజుల వేటు

కోల్‌కతా, పనాజీ : మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండను ఖండిస్తూ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సోమవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సోవాందేవ్ చటోపాధ్యాయ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి, సభలో చదివి వినిపించారు. ఈ తీర్మానంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ మణిపూర్‌లో సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 'మణిపూర్ పరిస్థితిపై ప్రధానమంత్రి ప్రకటన చేయాలి. ప్రధానమంత్రి విదేశీ పర్యటనలకు వెళ్లుతున్నారు. కానీ, మణిపూర్‌కు మాత్రం వెళ్లలేకపోతున్నారు' అని మమతా విమర్శించారు. ఒకవేళ ప్రధానమంత్రికి మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించడం సాధ్యం కాకపోతే, అందుకు తమను (ఇండియా కూటమి) అనుమతించాలని అన్నారు. ఈ తీర్మానాన్ని బిజెపి వ్యతిరేకించింది. తీర్మానంపై చర్చలో పాల్గొన్న బిజెపి, ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం సభ నుంచి వాకౌట్ చేసింది.

గోవాలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై రెండు రోజుల వేటు

మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసినందుకు గోవా అసెంబ్లీ నుంచి మొత్తంగా ఏడుగురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను రెండు రోజుల పాటు స్పీకర్ సస్పెండ్ చేశారు. సోమవారం సభలో ప్రశ్నోత్తరాల సమయం తరువాత మణిపూర్ హింసాకాండపై చర్చ జరగాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. సభ్యులంతా నల్లటి దుస్తులు ధరించి ఆందోళనకు దిగారు. 'మణిపూర్ సమస్యపై కేంద్ర హోం శాఖ దృష్టి పెట్టింది, పార్లమెంట్‌లో చర్చ జరుగుతుంది. కాబట్టి అసెంబ్లీలో చర్చించనవసరం లేదు' అని స్పీకర్ రమేష్ తవాడ్కర్ సమాధానం ఇచ్చారు. ఈ సమాధానంతో సంతృప్తి చెందని ప్రతిపక్ష సభ్యులు 'మణిపూర్', 'మణిపూర్' అంటూ నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించారు. అధికార సభ్యులు వారిని మాట్లాడకుండా అడ్డుకున్నారు. దీంతో మార్షల్స్‌తో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను స్పీకర్ బయటకు పంపించారు. సస్పెండైన వారిలో కాంగ్రెస్, ఆప్, గోవా ఫార్వర్డ్ పార్టీ, రివల్యూషనరీ గోన్స్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు.

పిల్లల అక్రమ రవాణాలో తొలిస్థానం యుపిదే

- 2, 3 స్థానాల్లో బీహార్, ఆంధ్రప్రదేశ్
- హోటళ్లు, దాబాల్లోనే అత్యధికంగా బాల కార్మికులు

న్యూఢిల్లీ : పిల్లల అక్రమ రవాణాలో బిజెపి పాలిత ఉత్తర ప్రదేశ్‌లో తొలిస్థానంలో ఉందని ఓ ఎన్‌జిఒ సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. 2, 3 స్థానాల్లో బీహార్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. కరోనా ముందు, అనంతర కాలంలో ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా కేసుల్లో 68 శాతం పెరుగుదల నమోదైనట్లు తెలిపింది. ప్రపంచ మానవుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదివారం ఈ నివేదికను విడుదల చేసింది. గేమ్స్ 24/7, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థికి చెందిన చిల్డ్రన్స్ ఫౌండేషన్ (కెఎస్‌సిఎఫ్) సంయుక్తంగా 21 రాష్ట్రాల్లోని 262 జిల్లాల్లో "చైల్డ్ ట్రాఫికింగ్ ఇన్ ఇండియా : ఇన్‌సైట్స్ ఫ్రమ్ సిట్యుయేషనల్ డేటా అనాలసిస్ అండ్ ది నీడ్ ఫర్ టెక్ డ్రివెన్ ఇంటర్వెన్షన్ స్ట్రాటజీస్ " అంశంపై అధ్యయనం చేశాయి.

2016 - 2022 మధ్య కాలంలో అత్యధికంగా పిల్లల అక్రమ రవాణా జరిగిన తొలి మూడు రాష్ట్రాల్లో యుపి, బీహార్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయని ఆ అధ్యయనం పేర్కొంది. 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న 13,549 మంది పిల్లలు రక్షించబడినట్లు తెలిపింది. రక్షించిన చిన్నారుల్లో 80 శాతం మంది 13 నుంచి 18 ఏళ్ల వయసులోపు వారు ఉండగా, 13 శాతం మంది తొమ్మిదేళ్ల నుంచి 12 ఏళ్లలోపు వారు ఉన్నారని, రెండు శాతానికి పైగా తొమ్మిదేళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారు ఉన్నారని నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఇది విస్తృతమైన సమస్యగా మారుతుందని సూచించింది. పిల్లల అక్రమ రవాణా వివిధ వయసుల పిల్లలను ప్రభావితం చేస్తుందని, ఇది విస్తృతమైన సమస్యగా మారుతుందని తెలిపింది. బాలకార్మికులు ఎక్కువగా ఉన్న పరిశ్రమల వివరాలను నివేదిక వెల్లడించింది. హోటళ్లు, దాబాల్లో గరిష్ట సంఖ్యలో 15.6 శాతం బాల కార్మికులు పనిచేస్తున్నారని, ఆటోమొబైల్ లేదా రవాణా పరిశ్రమలో 13 శాతం, గార్మెంట్స్‌లో 11.18 శాతం మంది పనిచేస్తున్నారు. ఐదు నుంచి ఎనిమిదేళ్ల లోపు పిల్లలు కాస్మెటిక్స్ పరిశ్రమలో ఉన్నారని నివేదిక పేర్కొంది. వివిధ రాష్ట్రాలో పిల్లల అక్రమ రవాణా కేసుల్లో పెరుగుదల ఉన్నప్పటికీ, ఉత్తరప్రదేశ్‌లో ఆ సంఖ్య గణనీయంగా ఉందని తెలిపింది. ప్రీ-కోవిడ్ దశలో 2016-2019 మధ్య 267 సంఘటనలు, కోవిడ్ అనంతర దశలో 2021-2022 మధ్య 1214 సంఘటనలకు పెరిగింది. కర్ణాటకలో 18 రెట్లు పెరిగి, 6 నుంచి 110 సంఘటనలు నమోదయ్యాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు, వివిధ సంస్థలు బాల కార్మిక వ్యవస్థకు అడ్డుకట్టవేసేందుకు ప్రయత్నించాయని నివేదిక తెలిపింది. పిల్లల అక్రమ రవాణాను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సమగ్రమైన అక్రమ రవాణా నిరోధక చట్టం అత్యవసరంగా తీసుకురావాలని నివేదిక పేర్కొంది.

ఆగస్టు, సెప్టెంబరుల్లో సాధారణ వర్షపాతమే : ఐఎండి

న్యూఢిల్లీ : రుతుపవనాల కారణంగా రానున్న ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో దేశంలో ఎక్కువ ప్రాంతాల్లో సాధారణ వర్షపాతమే నమోదు కానుందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది. సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. తూర్పు, మధ్య భారతదేశంతో పాటు, ఈశాన్యంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని తెలిపింది. హిమాలయాల వెంబడి కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది. ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర విలేకరుల సమావేశంలో ఈ వివరాలను తెలిపారు. జులై నెలలో దేశవ్యాప్తంగా 13 శాతం అధికంగా వర్షపాతం నమోదయిందని చెప్పారు. తూర్పు, ఈశాన్య భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో 1901 సంవత్సరం కంటే తక్కువ వర్షపాతం నమోదవగా, వాయువ్య భారతదేశంలో 2001 తరువాత అత్యధిక వర్షపాతం (258.6 మీమీ) నమోదయిందని తెలిపారు. ఈ రుతుపవనాల సీజన్‌లో జూన్‌లో దేశవ్యాప్తంగా 9శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, జులైలో 13శాతం అధికంగా వర్షపాతం నమోదయిందని చెప్పారు.

ADITYA BIRLA CAPITAL
ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండ, వేరవల్, గుజరాత్ 362266.
బ్రాంచి ఆఫీసు: ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం. 40-2-5ఎ, సి.వి.ఆర్ చాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ ప్రక్కన, ఎం.జి.రోడ్, విజయవాడ-520010.

అమ్మకపు ప్రకటన
(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1))

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("షార్ఫసీ యాక్ట్") క్రింద, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చార్జ్‌చేయబడిన స్థిరాస్తి ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం.

ఏదైతే, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇందు తదుపరి **"ఎబిహెచ్ఎఫ్ఎల్"**గా పేర్కొనబడును) యొక్క అధీకృత అదికారిగా క్రింది సంతకందారు, దిగువ స్థిరాస్తిని స్వాధీనంచేసుకున్నారు. ఆస్తి వివరణ: **"సిద్ధార్థ నగర్, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520010 వద్దగల సర్వే నం.18/1, వార్డు నం.32/4, విస్తీర్ణం 535.92చ.గ.లు లేదా 448.10చ.మీ.లతో పంచాయత్ డోర్/ఇంటి నం.15-14, డోర్ నం.60-4-4, అసెస్మెంట్ నం.1665 (కొత్త), 1109(పాత) యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: 33'-0" వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర: సిద్ధార్థ కాలేజికి చెందిన ఆస్తి, ఉత్తరం: ఇ.నం.60-4-5, దక్షిణం: ఇ.నం.60-4-3 (ఇందు తదుపరి "సెక్యూర్డ్ అసెట్"గా పేర్కొనబడును)**అను దానిని ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి **"షార్ఫసీ యాక్ట్, 2002"**గా పేర్కొనబడును) యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆర్థిక సహాయం పొందుటకుగాను ఎబిహెచ్ఎఫ్ఎల్ పేరున హామీగా చూపినారు. వారి బకాయి మొత్తాలు: **రూ. 5,44,93,035.29 పై.లు (రూపాయలు ఐదు కోట్ల నలభై నాలుగు లక్షల తొంబై మూడు వేల ముప్పై ఐదు మరియు ఇరువై తొమ్మిది పైసలు మాత్రమే)** & రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు **మిత్ర మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మధుసూధన శర్మ మాగంటి & మాగంటి సుబ్రమణ్యం (ఇందు తదుపరి "రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు"గా పేర్కొనబడుదురు)** నుండి రియలైజేషన్ తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ& ఇతర వ్యయాలు. సెక్యూర్డ్ అసెట్ బహిరంగ వేలంలు/ఇ-వేలంలు విఫలం చెందినట్లైతే, క్రింది సంతకందారు షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాలు& దాని క్రింద రూపొందించిన రూల్స్ క్రింద ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం రూపేనా సదరు సెక్యూర్డ్ అసెట్‌పై దీని సెక్యూరిటీ ఇంటెరెస్ట్‌ను ప్రయోగిస్తారు. పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ కొనుగోలుకుగాను ఆసక్తిగల కొనుగోలుదారు నుండి ఆసక్తి వ్యక్తపరచుటను క్రింది సంతకందారు స్వీకరించారు. ఇప్పుడు, అధీకృత అధికారి, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 యొక్క నియమాలలో ప్రైవేట్ ట్రీటి ద్వారా పై చెప్పిన సెక్యూర్డ్ అసెట్ విక్రయించుటకు ఇందుమూలంగా ప్రకటన ఇస్తున్నారు. రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు నుండి ఎబిహెచ్ఎఫ్ఎల్ కు బకాయిగా **రూ. 5,44,93,035.29పై.లు (రూపాయలు ఐదు కోట్ల నలభై నాలుగు లక్షల తొంబై మూడు వేల ముప్పై ఐదు మరియు ఇరువై తొమ్మిది పైసలు మాత్రమే) లను రికవరీచేయుట కొరకు 21.08.2023**న లేదా తరువాత **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.** సెక్యూర్డ్ అసెట్ యొక్క రిజర్వు ధర **రూ. 4,60,00,000/- (రూపాయలు నాలుగు కోట్ల అరవై లక్షలు మాత్రమే)**గా నిర్ణయించబడినది.

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలుకు ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది ఏమనగా, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద కోరిన అన్ని మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద అనుసరించి మరియు ఎబిహెచ్ఎఫ్ఎల్ అనునది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5) యొక్క నియమాల క్రింద సిఫారసుచేసినట్లుగా ప్రైవేట్ ట్రీటి రూపేనా ఇందు పేర్కొన్నట్లుగా సెక్యూర్డ్ అసెట్‌ను అమ్ముటకు సంబంధించి దీని సెక్యూరిటీ ఇంటెరెస్ట్‌ను స్వాధీనంచేసుకొను ప్రక్రియలో ఉన్నారు. తదుపరిగా సదరు సెక్యూర్డ్ అసెట్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 01.08.2023
ప్రదేశం: విజయవాడ

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-09, గ్రౌండ్ ఫ్లోర్, జెనిత్ హౌస్, కేశవరావు ఖడ్యే మార్గ్, రేస్ హౌస్ ఎదురు, మహాలక్ష్మీ, ముంబాయి-400034, ఫోన్: 022-49116300.
శాఖ: # 76-8-10/1, ఫ్లాట్ నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012.

డిమాండ్ నోటీసు

నోటీసు యు/ఎస్ 13(2) సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్,2002 యొక్క సెక్షన్ 13(13)తో చదవబడింది మీరు, కింద పేర్కొన్న రుణగ్రహీత/ తనఖాదారుకి, కంపెనీ మీకు వ్యతిరేకంగా ఫైనాన్షియల్ ఆస్తుల సెక్యూరిటీ మరియు రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు కింద ప్రొసీడింగ్‌ను ప్రారంభించిందని మరియు రిజిస్టర్డ్ ద్వారా మీకు చట్టంలోని 13(2) కింద నోటీసు పంపబడిందని మీకు తెలియజేస్తున్నాము. పోస్ట్ యాక్ రుణగ్రహీతల బకాయిలు బట్వాడా చేయబడలేదు. అందువల్ల మీరు నోటీసు తీసుకుని, ఈ పబ్లికేషన్ తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతోపాటు పేర్కొన్న ఖాతాకు వ్యతిరేకంగా పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతున్నారు. లేని పక్షంలో కంపెనీ మీ పై చర్య తీసుకుంటుంది. చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) కింద పేర్కొన్న సెక్యూరిటీని ఆసక్తులు మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడం ద్వారా కంపెనీకి అందుబాటులో ఉన్న మరే ఇతర నివారణకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు అందించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారలు/తనఖాదారుల పేర్లు:	లోన్ ఎకౌంట్ నెం.	ఎన్‌పిఎ తేది మరియు డిమాండ్ నోటీసు తేదీ	బాకాయి మొత్తం రూ॥ ప్రకారం:
1	1. 1) శ్రీ.లక్ష్మి శ్రీనివాస ట్రేడర్స్, ప్లాట్ నం.152, చిల్లీస్ మార్కెట్ యార్డ్, గుంటూరు-522003. ఆంధ్రప్రదేశ్. మరియు ఇక్కడ కూడా : డో.నం.5-60-7/100, అశోక్ నగర్, 3వ లైన్, గుంటూరు-522007. మరియు ఇక్కడ కూడా : డో.నం.3-1-51/1, 2వ లైన్, రాజేంద్రనగర్, నల్లపాడు, గుంటూరు-522005. 2. వర్షిణి జెనరల్ ట్రేడింగ్ కంపెనీ, డో.నం.162/సి1, కామాక్షి కోల్డ్ స్టోరేజ్, కామాక్షి నగర్, జి.టి.రోడ్డు, గుంటూరు-522003. ఆంధ్రప్రదేశ్. 3. విజయ జనరల్ ట్రేడింగ్ కంపెనీ, నం.22-7-33, మెదర్ బజార్, లాలాపేట, గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్. 4. మహేశ్వరి ట్రేడింగ్ కంపెనీ, డో.నం.22-7-33, మెదర్ బజార్, లాలాపేట, గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్. 5. వెంకటరావు తిమ్మిశెట్టి, డో.నం.5-60-1/101, 4/5వ లైను, అశోక్ నగర్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. 6. టి.వెంకాయమ్మ, నం.5-60-1/101, 4/5వ లైన్, అశోక్ నగర్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. 7. తిమ్మిశెట్టి శేషు కుమారి, డో.నం.5-60-1/101, 4/5వ లైన్, అశోక్ నగర్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. 8. విజయకుమార్ టి, డో.నం.5-60-1/101, 4/5వ లైన్, అశోక్ నగర్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్.	లోన్ ఎకౌంట్ నెం. 2814162, 1647447	ఎన్‌పిఎ తేది 02.06.2023 డిమాండ్ నోటీసు తేది: 17.06.2023	రూ॥ 2,32,91,981/- 14.06.2023 నాటికి భవిష్యత్ మరియు ఒప్పంద వడ్డీ వాస్తవికత వరకు కలిసి యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు మరియు ఛార్జీలు మొదలైనవి.

(సెక్యూరిటీ షెడ్యూల్) ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు యొక్క డో.నం.14, రెవెన్యూ వార్డు నం.7 (టాక్స్ రిసిప్ట్ ప్రకారం), డో.నం.5-60 వద్ద, 18230 తో ఆర్‌సిసి భవనం గ్రౌండ్ మరియు 1వ అంతస్తుతో పాటు సైట్ విస్తీర్ణం 321 చ.గ.లు. (268-38 చ.మీ.లు.) ఉన్న హద్దులు : ఉత్తరం: 40 అ.లు. వెడల్పు రోడ్డు మున్సిపల్ కార్పొరేషణ రోడ్డు, దక్షిణం: అలోకం పెద్దబ్బాయి ఆస్తి, తూర్పు: విక్రేత ఆస్తి, పడమర: రామిశెట్టి రత్తయ్య, తనుకొండ సుబ్బారావు, గుడల అచ్చమ్మ ఆస్తులు.

తేది: 31.07.2023 ప్రదేశం: విజయవాడ
సం/-అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్,

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచి ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాణి టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

అనుబంధం-4 (రూల్-8(1)చూడండి) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9తో చదువబడే & సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారులను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారుకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు రూల్ 8&9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనపరచుకున్నారు.**
ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారులను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్‌కు** మొత్తాలను మరియు దానిపై వడ్డీ& చార్జీలను చెల్లించుటకులోబడి ఉంటుంది.
దరఖాస్తుదారు/సహ-అభ్యర్థులు/హామీదారు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలను శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

1 **దరుఖాస్తుదారు/సహ-అభ్యర్థి/హామీదారు పేరు: 1. రైస్ ఎన్ స్పైస్, రెస్ ఎన్ స్పైస్ కె.ఎల్.యూనివర్సిటీ,** గ్రీన్ ఫీల్డ్స్ వడ్డేస్వరం, తాడెపల్లి, వడ్డేస్వరం, తాడెపల్లి, గుంటూరు-522501, ఆం.ప్ర. **2. ధూలిపల్ల శ్రవంతి, తండ్రి డి. సుధాకర రావు,** డోర్ నం.32-15-88, ఎఫ్ఎఫ్-3, ధూలిపల్లి ఎంక్లేవ్ నాగల్లా శివరావమ్మ స్ట్రీట్, మొఘుల్‌రాజ్‌పురం, విజయవాడ, ఆం.ప్ర.-520010. **3. ధూలిపల్లి రంగ లక్ష్మి, భర్త సుధాకర రావు,** డోర్ నం.32-15-88, ఎఫ్ఎఫ్-3, ధూలిపల్లి ఎంక్లేవ్ నాగల్లా శివరావమ్మ స్ట్రీట్, మొఘుల్‌రాజ్‌పురం, విజయవాడ, ఆం.ప్ర.-520010. **4. ధూలిపల్లి సుధాకర రావు రైస్ ఎన్ స్పైస్, కె.ఎల్.యూనివర్సిటీ,** గ్రీన్ ఫీల్డ్స్, వడ్డేస్వరం, తాడెపల్లి, వడ్డేస్వరం, తాడెపల్లి, గుంటూరు-522501, ఆం.ప్ర.
రుణ ఖాతా నం.3865794
డిమాండ్ నోటీసు తేది: 23.01.2023 **స్వాధీనతా తేది: 27.07.2023**
బకాయి మొత్తాలు: 20.01.2023 నాటికి **రూ. 24,95,666.09 పై.లు** మరియు దానిపై వడ్డీ& ఛార్జీలు.
స్థిరాస్తి వివరణ: మొఘుల్‌రాజ్‌పురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. యొక్క ఎన్‌టిఎస్ నం.14, రెవెన్యూ వార్డు నం.17, బ్లాక్ నం.5, డోర్ నం.32-15-88, పూర్తి విస్తీర్ణం: 630చ.గ.లు లేదా 529.2చ.మీ.లకుగాను 31.5చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతోపాటు 226చ.అ.ల ఉమ్మడి ఏరియా& 84చ.అ.ల పార్కింగ్ ఏరియా, 1062.0చ.అ.ల నిర్మిత ఏరియాతో ధూలిపల్ల తులసిరామ్ ఎంక్లేవ్, నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నం.3తోపాటు ఇండస్ట్రీయల్ ఆస్తి యొక్క మొత్తం భాగం. **ల్యాండ్‌కు సరిహద్దులు: ఉత్తరం:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం:** బోయపాటి వెంకటరత్నం ఆస్తి, **తూర్పు:** మేడ నరసింహా రావు, చందన విశ్వేశ్వర రావు ఆస్తి, **పడమర:** ధూలపల్లి చిట్టెమ్మ& ఇతరుల ఆస్తి. **ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నం.4, **తూర్పు:** ఉమ్మడి కారిడార్, **పడమర:** ఒపెన్ టు స్కై.

2 **దరుఖాస్తుదారు/సహ-అభ్యర్థి/హామీదారు పేరు: గోల్డెన్ ఫ్లై యాష్ బ్రిక్స్,** డోర్ నం. 11/626, పోగాకు గోడౌన్ ఎదురుగా, యెర్రబాలెం రోడ్, మంగళగిరి, గుంటూరు, జిల్లా గుంటూరు-522503, ఆం.ప్ర. **షేక్ వలిజాన్,** డోర్ నం.2-249, మజీద్ స్ట్రీట్, నౌలూర్, మంగళగిరి, నావులూరు, గుంటూరు-522503, ఆం.ప్ర. **షేక్ సాధిక్,** డోర్ నం.2-249, మజీద్ స్ట్రీట్, నౌలూర్, మంగళగిరి, నావులూరు, గుంటూరు-522503, ఆం.ప్ర. **షేక్ ఆషా బేగం,** డోర్ నం.2-249, మజీద్ స్ట్రీట్, నౌలూర్, మంగళగిరి, నావులూరు, గుంటూరు-522503, ఆం.ప్ర.
రుణ ఖాతా నం.లు 17444324 & 4601999, డిమాండ్ నోటీసు తేది: 09.03.2022 **స్వాధీనతా తేది: 27.07.2023**
బకాయి మొత్తాలు: 07.03.2022 నాటికి **రూ. 40,20,867/- పై.లు** మరియు దానిపై వడ్డీ& ఛార్జీలు.
స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రీ, నావూరు గ్రామం& గ్రామపంచాయతి యొక్క డోర్ నం.192/1లో పన్ను రసీదు ప్రకారం అసెస్మెంట్ నం.317, డోర్ నం.2-249 గల ఆర్.సి.సి.భవనముతోపాటు 77చ.గ.లు (64.37) విస్తీర్ణం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** షేక్ వలిజాన్ ఆస్తి, **దక్షిణం:** పఠాన్ మస్తాన్ ఆస్తి, **తూర్పు:** షేక్ హుసైన్సా మొ॥వారి ఆస్తి, **పడమర:** పంచాయతి బజార్.

3 **దరుఖాస్తుదారు/సహ-అభ్యర్థి/హామీదారు పేరు: 1. మురళి & కంపెనీ,** నం.27-16-185, మోడ్రన్ కేఫ్ బిల్డింగ్, బేసంత్ రోడ్, గవర్నర్‌పేట్, కృష్ణా జిల్లా, విజయవాడ-520002, ఆం.ప్ర. మరియు: డోర్ నం.59ఎ-6/1-17, ఫ్లాట్ నం.14, 1వ లేన్, ఆర్‌టిసి కాలనీ, విజయవాడ-520008, ఆం.ప్ర. **2. హేజమాది టి. రాధ మురళీధర్,** డోర్ నం. 59ఎ-6/1-17, 1వ లేన్, ఆర్‌టిసి కాలనీ, సాయి బాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008, ఆం.ప్ర. **3. హేజమాది తాటి లక్ష్మి రావు,** డోర్ నం. 59ఎ-6/1-17, 1వ లేన్, ఆర్‌టిసి కాలనీ, సాయి బాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008, ఆం.ప్ర. **4. హేజమాది టి. ఉదయ శంకర్,** డోర్ నం. 59ఎ-6/1-17, 1వ లేన్, ఆర్‌టిసి కాలనీ, సాయి బాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008, ఆం.ప్ర. **5. హేజమాది తాటి మురళీధర్ రావు,** డోర్ నం. 59ఎ-6/1-17, 1వ లేన్, ఆర్‌టిసి కాలనీ, సాయి బాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008, ఆం.ప్ర. **7. హేజమాది టి. రాధ మురళీధర్,** డోర్ నం. 59ఎ-6/1-17, 1వ లేన్, ఆర్‌టిసి కాలనీ, సాయి బాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008, ఆం.ప్ర. **8. హేజమాది టి. రాధ మురళీధర్,** డోర్ నం. 59ఎ-6/1-17, 1వ లేన్, ఆర్‌టిసి కాలనీ, సాయి బాబా టెంపుల్ దగ్గర, విజయవాడ-520008, ఆం.ప్ర. **9. హేజమాది తాటి లక్ష్మి రావు,** డోర్ నం.27-16-185, మోడ్రన్ కేఫ్ బిల్డింగ్, బేసంత్ రోడ్, గవర్నర్‌పేట్, కృష్ణా జిల్లా, విజయవాడ-520002, ఆం.ప్ర.
రుణ ఖాతా నం.లు 14126633-9596761-1131115, డిమాండ్ నోటీసు తేది: 15.04.2023 **స్వాధీనతా తేది: 27.07.2023**
బకాయి మొత్తాలు: 15.04.2023 నాటికి **రూ. 91,74,716/- పై.లు** మరియు దానిపై వడ్డీ& ఛార్జీలు.
స్థిరాస్తి వివరణ: కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలో, కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట, ఆర్‌టిసి కాలనీ, 1వ లేన్ వద్దగల గ్రౌండ్, మొదటి అంతస్తులు మరియు టెర్రెస్ ఆర్‌సిసి భవనముతో 945చ.గ.ల విస్తీర్ణపు సైటు, డోర్ నం.59ఎ-6/1-17 మరియు ఫ్లాట్ నం.5&6, పాత ఆస్తి పన్ను అసెస్మెంట్ నం.34936ఎ, కొత్త అసెస్మెంట్ నం.268623, మున్సిపల్ వార్డు నం.31ఎ, ఆర్.ఎస్.నం.133/3&4 మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** స్టెల్లా కాలేజీ కాంపౌండు, **తూర్పు:** మాధవరావు ఆస్తి, **పడమర:** పి. లక్ష్మి కనక దుర్గ కుమార్ ఆస్తి.

ప్రదేశం: హైదరాబాద్ తేది: 27.07.2023
సం/- అధీకృత అధికారి హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

నిలకడగానే బుద్ధదేవ్ ఆరోగ్యం

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య (79) ఆరోగ్యం నిలకడగా వుందని ప్రస్తుతం ఆయనకు చికిత్సనందిస్తున్న వుడ్‌లాండ్స్ ఆస్పత్రి వర్గాలు సోమవారం సాయంత్రం తెలిపాయి. ఉదయం ఆయన ఛాతీ భాగానికి సిటి స్కాన్ నిర్వహించారు. ఇప్పటివరకు యాంత్రిక పరికరాలపై శ్వాస నందిస్తూ వచ్చిన డాక్టర్లు ప్రస్తుతం వాటిని తొలగించి సాధారణ ఆక్సిజన్ మాస్కల ద్వారా శ్వాస ప్రక్రియకు మద్దతునిస్తున్నారు. ఇతర సంబంధిత మెడికల్ మేనేజ్‌మెంట్ కూడా ఆయనకు అందుతోందని ఆ వర్గాలు తెలిపాయి. మొత్తంగా ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతానికి స్థిరంగా వుందని, ఎప్పటికప్పుడు డాక్టర్లు ఆయన ఆరోగ్య పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. శ్వాసకోశ నాళంలో స్వల్పంగా ఇన్ఫెక్షన్ తలెత్తడం, టైప్ టూ శ్వాస ప్రక్రియ వైఫల్యంతో ఆయనను ఈ నెల 29న వుడ్‌లాండ్స్‌లో చేర్చారు. వాటికి తోడు వయసు రీత్యా వచ్చే ఇతర ఇబ్బందులు కూడా వున్నాయి. "భట్టాచార్య ఆరోగ్యం విషమంగానే వున్నా ప్రస్తుతానికి నిలకడగానే వుంది." అని సీనియర్ డాక్టర్ ఒకరు తెలిపారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఎంత తీవ్రంగా వుందో తెలుసుకునేందుకు మరికొన్ని పరీక్షలను చేస్తున్నారు. ఆ పరీక్షల ఫలితాల ఆధారంగా తదుపరి కార్యాచరణ ఏమిటన్నది నిర్ణయిస్తారు.

లాలూ కుటుంబానికి చెందిన రూ. 6 కోట్ల ఆస్తులు జప్తు

న్యూఢిల్లీ : బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి నాయకులు లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి చెందిన రూ.6 కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడి జప్తు చేసింది. ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో సోమవారం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య, మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవి, కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులకు చెందిన ఆస్తులు ఇందులో ఉన్నాయి. ఎన్ని ఆస్తులను జప్తు చేశారు, వాటి కచ్చితమైన విలువ ఇంకా వెల్లడి కాలేదు. రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో 2004 నుంచి 2009 వరకూ లాలూ ప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు, అభ్యర్థులకు రైల్వేలో ఉద్యోగాలు ఇచ్చి వారి వద్ద నుంచి అతి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేశారనే ఆరోపణలతో ఈ కేసు నమోదయింది. ముందుగా ఈ కేసులో సిబిఐ విచారణ ప్రారంభించింది. ప్రస్తుతం ఇడి దర్యాప్తు చేస్తోంది. ప్రతిపక్షాలపై వేధింపుల్లో భాగంగానే కేంద్రం ఇడితో దాడులు చేయిస్తోందని పలువురు విమర్శిస్తున్నారు.

3 నుంచి సచివాలయ ఉద్యోగులకు శిక్షణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానంలో మెలకువలు నేర్పించేందుకు ఆగస్టు 3 నుంచి నాలుగు రోజులపాటు రెండు బ్యాచ్‌లుగా ఆ శాఖ ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహించనుంది. ప్రధానంగా డిజిటల్ అండ్ సోషల్ మీడియా అవేర్‌నెస్ ప్రోగ్రామ్, జాబ్‌చార్ట్, ఎస్‌డిజి కీ ఇండికేటర్స్, ఎఆర్ కాండక్ట్ రూల్స్, రికార్డు కీపింగ్, లీగల్ విషయాలపై అవగాహన రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ కోసం సచివాలయంలో పనిచేస్తున్న ఆరు విభాగాలను ఎంపిక చేశారు. ఈ మేరకు ఆశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

అదానీ గంగవరం పోర్టు ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులు రావడంతో ఒకానొక దశలో పోలీసులు చేతులెత్తేశారు. పోర్టు సమీపాన కార్మికులు ధర్నా చేశారు. 'మోడీ దిగిపో, క్విట్ అదానీ' నినాదాలు మార్మోగాయి. 'ఈ పోరాటం శాంపిల్ మాత్రమే.. అసలైన పోరాటం ఆగస్టు 9న ఉంటుంది' అని నేతలు హెచ్చరించారు. నాలుగు గంటలసేపు ఆందోళన కొనసాగింది. ఈ సందర్భంగా సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ అదానీ గంగవరం పోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వ వాటాను తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదానీ గంగవరం పోర్టు విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆధీనంలో ఉండేలా చూడాలని కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ భూములను తీసుకుని తిరిగి ఆ ప్లాంట్‌కే అన్యాయం చేయడం దారుణమన్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు రావాల్సిన కోకింగ్ కోల్ విషయంలో అదానీ పోర్టు ఎలా వ్యవహరించిందీ తెలియజేశారు. స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. గంగవరం పోర్టు నిర్మాణంతో 20 వేల మంది మత్స్యకారులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఆ పోర్టు కార్మికులు సాగిస్తున్న పోరాటానికి ఉక్కు కార్మికుల మద్దతు ఎల్లవేళలా ఉంటుందన్నారు. బి.గంగారావు మాట్లాడుతూ అదానీకి కొమ్ముకాస్తున్న బిజెపికి రానున్న కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు యు.రామస్వామి, వైటి.దాసు, ఐఎన్‌టియుసి నాయకులు నీరుకొండ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం తన వైఖరిని తెలియజేయాలి : వామపక్షాలు

విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్‌పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని తక్షణం స్పష్టం చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధరేశ్వరి వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఎంసిపిఐ (యు) నాయకులు కె.శంకరరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు నాయకులు కె.దేవా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన ప్రతిపక్షాల ఆందోళన

వాయిదాల పర్వంలో ఉభయ సభలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌పై ప్రధాని మోడీ పార్లమెంటులో ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు గట్టిగా పట్టుబట్టడంతో సోమవారం కూడా ప్రతిష్టంభన కొనసాగింది. లోక్‌సభ ప్రారంభమవ్వగానే ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు చేబూని పెద్దపెట్టున నినాదాలు చేశాయి. దీంతో సభను స్పీకరు ఓం బిర్లా మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ సినిమాటోగ్రఫీ బిల్లును ప్రవేశపెట్టగా ఎటువంటి చర్చ లేకుండానే బిల్లును ఆమోదించుకున్నారు. అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే సీను పునరావృతమైంది. రాజ్యసభ ప్రారంభం కాగానే ప్రధాని ప్రకటన కోసం ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ రూల్ 267 కింద 65 మంది ఎంపిలు నోటీసులు ఇచ్చారని తెలిపారు. 65 మంది ఎంపిల పేర్లను ఛైర్మన్ ధన్‌ఖర్ చదవడంపై అధికార పక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ గందరగోళం మధ్య సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. ప్రతిపక్షాల నినాదాలతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. దీంతో నిమిషాల వ్యవధిలోనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో అధికార బిజెపి కోరుకున్న విధంగా మణిపూర్‌పై ఎటువంటి సమాధానం, ఓటింగ్ లేని రూల్ 176 కింద చర్చకు అనుమతిస్తున్నట్టు ఛైర్మన్ ధన్‌ఖర్ తెలిపారు. ప్రతిపక్షాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రతిపక్షాలు రూల్ 267 కింద (ప్రభుత్వం నుంచి సమాధానం, ఓటింగ్) చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మణిపూర్ తగలబడుతోందని, రూల్ 267 ప్రకారం చర్చ జరగాలని అన్నారు. ఛైర్మన్ అందుకు అనుమతివ్వలేదు. దీంతో ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. దీంతో సభను మధ్యాహ్నం 2:30 గంటలకు ఒకసారి, ఆ తర్వాత కూడా అదేవిధంగా సభను మధ్యాహ్నం 3:30 గంటలకు 2వసారి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు, అధికార పక్షాల నినాదాలతో తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు.

చర్చ నుంచి ప్రభుత్వం పారిపోతోంది : ప్రతిపక్ష ఎంపీలు

మణిపూర్‌పై చర్చకు ప్రభుత్వం దూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపి రణదీప్ సుర్జేవాలా విమర్శించారు. మణిపూర్‌పై చర్చకు కనీసం 65 మంది పార్లమెంటు సభ్యులు నోటీసులు ఇచ్చారని, ప్రభుత్వం దాని నుండి పారిపోతోందని విమర్శించారు. 'ప్రభుత్వం చర్చను కోరుకుంటుంది. కానీ అది గంటకు మించి ఉండకూడదు. ప్రతిపక్షాలు మాట్లాడకుండా నిరోధించాలన్నది వారి ఉద్దేశం ఏదేమైనా ప్రధాని దీనిపై సభలో స్పష్టమైన ప్రకటన చేయాల్సింది. అయితే, ప్రధాని సభకు వచ్చి ఈ అంశంపై మాట్లాడాలి' అని ఆయన అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపి రాఘవ్ చద్దా మాట్లాడుతూ 'మణిపూర్‌పై చర్చను ప్రభుత్వం కోరుకోవడం లేదు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభమయ్యాయి. గత 11 రోజుల్లో కనీసం ఒక్కసారైనా మణిపూర్‌పై చర్చ జరిగి ఉంటే, మిగిలిన రోజుల్లో సభా కార్యకలాపాలు జరిగేవి' అని అన్నారు. టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రియన్ మాట్లాడుతూ పార్లమెంటులో మణిపూర్ సమస్యను ప్రస్తావించాలని ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. 'నెహ్రూ వచ్చి రాజ్యసభలో అనేక ముఖ్యమైన విషయాలపై మాట్లాడారు. చర్చలో పాల్గొన్నారు. వాజ్‌పేయి వచ్చి రాజ్యసభలో చర్చించారు. మన్మోహన్ సింగ్ కూడా పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ కూడా వచ్చి రాజ్యసభలో బోఫోర్స్ గురించి చర్చించారు. మణిపూర్‌పై అత్యవసర రూల్ కింద పూర్తి స్థాయి చర్చ జరగాలని కోరుకుంటున్నాం' అని అన్నారు.

చర్చలో పాల్గొనేందుకు ప్రతిపక్షాలు ఇష్టపడటం లేదు : నిర్మలా సీతారామన్

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ 'మణిపూర్ అంశంపై చర్చలో ప్రతిపక్షాలు పాల్గొనడానికి ఇష్టపడడం లేదు. ఈ అంశం పార్లమెంటులో చర్చకు రాగానే ప్రతిపక్షాలు దూరంగా వెళ్లిపోమన్నారని ఎదురుదాడి చేశారు.

పార్లమెంటు ఉభయ సభలు ప్రారంభం కాకముందు ప్రతిపక్షాలు సమావేశం అయ్యాయి. మణిపూర్‌లో రెండు రోజులు పర్యటించిన ఎంపిలు తమ అనుభవాలు వివరించారు. మణిపూర్ సమస్యపై రాష్ట్రపతిని కలిసేందుకు ప్రతిపక్ష ఎంపిల ప్రతినిధి బృందం ప్రయత్నిస్తోంది. ఈ మేరకు మణిపూర్ అంశాన్ని లేవనెత్తేందుకు రాష్ట్రపతి అపాయింట్‌మెంటు కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి మణిపూర్‌లో పర్యటించాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ.. మణిపూర్‌పై చర్చించాలనే అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చామని, దానిపై వీలైనంత త్వరగా చర్చకు అనుమతించాలని కోరారు.

హర్యానాలోని నుహ్‌లో ఉద్రిక్తత

- హోంగార్డు కాల్చివేత
- పలువురికి గాయాలు
- మత ప్రదర్శన సందర్భంగా హింస

గురుగావ్ : హర్యానాలోని నుహ్‌లో ఒక మత ప్రదర్శన సందర్భంగా హింస చెలరేగింది. విహెచ్‌పి చేపట్టిన ప్రదర్శన సందర్భంగా కొందరు వీరంగం వేయడం, దీనిని ప్రతిఘటించేందుకు కొన్ని మూకలు యత్నించడంతో ఇరు పక్షాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో హోంగార్డు ఒకరు చనిపోయారు. పలువురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. దీంతో జిల్లా అంతటా 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేశారు. బుధవారం వరకు మొబైల్ ఇంటర్‌నెట్ సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. మత ఉద్రికత్తలు మరింత పెచ్చరిల్లకుండా వుండేందుకే ఈ చర్య తీసుకున్నట్లు హర్యానా ప్రభుత్వం తెలిపింది. పొరుగున గల జిల్లాల నుండి అదనపు బలగాలను తరలిస్తున్నట్లు హర్యానా హోం మంత్రి అనీల్ విజ్ తెలిపారు. హెలికాప్టర్ ద్వారా బలగాలను పంపేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. నుహ్‌లోని ఖెడ్లా మోడ్‌కి సమీపంలో విహెచ్‌పి చేపట్టిన బ్రిజ్ మండల్ జలాభిషేక్ యాత్రను కొంతమంది వ్యక్తులు నిలువరించారు. ప్రదర్శనపై రాళ్ళు విసిరారు, ప్రదర్శనలో పాల్గొన్న వాటిలో నాలుగు కార్లకు నిప్పంటించారని పోలీసులు తెలిపారు. కొన్ని పోలీసు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో ప్రదర్శనలో పాల్గొన్న వారు ఆ వ్యక్తులపైకి రాళ్ళు విసిరారు. కొంతమంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. గురుగావ్‌లోని సివిల్ లైన్స్ నుండి తొలుత ఈ యాత్రను బిజెపి జిల్లా అధ్యక్షుడు గార్గి కక్కర్ ఆరంభించారు. ప్రదర్శనతోపాటూ పోలీసు కాన్వాయ్ కూడా సాగుతోంది. బల్లాబఘర్‌లో బజరంగ్ దళ్ కార్యకర్త ఒకరు సోషల్‌మీడియాలో అభ్యంతరకరమైన రీతిలో వీడియోను పోస్ట్ చేయడంతోనే ఘర్షణ మొదలైందని విశ్వసనీయ వర్గాల భోగట్టా.

మానవ అక్రమ రవాణా నిర్మూలనకు కృషి : బబిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి బబిత పేర్కొన్నారు. జులై 30న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో సోమవారం మారీస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో సదస్సును నిర్వహించారు. 26 జిల్లాల నుండి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు హాజరయ్యారు. అక్రమ రవాణాను నిర్మూలించేందుకు సిఐడి రూపొందించిన క్యాంపెయిన్ విముక్తి లోగోను, అవగాహన కోసం రూపొందించిన వీడియోను బబిత, సిఐడి ఎస్‌పి కె ఫకీరప్ప ఆవిష్కరించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ.. ట్రాఫికింగ్‌ను నిర్మూలించేందుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటుఉందని, ప్రతి విద్యార్థి దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీసు, కార్మికశాఖ, లీగల్ సర్వీసెస్, మహిళా శిశుసంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు పరస్పరం సహకరించుకోవాలని కోరారు. మహిళా ప్రొటెక్షన్ సెల్ ఎస్‌పి కెజివి సరిత , డిసిపి అజిత వేజెండ్ల, హైకోర్టు న్యాయవాది రోసాన్ రాజన్, డిప్యూటీ కమిషనరు ఆఫ్ లేబర్ గణేశన్ తదితరులు హాజరయ్యారు.

మోడీ, షా రాజీనామా చేయాలి

- దళిత సంఘాల రౌండ్‌టేబుల్ డిమాండ్
- మణిపూర్ ఘటనకు వారిదే బాధ్యత
- ఆగస్టు నెలలో ఆందోళనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని దళిత సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండు చేసింది. మణిపూర్ ప్రజలకు సంఘీభావంగా సోమవారం ఉదయం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘాల ఆధ్వర్యాన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఎపి ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ మే నాలుగోతేదీన మణిపూర్లో కేంద్రం ఆర్టికల్ 355ను అమల్లోకి తెచ్చిందని, అనంతరమే కుకీ మహిళలపై దాడులు జరిగాయని తెలిపారు. దీనిపై 60 రోజుల తరువాత ఎఫ్ఐఆర్ కట్టారని, అంతకాలం ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. మణిపూర్ కొండ ప్రాంతాల్లో విలువైన ఖనిజాలు ఉన్నాయని జిఎస్ఐ నిర్ధారించిందని పేర్కొన్నారు. లైమ్‌స్టోన్, క్రొమైట్, నికెల్, కాపర్ వంటి విలువైన ఖనిజాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని దోచుకునేందుకు అక్కడ గ్రామాలను ఖాళీ చేయిస్తున్నారని, దీనిపై అనుమానం వచ్చి వాళ్లు ఎదురు తిరగడంతో మతాన్ని ప్రయోగించి గిరిజన ప్రజలను కొండ ప్రాంతాల నుండి తరిమేస్తున్నారని వివరించారు. 150 మందిని దారుణంగా హత్య చేశారని వార్తలు వస్తుంటే ఒకరిని మాత్రమే అరెస్టు చేశారని ఆయన విమర్శించారు. దళిత నాయకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ మణిపూర్లో హింస అక్కడి ప్రజల మధ్య జరిగింది కాదని కేంద్రమే జరిపించిందని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎపిఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అక్కడ దారుణంగా చెలరేగిపోతున్న హంతక ముఠాకు పూర్తి సహాయ సహకారాలు అందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే అక్కడి మారణకాండకు బాధ్యత వహించాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ మతం పేరుతో, కులం పేరుతో గతంలో గుజరాత్‌లో దారుణాలకు పాల్పడ్డారని, ఇప్పుడు మణిపూర్లోనూ హింసను ప్రేరేపించి అటువైపు పోలీసులు, రక్షణ దళాలు వెళ్లకుండా నిలువరించారని చెప్పారు. దాడులకు గురవుతున్న ప్రజలను రక్షించేందుకు వెళ్లిన మిలటరీ సిబ్బందిని కూడా వెనక్కు పిలిపించారని ఇంతకంటే దారుణం మరొకటి లేదని అన్నారు. డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యారావు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల, చట్టబద్ధ పాలనపట్ల, మానవ హక్కుల పట్ల మైనార్టీల మాన, ప్రాణాల పట్ల ఇంత చులకన భావం ఉన్న బిజెపికి ఒక రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత లేదని అన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి ఆటవిక పాలన గురించి బయటకు తెలియనీయకుండా ఇంటర్నెట్‌ను బంద్ చేసిందని, అంతా సద్దు మణిగిందనుకున్న తరువాత సదుపాయాలు కల్పించారని, దీనివెనుక పెద్ద కుట్ర ఉందని అన్నారు. డిహెచ్‌పిఎస్ నాయకులు కరవది సుబ్బారావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని అన్నారు. హెచ్‌ఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గద్దల అదాం మాట్లాడుతూ మణిపూర్లో శాంతిభద్రతల పరిరక్షణ కేంద్ర అధికారంలోకి తీసుకున్న తరువాతే దాడులు పెరిగాయని తెలిపారు. జర్నలిస్టు బి.నగేష్ మాట్లాడుతూ మత కలహాలు సృష్టించి దాని వెనుక దోచుకోవాలనే అత్యంత క్రూరమైన మనస్తత్వం ఉన్న బిజెపిని సాగనంపాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి సంక్షేమ సంఘం నాయకులు నాగేంద్ర, నాగేశ్వరరావు, బిహెచ్‌పిఎస్ అధ్యక్షులు జొన్నలగడ్డ యోహాన్, కెవిపిఎస్ నాయకులు నటరాజు, నరసింహారావు, ప్రసాదు, డిహెచ్‌పిఎస్ నాయకులు రాయప్ప, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

కడప 'ఉక్కు'కు బిజెపి ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీలు సీమ ప్రజల ఆకాంక్షను గుర్తించి కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ జిల్లా కడప కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా, నగర కార్యదర్శులు చంద్రశేఖర్, రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటన చేస్తుంటే రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు మాట్లాడకుండా కూర్చోవడం బిజెపికి సాగిలపడటం తప్ప మరొకటి కాదని విమర్శించారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా హామీతోపాటు కడప ఉక్కు హామీనీ అటకెక్కించడం రాష్ట్రానికి తీరని ద్రోహం చేయడమేనని అన్నారు. విజయవాడ బీసెంట్ రోడ్డులో జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా కడప బిడ్డనని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్... కేంద్రాన్ని, మోడీ ద్రోహాన్ని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటన్నారు. పుట్టపర్తి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, భీమవరం కలెక్టరేట్ల వద్ద, గుంటూరులో, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో ధర్నా నిర్వహించారు.

డాంటెస్క్‌పై ఉక్రెయిన్ దాడులు

- ముగ్గురు మృతి, పదిమందికి గాయాలు
- రష్యా క్షిపణి దాడిలోనూ ఇద్దరి మృతి : కీవ్

డాన్‌బాస్ : డాంటెస్క్ నగరంపై ఉక్రెయిన్ జరిపిన దాడిలో ముగ్గురు మరణించగా, మరో 10మంది గాయపడ్డారని జాయింట్ సెంటర్ ఫర్ కంట్రోల్ అండ్ కోఆర్డినేషన్ (జెసిసిసి) సోమవారం తెలిపింది. డాంటెస్క్ పొరుగున గల గోర్లోవ్కా పట్టణంలో మరో పౌరుడు చనిపోయాడని పేర్కొంది. నగరంలోని రెండు జిల్లాలపై మొత్తంగా బాంబు దాడులు జరిగాయని, అనేకమంది చనిపోయారని, ఒక బస్సు నాశనమైందని డాంటెస్క్ పీపుల్స్ రిపబ్లిక్ (డిపిఆర్) తాత్కాలిక అధినేత డెనిస్ పుషిలిన్ తెలిపారు. ఆ నేపథ్యంలో జెసిసిసి ప్రకటన వెలువడింది. డాంటెస్క్ రీజియన్‌లోని యసినొవతాయ పట్టణంలో నీటి ప్లాంట్ కూడా ఈ దాడిలో ధ్వంసమైందని చెప్పారు. ఈ బాంబు దాడుల్లో అనేక భవనాలు దెబ్బతిన్నాయని, విద్యుత్ సరఫరా లైన్ తెగిపోయిందని డాంటెస్క్ మేయర్ చెప్పారు. సంఘటనా స్థలంలో కాలిపోయిన అనేక వాహనాల ఫోటోలను ఆయన సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారు. మొత్తంగా డాంటెస్క్ నగరంపై అరడజను శతఘ్నులు, క్షిపణుల దాడులు జరిగాయని జెసిసిసి తెలిపింది. ఆదివారం సాయంత్రం నుండి సోమవారం ఉదయం వరకు ఉక్రెయిన్ 72 రౌండ్ల శతఘ్ని దాడులు జరిపింది. డాంటెస్క్, ఇతర డాన్‌బాస్ నగరాలు నిరంతరంగా ఉక్రెయిన్ దాడులకు గురవుతున్నాయి.

మరోవైపు, క్రివాయ్ రోగ్ నగరాన్ని లక్ష్యంగా చేసుకుని రష్యా బలగాలు రెండు క్షిపణులతో దాడులు జరిపాయని హోం మంత్రి ఇగర్ క్లిమెంకో తెలిపారు. రెండో క్షిపణి ఒక పాఠశాలను తాకిందని, ఆ దాడిలో ఇద్దరు మరణించగా, 31మంది గాయపడ్డారని జనరల్ సెర్గి లిసాక్ తెలిపారు. శాంతియుతంగా వున్న నగరాలను రష్యా భయోత్పాతానికి గురి చేస్తోందని పేర్కొంటూ జెలెన్స్కీ కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఆరోపణలపై రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు. మిలటరీ లక్ష్యాలు మినహా పౌర లక్ష్యాలపై తామెన్నడూ దాడులు చేయలేదని రష్యా పదే పదే స్పష్టం చేస్తూనే వుంది.

ధర్నాలో మాట్లాడుతున్న ఎపి గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం కార్యదర్శి పెద్దబ్బాయి

ఎన్‌సిడిసి నిధులు విడుదల చేయాలని ధర్నా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గొర్రెల సహకార సంఘాలకు ఎన్‌సిడిసి రూ.88 కోట్ల నిధులను విడుదల చేయాలని, రూ.పది వేలకోట్లతో ప్రతి పెంపకందారునికీ 50 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎపి గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గంటా శ్రీరామ్, కిలారి పెద్దబ్బాయి డిమాండ్ చేశారు. విజయవాడ ధర్నా చౌక్‌లో సోమవారం గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వస్తే తెలంగాణ తరహాలో రుణాలిస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మొండి చెయ్యి చూపారన్నారు. విత్తన పొట్టేళ్ల కోసం కేంద్రం ఎన్‌ఎల్‌ఎమ్ స్కీమ్ కింద రూ.6 కోట్లు నిధులివ్వగా, ఆ నిధులను గుజరాత్ అమూల్య మిల్క్ కంపెనీకి పాలు పోసిన రైతులకు దాణా నిమిత్తం మళ్లించి పెంపకందారులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎన్‌సిడిసి ద్వారా మరో రూ.88 కోట్లు కేంద్రం నుంచి రాష్ట్ర ఖజానాకు జమై ఆరు నెలలైనా రాష్ట్ర ఫెడరేషన్‌కు విడుదల చేయకుండా వేరే అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించిందన్నారు. 90 శాతం సబ్సిడీతో ఉపాధిహామీ నిధులతో షెడ్లు నిర్మించాలని, 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకలకు ఉచిత ఇన్సూరెన్స్ ద్వారా పశునష్టం పరిహారం ఇవ్వాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ఆంజనేయులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి టి తిరుపతిరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా ఛైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్

ఎపిలో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ

- కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణ దేవి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు ప్రతిఏడాదీ పెరుగుతున్నాయి. 2022-23లో రాష్ట్రంలో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణ దేవి తెలిపారు. లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు 2022-23లో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 20021-22లో 38,191 ఉపాధ్యాయ పోస్టులు, 2020-21లో 22,609 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 7,47,565 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణలో11,348, బీహార్‌లో 1,87,209, ఉత్తరప్రదేశ్‌లో 1,26,028, ఝూర్ఖండ్‌లో 74,357, మధ్యప్రదేశ్‌లో 69,667, పశ్చిమ బెంగాల్‌లో 54,900 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

జగన్ సర్కార్ అప్పు రూ.1,77,991 కోట్లు

నాలుగేళ్లలో రాష్ట్రంలోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.1,77,991 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. లోక్‌సభలో ఎంపి రఘురామ కృష్ణరాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆర్థిక సంఘం సిఫార్సులకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేసిందని తెలిపారు. 2019 మార్చి నాటికి ఆంధ్రప్రదేశ్ అప్పులు రూ.2,64,451 కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ.4,42,442 కోట్లకు పెరిగిందని అన్నారు. 2014-15లో జిఎస్‌డిపిలో రాష్ట్ర అప్పుల వాటా 28.33 శాతం ఉండగా, 2023-24 బడ్జెట్ అంచనాల్లో 32.95 శాతానికి అప్పులు పెరిగాయని టిడిపి ఎంపి కె రామ్మోహన్‌నాయుడు అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిచ్చారు.

వైజాగ్ స్టీల్ ప్లాంటులో 5,540 పోస్టులు ఖాళీ

ఆర్ఐఎన్ఎల్‌లో పెట్టుబడుల ఉపసంహరణ

వైజాగ్ స్టీల్ ప్లాంటులో 5,540 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర స్టీల్ శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే తెలిపారు. సిపిఎం ఎంపి ఎఎ రహీం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023 జులై 1 నాటికి దేశంలోని స్టీల్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 8,947 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఒక్క వైజాగ్ స్టీల్ ప్లాంటులోనే 5,540 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంటులోని పెట్టుబడుల ఉపసంహరణకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని అన్నారు.

సెయిల్‌లో వైజాగ్ స్టీల్ ప్లాంటు విలీనం చేయం

సెయిల్‌లో వైజాగ్ స్టీల్‌ప్లాంటు విలీనం చేసే ప్రణాళిక లేదని కేంద్ర మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే తెలిపారు. బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధనం ఇచ్చారు. వైజాగ్ స్టీల్‌ప్లాంటులో వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంటు 2021-22లో రూ.3,174.54 కోట్ల నికర విలువ ఉండగా, రూ.913.19 కోట్లు లాభం ఆర్జించిందని లోక్‌సభలో వైసిపి ఎంపి మిథున్ రెడ్డి, బిఆర్ఎస్ ఎంపిలు జి.రంజిత్ రెడ్డి, వెంకటేష్ నేత అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కరాడ్ తెలిపారు.

రైల్వేలో 2,61,233 పోస్టులు ఖాళీలు

రైల్వేలో 2,61,233 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జులై 1 నాటికి మొత్తం రైల్వేలో 2,61,233 ఖాళీలుండగా, అందులో ఆపరేషనల్ సేఫ్టీ కేటగిరిలో 53,178 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

పెన్షన్ రివిజన్ చేయాలి

- బిఎస్ఎన్ఎల్, ఎమ్‌టిఎన్ఎల్ జాయింట్ ఫోరం
- సమస్య పరిష్కరించకపోతే 21 నుంచి ఢిల్లీలో ధర్నా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిఎస్ఎన్ఎల్, ఎమ్‌టిఎన్ఎల్ పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ జాయింట్ ఫోరం కో-ఆర్డినేషన్ కమిటీ డిమాండ్ చేసింది. బిఎస్ఎన్ఎల్, ఎమ్‌టిఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన చట్టబద్ధమైన పెన్షన్ రివిజన్ తిరస్కరించడంపై ఫోరం దేశవ్యాప్తంగా మూడు దశల్లో ఆందోళనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా సోమవారం విజయవాడలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌పిడబ్ల్యుఎ ఛైర్మన్ ఎ చంద్రశేఖర్, ఎఐబిడిపిఎ కన్వీనర్ కెఎస్‌సి బోస్ మాట్లాడారు. ఐదు లక్షల మందికి 2017 నుండి జరగాల్సిన రివిజన్ జరకపోగా ప్రస్తుత కేంద్రం చేయబోమని తిరస్కరించడం అన్యాయమని పేర్కొన్నారు. వాస్తవంగా పెన్షన్ చెల్లింపు కేంద్రానిదని, బిఎస్ఎన్ఎల్, ఎమ్‌టిఎన్ఎల్ బ్యాడ్ ఫైనాన్స్ పెన్షన్ సవరణకు ఎటువంటి సంబంధమూ లేదని తెలిపారు. 2022 అక్టోబర్ 17న జరిగిన టెలీకమ్యూనికేషన్స్ పింఛనుదారుల సమావేశంలో పెన్షన్ రివిజన్ వేతన సవరణ నుండి వేరేగా ఉంటుందని, 3వ వేతన సవరణ కమిటీ ప్రకారం అమలు జరుగుతుందని తెలిపారని పేర్కొన్నారు. 15 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాల్సి ఉండగా జీరో పర్సంట్ ఇస్తామన్న విషయాన్ని పెన్షన్ సంఘాలు వ్యతిరేకించాయని అన్నారు. అయినా టెలీకమ్యూనికేషన్స్ విభాగం పెన్షన్ రివిజన్ విషయాన్ని పదేపదే నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని వారు అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆగస్టు 21 నుంచి 25 వరకూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఐదురోజులపాటు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. సిఐటియు నాయకులు పి అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను నిలబెట్టడంలో జీవితాంతం సమకూర్చిని ఉద్యోగుల రిటైర్డుమెంటు అనంతరం కేంద్రం ఇబ్బందులకు గురిచేయడం క్షంతవ్యం కాదని అన్నారు.

మీకోసం

అప్పడాలు వేయించే ముందు కొద్దిసేపు ఎండలో పెడితే నూనె ఎక్కువగా పీల్చకుండా ఉంటాయి.

జీవన సౌరభం

పైవారితో గౌరవంగా సాటివారితో స్నేహంగా మెలగడం కాదు, తనకన్నా తక్కువవారితో మెలిగే తీరే వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.

ఇంద్రధనస్సు

పిల్లలూ, ఇప్పుడు వర్షాకాలం కదా! మనకు తరచూ ఆకాశంలో ఇంద్రధనుస్సులు కనిపిస్తుంటాయి. అవి ఎలా ఏర్పడతాయో తెలుసుకుందామా!

వాతావరణంలో మిగిలిన కాలాల కన్నా వర్షాకాలంలో నీటి ఆవిరి పెద్ద పెద్ద బిందువుల రూపంలో ఉంటుంది. సూర్యుని నుంచి వెలువడే ధవళకాంతి ఆ నీటి బిందువుల గుండా వెళ్లేప్పుడు గాలిని, నీటిపొరను వేరుచేసే అంతర ఉపరితలం వద్ద వక్రీభవనం చెందుతుంది. ఇలా వక్రీభవనం చెందే కోణాలు వివిధ తరంగదైర్ఘ్యాల (wavelengths)కు వేర్వేరుగా ఉండడం వల్ల ధవళకాంతిలోని వివిధ కాంతి తరంగాలు ఏడు రంగులుగా విడిపోతాయి. ఇలా విసినకర్రలాగా విస్తరించుకున్న సప్తవర్ణాలు, ఆ బిందువు అవతలి వైపున ఉండే అంతర ఉపరితలం వద్ద అంతర్గత సంపూర్ణ పరావర్తనం (Total Internal Reflection) చెంది మన కంటిని చేరతాయి. కాబట్టి ఇంద్రధనుస్సు మన కంటిలోనే ఏర్పడుతుంది కానీ, ఆకాశంలో కాదు. చాలామంది దీన్ని హరివిల్లు అని కూడా పిలుస్తారు. అయితే అపోహలకు తావివ్వకుండా శాస్త్రీయకోణంలో ప్రకృతి కల్పించే ఆ అందమైన దృశ్యాన్ని ఆనందంగా చూడండి.

ఎండగా ఉండి వర్షం కురిసినప్పుడే ఎందుకు ఏర్పడతాయి?

వర్షపు చినుకులు చిన్న ప్రిజమ్‌ల వలె పనిచేస్తాయి, సూర్యరశ్మిని వివిధ రంగులుగా విభజిస్తాయి. కాంతి వర్షపు చినుకులోకి ప్రవేశించినప్పుడు, అది కాంతి యొక్క రంగును బట్టి కొద్దిగా భిన్నమైన కోణంలో వేగాన్ని తగ్గిస్తుంది, వంగి ఉంటుంది. అంటే వక్రీభవనం చెందుతుంది. స్పెక్ట్రం రెయిన్‌డ్రాప్ నుండి తొలగిపోయినప్పుడు, అది రెయిన్‌డ్రాప్ వెనుక నుండి ప్రతిబింబిస్తుంది. అలాగే తొలగిపోయేటప్పుడు వక్రీభవనం చెందడం వల్ల రంగులు మరింత విస్తరించినట్లు కనిపిస్తాయి. ఇంద్రధనస్సులో కనిపించే అత్యంత సాధారణ రంగులు ఎరుపు, నారింజ, పసుపు, ఆకుపచ్చ, నీలం, నీలిమందు, ఊదారంగు.



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన బొమ్మల ఎదురుగా ఉన్న ఖాళీల్లో సరైన అక్షరాలు రాస్తే ఆ బొమ్మలను ఇంగ్లీషులో ఏమంటారో వస్తుంది. మీరు అన్ని ఖాళీలు సరిగ్గా పూర్తి చేస్తే బొమ్మపై భాగంలో ఇచ్చిన పదార్థం పేరు కూడా వస్తుంది మరి.. ఇక ట్రై చేయండి..

నేను గీసిన బొమ్మ

అల్లు హర్షిణి,
5వ తరగతి,
విజయనగరం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు...

**తరచూ మోకాళ్లు నొప్పిగా ఉంటున్నాయా?
తస్మాత్ జాగ్రత్త.
ఏముందిలే అని లైట్‌గా తీసుకోవద్దు.
వర్షాకాలం, శీతాకాలంలో మోకాళ్లు నొప్పిగా ఉంటే ఎంతమాత్రం అశ్రద్ధ చేయొద్దని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.
సాధారణంగా చలికాలం లేదా వర్షాకాలం వచ్చినప్పుడు చాలామందిలో కీళ్ల నొప్పులు ఎక్కువగా బాధిస్తుంటాయి.
మరోవైపు అసలు వాతావరణంలో మార్పులకు కీళ్ల నొప్పులకు ఎలాంటి సంబంధం లేదనే అధ్యయనాలు లేకపోలేదు.**

మోకాలి నొప్పి ఎందుకు వస్తుంది?

అసలు వాస్తవం ఏంటంటే.. కీళ్లలో ఆర్థరైటిస్ సమస్య అధికంగా ఉన్నవారిలో చల్లగా లేదా వర్షంగా ఉన్నప్పుడు మోకాళ్లలో నొప్పి ఎక్కువగా వస్తుంటుంది. బారో మెట్రిక్ పీడనంలో కూడా భారీ మార్పులు కనిపించాయి. శరీరంలోని కండరాలు, కణజాలంపై ప్రభావం పడి నొప్పికి దారితీస్తాయని గుర్తించారు. ఆర్థరైటిస్ బారిన పడిన వారిలో మోకాలి నొప్పి తీవ్రంగా ఉంటుందని డాక్టర్లు ధృవీకరిస్తున్నారు. తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో కీళ్లలో సైనోవియల్ ద్రావణాన్ని చిక్కగా చేస్తాయని అందుకే నొప్పిగా అనిపిస్తాయని స్పష్టం చేశారు.

మోకాళ్లలో ఉంటే సైనోవియల్ ఫ్లూయిడ్ 10 డబ్ల్యు 40 వరకు అవసరం ఉంటుంది.. జాయింట్ల మధ్య కీళ్ల అటు ఇటు కదిలేటప్పుడు సున్నితంగా ఉండేందుకు ఈ ద్రావణం సాయ పడుతుంది. ఒకవేళ ఈ ద్రావణం కానీ చిక్కబడితే మాత్రం జాయింట్ కీళ్లలో బిగుతుగా పట్టేసినట్టు అనిపిస్తుంటుంది..

మోకాలి నొప్పిని అశ్రద్ధ చేయొద్దు

మోకాలి నొప్పిగా అనిపించినప్పుడు.. కొంచెం కూడా అశ్రద్ధ చేయొద్దు.. వాతావరణం బాగోలేని సమయంలో మోకాలికి గాయమైతే తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఆరోగ్యంగా ఉన్న వారిలో మోకాలినొప్పి ఎందుకు వస్తుందో గుర్తించాల్సిన అవసరం ఉంది. ఆర్థరైటిస్ సమస్య కారణంగా చాలామందిలో మోకాలి నొప్పిలకు దారితీస్తుందని చెబుతున్నారు. అందుకు మోకాలు నొప్పిగా అనిపిస్తే.. అది ఎందుకు ఏ కారణం వల్ల వస్తుందో ముందుగా నిర్ధారించుకునే ప్రయత్నం చేయాలి.

ప్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామీణులకు వైద్యసేవలు

ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే అనారోగ్య సమస్యల్లో కీళ్ల సమస్య ఒకటి. పరుగుల జీవితం, జీవన విధానంలో వైవిధ్యం, సరైన వ్యాయామం లేకపోవటం, ఆహారపు అలవాట్ల అసమతుల్యం వంటివి అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. వర్షకాలం వచ్చినప్పుడు వానలు కురవడానికి ముందు వాతావరణంలో గాలి పీడనం తగ్గిపోతుంది. శరీరంపై కూడా గాలి పీడనం తగ్గుతుంది. దీని ఫలితంగా కండరాలు, కీళ్ల చుట్టూ ఉండేటువంటి ఇతర కణజాలాలు వ్యాకోచించడం మొదలుపెడతాయి. చివరికి ఇది కీళ్ల మీద ఒత్తిడి పెరిగి నొప్పులకు దారి తీస్తోంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, దీర్ఘకాల నొప్పులతో బాధపడేవారు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటారు. వర్షాలు కురుస్తున్నప్పుడు బయటకు వెళ్లడం కుదరకపోవడంతో ఇంట్లోనే ఎక్కువ సమయం ఉండాల్సి వస్తుంది. కదలకుండా కూర్చోవడం వల్ల కండరాలు , కీళ్లు బిగుసుకుపోతాయి. దీనివల్ల ఇది నొప్పికి దారితీస్తుంది. అయితే ఈ నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

ప్రతిరోజూ వ్యాయమం చేయాలి. ఇలా చేస్తే కండరాలు, ఎములు బలోపేతం కావడమే కాకుండా కీళ్ల మీద ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఒకే దగ్గర ఎక్కువ సేపు కూర్చోకుండా అటూ ఇటూ నడవడం మంచిది. ఒకవేళ బయటకు వెళ్లడం కుదరకపోతే ఇంట్లోనైనా నడవాలి. ట్రెడ్‌మిల్ మీద నడిచినా కూడా మంచిదే. బరువు పెరిగితే కూడా కీళ్లు, మోకీళ్ల మీద ఎక్కువగా భారం పడటంతో నొప్పులు ఎక్కువవుతాయి. అందుకోసమే అధిక బరువు తగ్గించుకునేందుకు ప్రయత్నించాలి. ఒకవేళ మాములు బరువు గనక ఉన్నట్లైతే పెరగకుండా జాగ్రత్తపడాలి. కీళ్ల నొప్పులు ఉన్నచోట గోరు వెచ్చని నీటిని సీసాలో పోసి దీనితో అద్దుకోవచ్చు. తువ్వాలను వేడి నీటిలో నుంచి ముంచి.. పిండిన తర్వాత కూడా అద్దుకోవచ్చు. అవసరమైతే హీటింగ్ ప్యాడ్స్ వాడుకోవచ్చు. గోరువెచ్చని నీటిని స్నానం చేస్తే మంచి ఉపశమనం లభిస్తుంది. సాధరణంగా శరీరంలో నీటి శాతం తగ్గితే కీళ్ల కదలికలు సరిగ్గా సాగవు. అందుకోసమే రోజంతా అప్పుడప్పుడు నీరు తాగడం చాలా మంచింది.

-డాక్టర్ మేరుగ బాలాజీ

వాతావరణంలో తేమగా ఉంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- కీళ్లు దెబ్బతినకుండా ఉండేందుకు వీలుగా మందపాటి దుస్తులను ధరించాలి.
- శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నించండి.
- స్నానం వేడినీళ్లతో చేయాలి.
- స్టీమ్ బాత్‌లు కూడా మంచి ఉపశమనం కలిగిస్తాయి.

రోగ నిరోధక లోపంతో కీళ్లవాతం

మారుతున్న జీవన శైలి కారణంగా చాలామందిలో కీళ్ల నొప్పుల సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. తీవ్ర కీళ్ళనొప్పులు, వాపుల సమస్యలతో బాధపడేవారు క్రమం తప్పకుండా డాక్టరు సలహాలతో ఆహార, ఆరోగ్య సలహాలు పాటిస్తే సులభంగా నయం చేసుకోవచ్చు. కీళ్ళ నొప్పులకు అనేక కారణాలు ఉన్నాయి. వాతము నొప్పులు, కీళ్ల అరుగుదల నొప్పులు..పోషకాహారం లోపించడంతో వచ్చే నొప్పులు..ఒత్తిడితో వచ్చే నొప్పులు. వీటిలో కీళ్ల వాతంతో కలిగే నొప్పులను తొలి దశలో గుర్తించడం ఎంతో అవసరం. కీళ్లవాతం రావడానికి గల కారణాలు ఇది ఒక ఆటో ఇమ్యూన్ వ్యాధి. సాధారణంగా మన శరీరంలో ఉండే రోగనిరోధక వ్యవస్థను సమతుల్యంగా ఉంచే కణాలు (తెల్లరక్తకణాలు) బ్యాక్టీరియా, వైరస్‌ల నుండి మనకు రక్షణ కల్పిస్తాయి. రోగ నిరోధక వ్యవస్థలో అసమతుల్యత ఏర్పడితే మన తెల్ల రక్త కణాలు మన శరీరాన్నే దాడి చేయడం ప్రారంభిస్తాయి. దీని వలన మన శరీరంలో మార్పులను వాతం లక్షణాలు అంటారు. కీళ్ల దగ్గర నొప్పులు, వాపులు రావడం, కీళ్లపై ఉన్న చర్మం ఎర్రగా కందడం, కీళ్ల నొప్పులు రాత్రి వేళ అధికంగా ఉడటం, ఉదయం సమయంలో కీలు బిగుతుగా ఉండి నొప్పి అధికంగా ఉండటం కీళ్ల వాతం లక్షణాలు.వీరికి చల్లటి వాతావరణంలో నొప్పుల తీవ్రత అధికంగా ఉంటుంది. కీళ్లవాతం నియంత్రించకపోతే అనేక దుష్ప్రభావాలు వస్తాయి. జ్వరం, విపరీతమైన నీరసం, రక్తహీనత, బరువు తగ్గడం, చర్మంపై లోతైన పుండ్లు పడటం, నరాలు చచ్చు బడటం, కంటి చూపు తగ్గడం, ఊపిరితిత్తులు పాడవడం, వంటి దుష్ప్రభావాలు ఉంటాయి. కీళ్ల వాతం నియంత్రించకపోతే చివరి దశలో దీని ప్రభావంతో బిపి, షుగర్ మాదిరిగా గుండె, మెదడుకు సంబంధించిన రక్త నాళాలపై దీని దుష్ప్రభావాలు పడతాయి. కీళ్లవాతానికి చాలా మంది దీర్ఘకాలంగా ఎక్కువ మోతాదులో స్టిరాయిడ్స్, నొప్పి బిళ్లలు వాడుతూ దుష్ప్రభావానికి లోనవతున్నారు. కాని కీళ్లవాతం నియంత్రణకు ' డిఎంఎఆర్‌డి ' (డిజీస్ మాడిఫైయింగ్ యాంటి రుమాటిక్ డ్రగ్స్) అనే మందులు రుమటాలజిస్ట్ పర్యవేక్షణలో తీసుకోవడం తప్పనిసరి.

- డాక్టర్ ముండ్రా నరసింహారావు,
సీనియర్ వైద్య నిపుణులు

తెలుగు చిత్రాలకు ప్రపంచఖ్యాతి వచ్చేలా కృషి

టిఎఫ్‌సిసి నూతన అధ్యక్షుడు దిల్‌రాజు

తెలుగు సినిమాకు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి వచ్చేలా కృషిచేస్తామని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి (టిఎఫ్‌సిసి) నూతన అధ్యక్షుడు దిల్‌రాజ్ (వెలమకుశ వెంకట రమణారెడ్డి) చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన టీఎఫ్‌సీసీ ఎన్నికల్లో ప్రత్యర్థి నిర్మాత సి.కల్యాణ్‌పై 17 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించిన విషయం తెలిసిందే. టీఎఫ్‌సీసీ ఉపాధ్యక్షులుగా ముత్యాల రాందాసు, కాకినాడ శ్రీనివాస్, కొల్లి రామకృష్ణ, కార్యదర్శిగా దామోదర ప్రసాద్, కోశాధికారిగా ప్రసన్న కుమార్ ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గం రెండేళ్ల పాటు (2023-25) పదవిలో కొనసాగనుంది. ఈ విజయం అనంతరం దిల్‌రాజు స్పందిస్తూ ఇవి రాజకీయ ఎన్నికలు కావని.. సినిమా అనేది వ్యాపారమని ఇక నుంచి అందరం కలిసి పని చేసుకుంటామని చెప్పారు. ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన హామీ మేరకు మొదటిగా నిర్మాతలకు బీమా సదుపాయం కల్పిస్తామన్నారు. తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి (టీఎఫ్‌సీసీ)లో కేవలం నిర్మాతల మండలి మాత్రమే ఉంటుందన్నారు. తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో నాలుగు విభాగాలు ఉంటాయన్నారు. తెలుగు పరిశ్రమ పూర్తిగానూ, ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, స్టూడియో, ప్రొడ్యూడర్స్ ఉంటారన్నారు. అందరం సమన్వయం తో పనిచేయటం ద్వారా చిత్ర పరిశ్రమ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామన్నారు. ఆస్కార్ అవార్డు వచ్చిన తర్వాత తెలుగు పరిశ్రమ స్థాయికి ఎదిగిందన్నారు. మరింత ఖ్యాతి రావటానికి నిర్మాతల మండలిగా కృషిచేస్తామన్నారు. పెద్ద, చిన్న సినిమా అనే తేడా లేకుండా సినిమా నిర్మాతలకు ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహాలు వచ్చేలా కృషిచేస్తామన్నారు. తెలుగు సినిమాల్లో ఇటీవల కాలంలో చిన్న సినిమాల్లో కొత్త ట్రెండ్ వస్తోందన్నారు. చిన్న సినిమాలను ప్రోత్సహించ టానికి ఇప్పటికే ఐదుగురితో కమిటీని నిర్ణయించా మన్నారు. త్వరలోనే ప్రకటిస్తామన్నారు. రాబోయే కాలంలో మరిన్ని కొత్త తరహా సినిమాలు వచ్చేలా కృషిచేయటానికి కృషిచేస్తామన్నారు. ఆ దిశలో కొత్తగా పరిశ్రమలోకి వచ్చే నిర్మాతలు, దర్శకులు, హీరోలు, రచయితలు ఇలా అందరినీ ప్రోత్సహించ టానికి కృషిచేస్తామన్నారు.

భారీ సెట్‌లో 'భగవంత్' కేసరి పాట చిత్రీకరణ

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ అనిల్ రావిపూడిల కలయికలో 'భగవంత్ కేసరి' చిత్రం షూటింగ్ జరుగుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షఉటింగ్ హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సిలో వేసిన భారీ సెట్‌లో జరుగుతోంది. బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీల ప్రధాన తారాగణంపై ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రధాన తారాగణం అంతా ఈ పాటలో కనిపించబోతున్నారనేది సమాచారం. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బాలకృష్ణ తెలంగాణ యాసలో డైలాగులు చెప్పారని సినీ వర్గాల ద్వారా తెలిసింది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈ సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆయన విలన్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రానికి సి రామ్‌ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందించగా, ఎస్ తమన్ సంగీతం సమకూరుస్తున్నారు. తమ్మి రాజు ఎడిటర్, రాజీవ్ ప్రొడక్షన్ డిజైనర్. యాక్షన్ పార్ట్‌కి వి వెంకట్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల కానుంది.

'చంద్రముఖి-2' రాజు గారు

రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'చంద్రముఖి 2'. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. సీనియర్ డైరెక్టర్ పి.వాసు దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. తాజాగా సోమవారం ఈ సినిమా నుంచి రాఘవ లారెన్స్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. 2005లో పి.వాసు దర్శకత్వంలో రూపొందిన 'చంద్రముఖి' సినిమాకి సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారు. ఎం.ఎం.కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

రామ్‌చరణ్‌తో 'రాధే గోవింద' సాంగ్ రీమేక్స్ చేయాలనుంది

మహతీ స్వరసాగర్

సంగీత దర్శకుడు మణిశర్మ వారసుడు, కీబోర్డ్ ప్లేయర్ మహతీ స్వరసాగర్. చలో సినిమాతో మంచి మెలోడీ దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆతర్వాత పలు సినిమాలు చేస్తూ తాజాగా చిరంజీవి నటించిన 'భోళా శంకర్'కు బాణీలు సమకూర్చారు. ఈనెల 11న విడుదలకానున్న ఈ సినిమా గురించి ఆయన మాట్లాడారు. "నాన్న మణిశర్మ సినిమాలకు పనిచేశారు. ఆయన చేయలేని కొత్త సౌండ్ సిస్టమ్‌ను నేను వినిపించాలని ప్రయత్నించి చిరంజీవికి కొత్త ఫార్మెట్‌లో చేశాను. అందుకు ఆయన బాగా అభినందించారు. నాకు చిరంజీవి సినిమాలంటే పిచ్చి. ఇంద్ర సినిమాను దాదాపు 600 సార్లు చూశాను. ఆ సినిమాలో సంగీతం బాగా ఇన్‌స్పైర్ చేసింది. మా ఇంట్లోనే విమర్శకులున్నారు. నేను ఏది ట్యూన్ చేసినా బాగుందో, లేదో వెంటనే మా అమ్మ, నాన్న ఇట్టే చెప్పేస్తారు. అలా వారి నుంచి బయట పడిందంటే చాలు సినిమాపై నాకు పూర్తి నమ్మకం వుంటుంది. భోళాశంకర్‌లో చిరంజీవి ఇన్‌పుట్స్ కూడా బాగా ఉపయోగపడ్డాయి. నేను నాన్న సంగీతంలో రీమిక్స్ చేయాలనుకుంటే ముందుగా రామ్‌చరణ్‌తో రాధే గోవింద సాంగ్‌కు చేయాలనుంది అని తెలిపారు.

బుమ్రాకు సారథ్యం

ఐర్లాండ్ టూర్‌కు జట్టు ఎంపిక

ముంబయి : స్టార్ పేసర్ జశ్‌ప్రీత్ బుమ్రా ఐర్లాండ్‌తో టీ20ల్లో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. గాయం నుంచి కోలుకుని ఎన్‌సీఏలో పూర్తి స్థాయి బౌలింగ్ సాధన చేస్తున్న బుమ్రా.. ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో భారత జట్టుకు సారథ్యం వహించనున్నాడు. సెలక్షన్ కమిటీ టీ20 జట్టును సోమవారం ప్రకటించింది. తెలుగు తేజం తిలక్ వర్మ జట్టులో చోటు దక్కించుకున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

టీ20 జట్టు : బుమ్రా (కెప్టెన్), గైక్వాడ్, జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్, జితేశ్ శర్మ, శివం దూబె, వాషింగ్టన్, షాబాజ్ , బిష్ణోయ్, ప్రసిద్ కృష్ణ, అర్షదీప్ , ముకేశ్ కుమార్, అవేశ్ ఖాన్.

సిరీస్ దక్కేనా?

భారత్, విండీస్ మూడో వన్డే నేడు

టారౌబ : భారత్, విండీస్ సిరీస్ సమరానికి సై అంటున్నాయి. తొలి వన్డేలో భారత్ నెగ్గగా, రెండో వన్డేలో విండీస్ పైచేయి సాధించింది. నిర్ణయాత్మక మూడో వన్డేలో నెగ్గిన సిరీస్ దక్కించుకోవాలని ఇరు జట్లు ఎదురు చూస్తున్నాయి. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు నేడు బరిలోకి దిగనుండటంతో భారత్ హాట్ ఫేవరెట్‌గా కనిపిస్తుంది. రెండో వన్డేలో విజయంతో కరీబియన్ కుర్రాళ్లలో ఆత్మవిశ్వాసం పెరిగింది. 2019 తర్వాత భారత్‌పై ఓ వన్డే విజయం సాధించిన విండీస్.. సిరీస్ విజయంతో సరికొత్త చరిత్ర లిఖించేందుకు సిద్ధమవుతోంది. భారత్, విండీస్ మూడో వన్డే రాత్రి 7 నుంచి డిడిస్పోర్ట్స్, జియో సినిమాలో ప్రసారం.

బహుళ యాజమాన్యం, విరుద్ధ ప్రయోజనాలపై కొరడా

57 క్లబ్‌లకు ఎన్నికల్లో ఓటు, పోటీ చేసే అవకాశం రద్దు

హెచ్‌సిఎ ఏక సభ్య కమిటీ సంచలన నిర్ణయం

హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)లో క్రికెట్ కుంటుపడేందుకు ప్రధాన జాడ్యం బహుళ క్లబ్‌లపై ఆధిపత్యం. సుప్రీంకోర్టు నియమిత ఏకసభ్య కమిటీ జస్టిస్ ఎల్. నాగేశ్వర రావు ఈ కీలక సమస్యకు పరిష్కారం చూపించారు. కొందరు వ్యక్తులే అధిక సంఖ్యలో క్లబ్‌లను ఆధీనంలో ఉంచుకుని ఎన్నికలను, అపెక్స్ కౌన్సిల్‌ను ప్రభావితం చేస్తున్నారని ఏకసభ్య కమిటీ నిర్ధారణకు వచ్చింది. బహుళ క్లబ్‌లపై యాజమాన్య హక్కులు వదులుకోవాలని ఆదేశిస్తూ.. రానున్న హెచ్‌సీఏ ఎన్నికల్లో పోటీ చేసేందుకు, ఓటు వేసేందుకు వీలు లేకుండా 57 క్లబ్‌లను ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉంచుతూ ఆదేశించింది.



హైదరాబాద్ : సుమారు ఐదు నెలల సుదీర్ఘ కసరత్తు అనంతరం జస్టిస్ ఎల్. నాగేశ్వర రావు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) దశ, దిశను మార్చివేసే నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ క్రికెట్‌లో నెలకొన్న సంస్థాగత సమస్యలకు పరిష్కారం చూపుతూ.. ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సుప్రీంకోర్టు ఏక సభ్య కమిటీకి అప్పగించిన సంగతి తెలిసిందే. రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు ఎవరు వినియోగించుకోవాలి, ఎవరు పోటీ చేయాలనే అంశంలో జస్టిస్ లావు నాగేశ్వర రావు స్పష్టత ఇచ్చారు. బహుళ యాజమాన్యం, విరుద్ధ ప్రయోజనాల రీత్యా 57 క్లబ్‌లను ఓ పర్యాయం లేదా మూడేండ్ల పాటు ఎన్నికల ప్రక్రియకు దూరం చేస్తూ ఏకసభ్య కమిటీ తుది ఆదేశాలు జారీ చేసింది.

రూల్స్‌కు విరుద్ధం : జస్టిస్ ఆర్‌ఎం లోధా కమిటీ నివేదిక ప్రకారం బీసీసీఐలో రాష్ట్ర క్రికెట్ సంఘాలకు గుర్తింపు అందించే ప్రక్రియలో ప్రత్యేకించి ఎటువంటి నిబంధనలు లేవు. హెచ్‌సీఏలోనూ అదే తీరు. పాలకమండలి పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇష్టారీతిన క్లబ్‌లకు అనుబంధ గుర్తింపు కల్పించారు. ఈ విషయంలో ఎటువంటి నిబంధనలు పాటించలేదు. ఈ క్రమంలో కొందరు వ్యక్తుల చేతుల్లోనే అధిక శాతం క్లబ్‌లు ఉన్నాయి. ప్రతిసారి ఎన్నికల్లో ప్రతిష్టంభనకు, అపెక్స్ కౌన్సిల్‌లో అంతర్గత ఆధిపత్య పోరాటానికి దారితీస్తుంది. బహుళ యాజమాన్యంపై సుమారు 80 క్లబ్‌లకు నోటీసులు జారీ చేయగా.. అందులో 57 క్లబ్‌లు బహుళ యాజమాన్యంలో మగ్గుతున్నాయని ఏకసభ్య కమిటీ తేల్చింది. పురుషోత్తం అగర్వాల్, విజయానంద్, అర్షద్ అయూబ్, శేషు నారాయణ, జాన్ మనోజ్ సహా పలువురు వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యుల ద్వారా ఒకటి కంటే ఎక్కువ క్లబ్‌లపై అజమాయిషీ కలిగి ఉన్నారని ఏకసభ్య కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఏ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, కుటుంబ సభ్యులు ఇతర క్లబ్‌లో ఎటువంటి భాగస్వామ్యం కలిగి ఉండకూడదని.. బహుళ క్లబ్‌ల యాజమాన్యాన్ని హెచ్‌సీఏ నిషేధించిందని నివేదికలో తెలిపారు. బహుళ క్లబ్‌ల యాజమాన్యంపై అంతర్జాతీయ క్రీడా సమాఖ్యలు రూపొందించిన పలు నిబంధనలను ఈ సందర్భంగా జస్టిస్ నాగేశ్వరరావు నివేదికలో ఉటంకించారు.

అవినీతికి ఆస్కారం : ఒకే వ్యక్తి లేదా కుటుంబం బహుళ క్లబ్‌లను నడిపిస్తున్నప్పుడు అవినీతికి ఆస్కారం ఏర్పడుతుంది. ఒకే వ్యక్తి ఆధీనంలోని రెండు క్లబ్‌ల నడుమ మ్యాచ్‌లో నమోదయ్యే గణాంకాలు, తుది ఫలితం 'ఫెయిర్ ప్లే'కు అనుగుణంగా ఉండకపోవచ్చు. వ్యక్తిగత ప్రదర్శన, అంతిమ ఫలితం ఆ వ్యక్తుల ఇష్టాయిష్టాలకు లోబడే అవకాశం ఉందని నివేదికలో ఏకసభ్య కమిటీ పేర్కొంది. 57 క్లబ్‌లను రానున్న ఎన్నికల ప్రక్రియకు దూరం చేసినా.. ఆ క్లబ్‌లకు ఆడుతున్న క్రికెటర్లకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. హెచ్‌సీఏ లీగ్‌ల్లో ఆ క్లబ్‌లు యధావిధిగా జట్లను పంపించవచ్చని జస్టిస్ నాగేశ్వర రావు స్పష్టం చేశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68